సమావేశము - VII
వాల్యూము - I
నెం. 2

వెల : రూ. 31-00
17 మార్చి, 2021
బుధవారం,
(శక సం. 1942,
ఫాల్గుణ శు. - 4)

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజి. నెం.

1.	సభా సమక్షంలో పెట్టే పత్రం	...	1
2.	గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదన	...	1

* * *

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి
ఉప సభాపతి	:	శ్రీ టి. పద్మారావు
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శి	:	శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్
ఉప కార్యదర్శులు	:	శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
		శ్రీమతి వి.ఎస్. ప్రసన్న కుమారి
		శ్రీ ఇ. సంజీవరావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి బి. ప్రమీల
		శ్రీమతి ఎస్. నాగమణి
		శ్రీ డి. శ్రీనివాసులు
		శ్రీ ఎమ్. రఘుమా రెడ్డి
		శ్రీ ఎ. సుధాకర్
		శ్రీ పి. శ్రీనివాస్
		శ్రీమతి ఎ. పద్మాసిని
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ కె. భాస్కర శ్రీనివాస్

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(2వ శాసన సభ)

(ఏడవ సమావేశము - రెండవ రోజు)

బుధవారము, మార్చి 17, 2021

(సభ ఉ.గం. 10.30 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

మిస్టర్ స్పీకర్:- అందరికీ నమస్కారం. దయచేసి అందరూ కొవిడ్-19 నిబంధనలు పాటించవలసిందిగా మరొకసారి విజ్ఞప్తి. There are some announcements.

ANNOUNCEMENTS

MR. SPEAKER:- I have to acquaint the House that on 15th March, 2021, the Governor was pleased to Address the Members of this House. A true copy of the Address has been laid on the Table of the House.

I have to announce to the House that amendments to the Motion of thanks to the Address by the Governor will be received by the Secretary, Legislature up to 12.00 noon today the 17th March, 2021.

I am to announce to the House that I have nominated the following Members to be on the panel of Chairman for the 7th Session:

Sri Hanmanth Shinde

Sri Manchireddy Kishan Reddy

Sri Dharam Soth Redya Naik

Sri Mohd. Moazam Khan

All the papers included in today's agenda are deemed to have been placed on the Table of the House.

PAPERS PLACED ON THE TABLE

1. A Copy of the report on the 'Decisions of the Business Advisory Committee' taken at its meeting held on 15th March, 2021.

MR.SPEAKER:- Now, Motion of thanks on the Address delivered by the Governor. I request Sri Guvvala Balaraju to propose Motion of thanks on the Governor's Address.

SRI GUVVALA BALARAJU (ACHAMPET):- Speaker Sir, I beg to move:

That an Address be presented to the Governor as follows:

"That the Members of Telangana Legislative Assembly assembled at this Seventh Session are deeply grateful to the Governor for the Address which she has been pleased to deliver to the Members of Second Telangana Legislative Assembly on 15.03.2021."

MR.SPEAKER:- Now, I request Smt. Gongidi Sunitha to second the Motion of thanks on the Governor's Address, moved by Sri Guvvala Balaraju.

SMT. GONGIDI SUNITHA (ALAIR):- Hon'ble Speaker Sir, I second the Motion of thanks on the Governor's address, moved by Sri Guvvala Balaraju.

శ్రీ గువ్వల బాలరాజు (అచ్చంపేట్):- ధన్యవాదాలు అధ్యక్షా. ఈరోజు ఈ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన మీకు, అదే మాదిరిగా సభా నాయకులు, మన రాష్ట్ర అధినేత గౌరవ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు గారికి ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను.

ముఖ్యంగా ప్రజలలో ఏదైతే నానుతోందో, చర్చ జరుగుతోందో, అదే చర్చ, అవే అంశాలను మన రాష్ట్రగవర్నర్ గారు ప్రత్యేకమైన పద్ధతిలో తమ ప్రసంగం ద్వారా తెలియజేశారు. మరీ ముఖ్యంగా ఒక మంచి సందేశాన్ని పంపించారు. రాష్ట్రప్రజల స్థితిగతులను మార్చే విధంగా ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు, తీసుకుంటున్న చర్యలన్నింటినీ ప్రత్యేకంగా గవర్నర్ గారు తమ ప్రసంగం ద్వారా చెప్పడం జరిగింది. అందుకు గవర్నర్ గారికి నా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా చాలా పథకాల విషయంలో మన రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు, భారతదేశానికే ఆదర్శంగా నిలబడిందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. మరీ ముఖ్యంగా మిషన్ భగీరథ గురించి చెప్పుకోవాలి. ఈ పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఇంటింటికీ స్వచ్ఛమైన త్రాగునీరు సరఫరా చేస్తోంది ప్రభుత్వం. కేంద్ర ప్రభుత్వం ఈ స్కీమును పలుసార్లు ప్రశంసించినప్పటికీ పథకం అమలుకు సంబంధించి కొంత ఆర్థిక సహకారం కావాలని కోరినా నిధులు మాత్రం ఇవ్వలేదు. అయినప్పటికీ గౌరవ ముఖ్యమంత్రి గారు త్రాగునీటి సమస్యల వల్ల ప్రజల ఆరోగ్యం ఏవిధంగా శిథిలం అవుతోందో గ్రహించి ఒక ప్రత్యేకమైన స్కీమును రూపకల్పన చేశారు. నా అచ్చంపేట నియోజకవర్గంలో చెంచు పెంటలు, గిరిజన తండాలు, దళిత వాడలు, బడుగు బలహీన వర్గాలు, పేదలు నివసించే ప్రాంతాలలో స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తున్నారు. ఈ పథకానికి ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు అయ్యాయో దానిపైనే చర్చ చేశారు తప్ప ఈ పథకం ద్వారా ప్రజల ఆరోగ్యం బాగుపడుతుందనే విషయంపై మాత్రం ఇతర పక్షాల వాళ్లు మాట్లాడిన దాఖలాలు లేవు. వారు మాట్లాడినా, మాట్లాడక పోయినా, ఈ రాష్ట్రప్రభుత్వ సంకల్పాన్ని, గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచన విధానాన్ని అమలు చేయడానికి అధికారులు పడిన శ్రమను, చేసిన కృషిని ఈ సందర్భంగా మనస్ఫూర్తిగా నేను ప్రశంసిస్తున్నాను.

తెలంగాణ రాష్ట్రం విడిపోతున్న సందర్భంలో విద్యుత్తు అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కనుమరుగైన పరిస్థితిని ఈరోజు చూస్తున్నాం. ఈ రాష్ట్రం విడిపోయి బాగు పడాలని వాళ్లు ఎప్పుడూ కోరుకోలేదు. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆశీర్వాదంతో మా జిల్లా నుంచి శాసన పరిషత్ సభ్యునిగా ఎన్నికైన ప్రజాకవి గోరేటి వెంకన్న గారు ప్రాంతాలుగా విడిపోదాం, ప్రజలుగా కలిసి ఉందామని, ఉద్యమ సందర్భంలో మన స్ఫూర్తి, మన ఆలోచన ఏవిధంగా ఉంటుందో చాలా స్పష్టంగా తెలియపరచినప్పటికీ, విడిపోతున్న సందర్భంలో శాపనార్థాలు పెట్టారే తప్ప, విడిపోవడం ఖాయం అని తెలిసిన తర్వాత కూడా, విడిపోయి కలిసివుండే వాతావరణం నెలకొల్పుదామని ఏ రోజు కూడా గత పాలకులు ఆలోచించలేదు. ఆలోచించకపోగా, ఇక్కడ ఉన్న వారిని ప్రేరేపించి, ఇక్కడ వాళ్ల పార్టీకి సంబంధించిన నాయకులను తెలంగాణ ఉద్యమానికి వ్యతిరేకంగా పురిగొల్పినప్పటికీ, గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ తెలంగాణ సమాజాన్ని సంఘటితం చేసి, తెలంగాణ రాష్ట్ర సాధన వైపు ప్రజలందరినీ నడిపించి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి ఈరోజు సగర్వంగా తలెత్తుకునే విధంగా, ఆత్మ గౌరవానికి ప్రతీకగా ఈరోజు తెలంగాణ రాష్ట్రాన్ని నిలబెట్టి, గౌరవ ముఖ్యమంత్రి గారు రాష్ట్రంలో ప్రత్యేకమైన పద్ధతిలో పాలన అందిస్తున్నారు. అటువంటి నాయకుడిపై విమర్శలు చేస్తూ, అటువంటి నాయకుడు చేసే మంచి కార్యక్రమాన్ని ప్రశంసించకుండా ఈరోజు ఇష్టారీతిగా మాట్లాడుతున్నారు. నిజానికి బాధాకరంగా ఉంది. చాలా మంది అనేక సందర్భాలలో వస్తుంటారు, మాట్లాడుతుంటారు. అటువంటి సందర్భంలో వాళ్లు ప్రజలకు ఏమి చేస్తారో చెప్పకుండా కేవలం ముఖ్యమంత్రి గారిని, ముఖ్యమంత్రి గారి కుటుంబాన్ని, ముఖ్యమంత్రి గారిని వ్యక్తిగతంగా విమర్శించడమే పనిగా పెట్టుకున్నారు. కానీ అధ్యక్షా, నేను గర్వపడుతున్నాను, తెలంగాణ రాష్ట్ర ప్రత్యేకతను అర్థం చేసుకున్న తర్వాత మన రాష్ట్రగవర్నర్ గారు ఈరోజు తనను తాను తెలంగాణ బిడ్డగా వర్ణించుకుంటున్నారు. తమిళనాడు ఆడపడుచు అయినప్పటికీ ఈ రాష్ట్రంలో కొనసాగుతున్న పాలనను, ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రి గారు ప్రజలకు అందిస్తున్న పథకాల గురించి ఎంత గొప్పగా చెప్పారో మనం అర్థం చేసుకోవాలి. ఈరోజు విమర్శలు చేసే నాయకులు ఎవరైనా సరే గవర్నర్ ప్రసంగం ద్వారా కొంత అర్థం చేసుకొని, ఈ రాష్ట్ర ప్రజలకు

కావలసిన సహకారాన్ని ఎవరి స్థాయిలో వాళ్లు అందించే ప్రయత్నం చేయాలి తప్ప కాళ్లల్లో కట్టెలు పెట్టే సంస్కృతికి ఫుల్‌స్టాప్ పెట్టాలని, చరమ గీతం పాడాలని ఈసందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఒక్కటి కాదు, నీటి సమస్య విషయంలో, విద్యుత్ సమస్య విషయంలో కానీ, ప్రజల ఆరోగ్యం విషయంలో కానీ, విద్యకు సంబంధించి ఒక వినూత్నమైన, గణనీయమైన మార్పులు తీసుకురావడంలో గౌరవ ముఖ్యమంత్రి గారి చొరవ అమోఘం. ప్రత్యేకంగా నేనొక వలసల జిల్లా నుంచి వచ్చిన వాణ్ణి. గతంలో నా గురించి నేనే పరిచయం చేసుకునే పరిస్థితి. కానీ ఈరోజు నేను గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో నా అచ్చంపేట నియోజకవర్గ ప్రజల చేత ఎన్నికై, నా నియోజకవర్గానికి, నా ఉమ్మడి మహబూబ్‌నగర్/పాలమూరు జిల్లాకు నీళ్లు ఇస్తున్నటువంటి ప్రభుత్వంలో, గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో ప్రజల ఆశీర్వాదంతో ఒక సభ్యుడిగా చాలా గర్వంగా చెప్పుకుంటున్నాను. గతంలో వలస కూలీ బిడ్డను అని చెప్పేది. అదే విధంగా పాలమూరు వలసలకు కేంద్రంగా ఉందని చెప్పేది.

10.40 ఉ. కానీ తెలంగాణ రాష్ట్రంలోని ఇతర జిల్లాలతో పోల్చి చూసినట్లైతే మా పాలమూరు జిల్లా ఇతర జిల్లాలకంటే నీటి పారుదల విషయంలో గొప్ప ఘనతను సాధించాల్సిన అవసరముండేది. మా టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెనువెంటనే గౌరవ ముఖ్యమంత్రిగారు పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ఫౌండేషన్ వేసి యుద్ధ వాతావరణంలో పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు నడిపించి పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేయడానికి ఈ ప్రభుత్వం కంకణం కట్టుకున్నదని చెప్పినప్పుడు కొన్ని పార్టీలకు కన్నుకుట్టినట్లు ఈ ప్రభుత్వం గనుక ఆ పని చేసిపెడితే ప్రతిపక్ష పార్టీల ఉనికికే ప్రమాదమొస్తుందని భావించి, ఇప్పటికే కేసీఆర్ గారి ఉద్యమ సర్తి చూసి, కేసీఆర్ గారి నాయకత్వం ఈ రాష్ట్రానికి అవసరమని భావించి 2014లో అద్భుతమైన మెజారిటీలతో మమ్మల్ని ఎమ్మెల్యేలుగా గెలిపించి మా ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని ఈ రాష్ట్ర అధినేతగా నియమించిన సందర్భాన్ని గమనించిన వాళ్లు పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తిచేసి ప్రతి సెంటుకు, గుంటకు సాగునీరు అందించినట్లైతే ఆ నీళ్లు కేవలం బీడు పొలాలకు ప్రవహించడమో, పారడమో కాదు ఆ నీళ్లు ఆ పార్టీల ఉనికికే ప్రమాదకరంగా మారి ఆ పార్టీలు అదే నీళ్లలో కొట్టుకుపోయే ప్రమాదమున్నదని భావించి ఆయా పార్టీలు కోర్టులలో కేసులు వేసి మా పాలమూరు జిల్లా ప్రజల పాపాన్ని మూటగట్టుకున్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టును ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా పూర్తి చేసిందనే విషయాన్ని గవర్నర్ గారు వారి ప్రసంగంలో చాలా గొప్పగా చెప్పడం జరిగింది. నిజంగా పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం చాలా గొప్ప పథకం కాబట్టి దీనిని ముందుగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి గారు సంకల్పిస్తే గతంలో ఉన్నటువంటి పాలకులు విపక్ష సభ్యులు, విపక్ష పార్టీలు వారి బాధ్యతను మరిచి పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ముందుకు సాగకుండా కోర్టులలో కేసులు వేసి ఈనాటికీ మా జిల్లా దరిద్రం వైదొలగకుండా ఉండటానికి వారు కారణమయ్యారు. గౌరవ ముఖ్యమంత్రి గారు చేసిన ఒక గొప్ప కార్యక్రమం కింద కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిచేసి జాతీయ హోదా కల్పించమని ముక్త కంఠంతో ఈ సభ కేంద్రానికి విన్నవించినా ఏరోజు కూడా కేంద్రం ఉలకలేదు, పలకలేదు, ఏ రోజు కూడా ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలనే ఆలోచన చేయలేదు. కాళేశ్వరం ప్రాజెక్టును మన ముఖ్యమంత్రి గారే పూర్తి చేశారు కేవలం అయిదు, పది శాతం పనులు మిగిలి ఉంటే ఉండొచ్చు కానీ వాటిని కూడా పూర్తి చేస్తారనే విశ్వాసం ప్రజలలో ప్రగాఢంగా ఉంది. ఈ సందర్భంగా నేను విజ్ఞప్తి చేసేదేమంటే కేంద్ర ప్రభుత్వం ఖచ్చితంగా పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికైనా జాతీయ హోదా కల్పించాల్సిన అనివార్యత ఉన్నదని తెలియజేస్తూ ఇక్కడ భారతీయ జనతా పార్టీ సభ్యులు కూడా ఉన్నారు కాబట్టి వారు వారి పార్టీలో చర్చించి ఆ ప్రయత్నం చేయాలని ఈ సందర్భంగా నేను కోరుతున్నాను.

మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో ఇక్కడ ఉన్న సభ్యులు వారి పార్టీకి చెందిన సభ్యులను గెలిపించుకోవడం కోసం అన్ని ప్రాంతాలు తిరిగి ప్రచారం చేశారు. ఇది ప్రజాస్వామ్యం, మేం దానిని అంగీకరిస్తాం కానీ ఈ ప్రాంత ప్రజల అవసరాలను గుర్తెరిగి కేంద్రానికి విన్నవించాల్సిన పద్ధతిలో గనుక విన్నవిస్తే

తెలంగాణ రాష్ట్రం భారతదేశంలోనే అన్ని రంగాలలో అగ్రగామిగా నిలబడే అవకాశాలు మెండుగా ఉన్నందున ఆ పని చేస్తే బాగుంటుంది. గవర్నర్ గారు తన ప్రసంగంలో ముఖ్యమంత్రి గారు చేసిన అభివృద్ధిని ఏ విధంగా కొనియాడారో ఆ పనులు ఇంకా వేగవంతం కావాలి, ముఖ్యమంత్రి గారి లక్ష్యం "కోటి ఎకరాల మాగాణి నా తెలంగాణ" కావాలనేది తప్పకుండా నెరవేరుతుందని గవర్నర్ గారు చెప్పినటువంటి సందర్భంలో మాకు బాగా ధైర్యం వచ్చింది. దానికి కారణమేమంటే మాకు ప్రజల మద్దతు ఉండటంతోబాటు సభ్యుల మద్దతు కూడా ఉన్నది. చివరికి గవర్నర్ గారు కూడా ఈ ప్రభుత్వంపైన ఎంత గొప్పటి విశ్వాసాన్ని వ్యక్తీకరించారంటే తప్పకుండా ముఖ్యమంత్రి గారి ఆశయాలు నెరవేరుతాయి, ముఖ్యమంత్రి గారు ఇంకా రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తారు, ఎవరైతే అవాకులు, చవాకులు పేలుస్తుంటారో వాటి గురించి పట్టించుకోకుండా తనదైన శైలిలో ఒక గొప్ప పాలన అందిస్తారనే విశ్వాసం ఇంకా మాకు రెట్టింపు అయింది.

ఆరోగ్యం విషయంలో కూడా గతంలో ప్రభుత్వాసుపత్రులకు రోగులు వచ్చే పరిస్థితి ఉండేది కాదు. కానీ ఇప్పుడు ప్రైవేటు ఆసుపత్రులు మూతబడే పరిస్థితి ఏర్పడింది. దానికి కారణం పేద ప్రజలపైన ముఖ్యమంత్రి గారికి ఈ రాష్ట్ర ప్రభుత్వానికున్నటువంటి ప్రేమ అని తెలియజేస్తున్నాను. పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి, ఈ రాష్ట్రం ఆరోగ్యవంతంగా ఉండాలి, ఈ దేశం ఆరోగ్యవంతంగా ఉండాలని భావించి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం వల్ల ఇప్పుడు ప్రభుత్వాసుపత్రులకు సంబంధించి అంత గొప్ప మార్పు జరిగింది. పుట్టినప్పటినుంచి చనిపోయేంత వరకు అన్నీ తానై రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ప్రజల శ్రేయస్సు దృష్ట్యా ఆలోచన చేస్తూ గొప్ప గొప్ప పథకాలను అమలులోకి తీసుకొచ్చారు. "కేసీఆర్ కిట్ గానీ కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, మిషన్ భగీరథ" ద్వారా ఇంటింటికి నల్లా ద్వారా త్రాగునీరు అందించడం వంటి పథకాలన్నీ 2014కు ముందు ఎన్నికల మేనిఫెస్టోలో లేవు.

రాష్ట్రంలో ఒకరోజు ఇంటింటి సర్వే నిర్వహించిన సందర్భంలో ప్రజల అవసరాలను గుర్తెరిగి పూర్తిస్థాయి సమాచారాన్ని క్రోడీకరించి అందులో గొప్పగా ఆలోచనచేసి మన ముఖ్యమంత్రి ఈ పథకాలకు రూపకల్పన చేస్తే దాని గురించి కూడా గతంలో ఇంటింటి సర్వే చేయడం ఒక్కరోజులో ఎలా సాధ్యమవుతుంది, ప్రజల సమాచారాన్ని ప్రభుత్వం ఎలా ఉంచుకుంటుంది అని అంటే ప్రభుత్వానికి అంత తెలియకుండా ఏం లేదు. నాకు ఈ ప్రభుత్వంపైన నమ్మకమున్నది. ఒకవేళ నాకు సంబంధించిన సమాచారమేదైనా ప్రభుత్వం అడిగిందంటే ధైర్యంగా ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్నానంటే దానికి కారణం ఈ రాష్ట్ర ప్రజల భద్రత విషయంలో, ప్రయోజనాల విషయంలో ముఖ్యమంత్రి గారు చాలా బాధ్యతాయుతంగా వ్యవహరించే ఒక గొప్ప నాయకుడు కాబట్టి ప్రజల విశ్వాసంతో ప్రతిపక్ష సభ్యులు ఒకరోజు సర్వే చేయడానికి సహకరించొద్దని చెప్పినా ఎవరి ప్రచారాలను వారు నమ్మకుండా, లెక్కపెట్టకుండా ముఖ్యమంత్రి గారి విజ్ఞప్తి మేరకు సమాచారం ఇచ్చారు కాబట్టే ఇన్ని పథకాలకు రూపకల్పన జరుగుతున్నది.

మనం ప్రతి రోజూ ఉదయం నిద్ర లేవగానే ఏదో ఒక పత్రికను చదువుతాము. ఆ పత్రికలోని ప్రతి పేజీలో ఈ జిల్లాలో ఆత్మహత్య జరిగింది, ఈ జిల్లాలో చెట్టుకు ఉరేసుకొని చనిపోయారు, ఈ జిల్లాలో ఒక యువతి రైలుకు అడ్డంగా వెళ్లి పడి చనిపోయిందని, పెట్రోలు పోసుకొని చనిపోయారని లేదంటే ఇంకొక జిల్లాలో పెళ్లీడుకొచ్చిన పిల్లను పెట్టుకొని తల్లిదండ్రులు చనిపోయారని అంటే దానికి కారణాలు ఈ ప్రభుత్వం వెలికితీసి అటువంటి మరణాలు ఈ రాష్ట్రంలో ఉండొద్దని, ఆత్మహత్యలకు ఫుల్‌స్టాప్ పెట్టాలనే ఒక ఆలోచనతో గౌరవ ముఖ్యమంత్రి గారు తనకున్న అనుభవాన్ని రంగరించి "కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్" పథకాన్ని అమలులోకి తీసుకురావడం జరిగింది. మన ముఖ్యమంత్రి గారికి రాష్ట్ర ప్రజల మీద ఎంత ప్రాధాన్యత ఉన్నదనేది కొన్ని పక్షాలకు తెలియాల్సిన అవసరమున్నది. "కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్" పథకం మొదటగా అమలైనప్పుడు గొప్ప ప్రశంసలు ప్రజల నుంచి అందుతున్న సందర్భంలో ముఖ్యమంత్రి గారు గొప్పగా చల్లగా ఉండాలి, కేసీఆర్ గారి పాలన ఈ రాష్ట్రానికి ఇంకా

నాలుగు కాలాలు అందాలని ప్రజలు ఆశీర్వదిస్తున్న విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారిని కలిసి సదరు సమాచారాన్ని వారికి అందించినప్పుడు వారు తృప్తి పడిన సందర్భంలో మేమందరం ఒక ప్రతిపాదనను వారి దృష్టికి తీసుకెళ్లి ఆరోజు నేను శాసనసభకు రాగానే నాకు పద్దులపైన మాట్లాడే అవకాశం వచ్చినప్పుడు నేను మాట్లాడుతున్న సందర్భంలో ఒక ప్రతిపాదన నేను పెట్టడం జరిగింది. నేను ఆ ప్రతిపాదన పెట్టడానికి ఏకైక కారణం ఒక ప్రియారిటీ ముఖ్యమంత్రి, మానవీయ కోణం ఉన్న వ్యక్తి కేసీఆర్ గారని తెలుసు. ఆరోజు సభలో మేం ముఖ్యమంత్రి గారిని కోరిందేమంటే "కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్" పథకాన్ని కేవలం ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ వర్గాలకే అమలు చేస్తున్నారు. వారు చాలా గొప్పగా మిమ్మల్ని ప్రశంసిస్తున్నారు, ఆశీర్వదిస్తున్నారు. కానీ మా అభిప్రాయమేమంటే "కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్" పథకాన్ని బి.సిలలో ఉండే పేదలకు, అగ్రవర్ణాలలో ఉండే పేదలకు ప్రతిఒక్కరికీ ఈ పథకం అందే విధంగా చొరవ తీసుకుంటే బాగుంటుందని ఒక ప్రతిపాదన పెడితే వారు వెంటనే వారి రిప్లై చెబుతున్న సందర్భంలో "కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్" పథకానికి సంబంధించి సభ్యులు మంచి సలహాలు ఇచ్చారు, ప్రభుత్వంపైన ఎంత భారం పడినా పరవాలేదు వచ్చే ఏప్రిల్ మాసం నుంచే ఈ పథకాన్ని అమలులోకి తీసుకొస్తానని ముఖ్యమంత్రి గారు ఒక సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకొని ప్రజల ఆత్మ గౌరవాన్ని పెంచడం కోసం వారు తీసుకున్న నిర్ణయం ఈరోజు ఆత్మహత్యలు ఆగిపోవడానికి కారణమయ్యాయి. పేదలు చాలా ధైర్యంగా ఆడపిల్లల వివాహాన్ని చేసుకోవడానికి తల్లిదండ్రులు పూనుకుంటున్నారు. ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పెళ్లి పందిర్లలో ముఖ్యమంత్రిగారిని ఒక మేనమామగా, ఒక తండ్రిగా, ఒక పెద్దన్నగా భావిస్తున్నారు. ఈ రకమైన ఆలోచన ఉన్న ముఖ్యమంత్రి కాబట్టి అన్ని రకాల పథకాలు వారి నాయకత్వంలోనే జరుగుతున్నందున వారి ద్వారానే ఈ తెలంగాణ రాష్ట్రరూపురేఖలు మారుతాయని భావించినవాళ్లు మలి విడత ఎన్నికలు డిసెంబర్ మాసంలో వస్తే అంటే గడువుకు తొమ్మిది మాసాల ముందే ముఖ్యమంత్రి గారి ఆదేశాల ప్రకారం మేం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కొన్ని నిర్ణయాలకు వ్యతిరేకంగా మళ్లీ ఒకసారి ప్రజల మ్యాండేట్ అడుగుదాం, వారు మరలా అధికారం ఇస్తే మనం గొప్పగా పాలన చేద్దాం, ఒకవేళ అధికారం వచ్చినా రాకపోయినా కేంద్ర ప్రభుత్వంపైన దండయాత్ర అయినా చేద్దామని ముఖ్యమంత్రి గారు నడుం బిగించి ముందుకు వెళ్లిన కారణంగానే ఈరోజు కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వం మన రాష్ట్ర ప్రభుత్వం ఏ ప్రతిపాదన పెట్టినా దానిని పెడచెవిన పెడుతూ లెక్కపెట్టకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించకుండా ఈ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలను ప్రశంసిస్తున్నారు తప్ప సహకారాన్ని మాత్రం ఇవ్వడం లేదు.

10.50 ఉ. ప్రధానమంత్రి గారు ఇవే పథకాలు దేశ వ్యాప్తంగా అమలుపరచండి, దేశం బాగుపడుతుంది. శాశ్వతంగా ప్రధానమంత్రిగా ఉండాలన్న మీ కోరిక ఏదైతే ఉందో అది నెరవేరుతుంది. కానీ, ప్రజలకు కావాల్సింది శాశ్వతంగా ప్రధానిగా ఉండడం కాదు, శాశ్వత పరిష్కారం కావాలని చెప్పి ఎన్నో పథకాల ద్వారా దిశా నిర్దేశం చూపించాం. కానీ దాని గురించి కేంద్ర ప్రభుత్వం గానీ, కాంగ్రెస్ పార్టీ గానీ ఏ రోజు పోరాటాలు చేస్తున్న పరిస్థితి లేదు. కొన్ని అంశాల్లో గొప్పగా చేయాలనే నిర్ణయం కేంద్ర ప్రభుత్వం తీసుకుంటే ఈ రాష్ట్రప్రభుత్వం సహకరించినటువంటి సందర్భంలో రాష్ట్ర ముఖ్యమంత్రి గారు సభ్యులకు ఇచ్చినటువంటి ఆదేశాల సందర్భంగా మేము అందరం కూడా ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని ముఖ్యమంత్రి గారి మీద విశ్వాసంతో మేము వారికి సహకరించినా గానీ కొన్ని పథకాల అమలు విషయంలో మాత్రం ఈ రాష్ట్రంపైన కేంద్ర ప్రభుత్వం చూపిస్తున్న వివక్షను చూస్తే నిజంగా బాధ కలుగుతుంది.

కేంద్ర ప్రభుత్వం, అదేవిధంగా కేంద్రాన్ని ప్రశ్నించాల్సిన ప్రధాన ప్రతిపక్ష పార్టీలు ఈరోజు ప్రజలకు ద్రోహం చేస్తున్నాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. ప్రజలకు కావాల్సినటువంటి పథకాలు అందించడం విషయంలో గానీ, ప్రజల హక్కుగా ఉన్నటువంటి కొన్ని పరిశ్రమలను కాపాడుకోవాల్సినటువంటి విషయంలో గానీ అది ఉక్కు పరిశ్రమ గానీ, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ విషయంలో గానీ, గిరిజన విశ్వవిద్యాలయం విషయంలో గానీ, వైద్య, విద్యా

కళాశాలల మంజూరు విషయంలో గానీ ఎన్ని ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పెట్టినా కూడా తెలంగాణ రాష్ట్రం అంటే సవతి తల్లి ప్రేమ ప్రదర్శిస్తున్నాయి. తెలంగాణలో ఉన్నటువంటి ఇతర పక్షాలు కేంద్రాన్ని ప్రశ్నించాల్సినటువంటి ఈ సందర్భంలో వారు ఎందుకు వణుకుతున్నారో మాకైతే అర్థం కావడం లేదు.

మేమంతా ఉద్యమ నేపథ్యం నుండి వచ్చిన వాళ్లం. మా ప్రజలకు కావల్సినటువంటి పథకాలను ముఖ్యమంత్రి గారు రూపకల్పన చేసి అందిస్తున్నటువంటి ఈ సందర్భంలో ముఖ్యమంత్రి గారి నాయకత్వం ఈ రాష్ట్రానికే కాదు, దేశానికి కూడా అవసరమనే పద్ధతిలో ' కేసిఆర్ జీ సంఘర్ష్ కరో" అని చెప్పే నినాదాన్ని ఆరోజు కూడా ఇచ్చాం. ఆ నినాదానికి ఈరోజు కూడా మేమంతా కట్టుబడి ఉన్నాం. కేసిఆర్ గారి నాయకత్వం ఈ రాష్ట్రానికి ఎంత అవసరమో, దేశానికి కూడా అంతే అవసరమనే విషయాన్ని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. ఎందుకంటే గవర్నర్ గారే చాలా స్పష్టంగా చెప్పారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు దేశానికే ఆదర్శం అని చెప్పినప్పుడు, గొప్పగా ఆలోచించాల్సినటువంటి కేంద్ర ప్రభుత్వం ఇటువంటి పథకాలు దేశంలో ఎక్కడా కూడా అమలు కాకుండా ఇక్కడ అమలు అవుతున్న మిషన్ భగీరథని, తెలంగాణలో మిషన్ భగీరథని అద్భుతంగా అమలు చేస్తున్నామని చెప్పి కేంద్ర ప్రభుత్వం క్లెయిమ్ చేసుకుంటుంది. క్లెయిమ్ చేసుకోమనండి కానీ, కాంట్రిబ్యూషన్ కూడా ఉండాల్సిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రానికి సహకారం అందాల్సిన అవసరం ఉంది. ప్రాజెక్టులకు జాతీయ హోదా విషయంలో వాళ్లు పట్టించుకోరు. చేస్తున్నటువంటి ప్రయత్నానికి సహకారం అందించేటువంటి ఆలోచన కూడా వారికి లేదు. కానీ, ఈరోజు ఒక రకమైనటువంటి విద్వేషాలను రెచ్చగొట్టడం, ఒక రకమైనటువంటి పద్ధతిలో ప్రజలను డ్రైవ్ చేసేటువంటి ప్రయత్నం చేస్తుంది.

నేను బడుగు, బలహీన దళిత వర్గానికి చెందినటువంటి యువకుడిని ఒక శాసనసభ్యుడిగా ఉన్నాను. ఈమధ్య కాలంలో నా నియోజకవర్గంలో ఎక్కువగా పర్యటించాల్సి వచ్చింది. కారణం ఏమిటంటే ప్రైవేటీకరణ. దేశ వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వరంగ సంస్థలన్నింటిని కూడా ప్రైవేటీకరిస్తూ మా రిజర్వేషన్లను ఎత్తేసేటువంటి ప్రయత్నం కొనసాగుతుందేమోననే ఒక ఆందోళన కలుగుతుంది, అది వాస్తవం. కానీ, ఖచ్చితంగా డా.బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ఇచ్చినటువంటి మా రిజర్వేషన్స్, కేసిఆర్ గారు మాకు ఇస్తున్నటువంటి అవకాశాలను, వారు మమ్మల్ని ముందుకు నడిపిస్తున్నటువంటి విషయాలను అన్నింటిని కూడా మేము గమనిస్తున్నాం. కేసిఆర్ గారిని, డా. బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని ఆదర్శంగా తీసుకుంటాం, మా హక్కులను కాపాడుకునే విషయంలో ఎంతటి త్యాగానికైనా సిద్ధంగా ఉంటాం. కానీ, ఎట్టి పరిస్థితుల్లో మా వర్గాలకు జరుగుతున్నటువంటి అన్యాయాన్ని ప్రశ్నించడం విషయంలో ఏమాత్రం అలసత్వం వహించం. త్యాగాల పునాదులపైన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన చరిత్ర తెలంగాణ రాష్ట్ర యువతది. ఎంతోమంది ప్రాణ, పదవీ త్యాగాలు చేశారు. ప్రధానంగా టిఆర్ఎస్ పార్టీ సభ్యులందరు కూడా పదవీ త్యాగాలను చేసి ప్రజల ఆశీర్వాదంతో తిరిగి ఎన్నికై సగర్వంగా ఈరోజు రాష్ట్రంలో మంత్రులుగా, విప్‌లుగా, శాసనసభ్యులుగా, శాసనమండలి సభ్యులుగా, ఎంపీలుగా వివిధ హోదాల్లో పని చేస్తున్నారు.

కాబట్టి, ఈరోజు వారి ఆత్మ గౌరవాన్ని పెంచడం కోసం, వారి అవసరాలను తీర్చడం కోసం ఎన్నికైనటువంటి మేమందరం ఉన్నటువంటి అవకాశాలను కాపాడుకోకుంటే మా పదవులకే సార్థకత ఉండదు. అందుకోసమే బల్లగుద్ది చెబుతున్నాం. మా రిజర్వేషన్లను ఎవరు ఎత్తివేయాలని ప్రయత్నం చేసినప్పటికి కూడా వదిలిపెట్టే ప్రశ్న ఉత్పన్నం కాదు. ఈ సందర్భంగా గవర్నర్ గారు బడుగు, బలహీన వర్గాల విషయంలో ముఖ్యమంత్రి గారు చేస్తున్నటువంటి ప్రయత్నాన్ని ప్రశంశిస్తున్నటువంటి ఈ సందర్భంలో, ముఖ్యమంత్రి గారు దేశానికే ఆదర్శంగా నిలబడుతున్నటువంటి ఈ సందర్భంలో దేశ ప్రధాని గారు గుజరాత్ నుండి ఒకరినో, ఇద్దరినో ఇంపోర్ట్ చేసుకొని వారిని పైకి తీసుకురావడం కాదు. ఈరోజు ఆదాని, అంబానీలను ప్రోత్సహించడం కాదు. క్షేత్రస్థాయిలో ఉన్నటువంటి దళిత వర్గాలను అభ్యున్నతి పథంలో తీసుకురావాల్సిన అవసరం ఉంది. బడుగు, బలహీన వర్గాలను వ్యాపారంలో గానీ, వ్యవసాయంలో గానీ, వివిధ రంగాలలో నిలదొక్కుకునే

అవకాశం వారికి కేంద్ర ప్రభుత్వం కల్పించాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని అవకాశాలు కల్పించినా, ఈ రాష్ట్రం నుండి దాదాపు రెండు లక్షల కోట్ల ఆదాయం కేంద్రానికి వెళ్తున్నప్పటికీ, అందులో సగం ఆదాయం కూడా మనకు తిరిగి రానటువంటి దుస్థితి నెలకొన్నది. కేంద్ర ప్రభుత్వం వారు ఎందుకు నల్ల ధనాన్ని వెలికి తీస్తామని మాట ఇచ్చారో అర్థం కావడం లేదు. ఒక్కొక్క అకౌంట్‌లో పదిహేను లక్షల రూపాయలు వేస్తామని ఎందుకు మాట ఇచ్చారో, ఆ మాట ఎందుకు తప్పారో అర్థం కావడం లేదు. అవన్నీ పోనూ, తిరిగి ఉద్యోగుల నియామకాల విషయంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం వహిస్తుందని చెబుతున్నారు. కానీ, నిజంగా వాళ్లు చేస్తున్నటువంటి గందరగోళం, వాళ్లు మాట్లాడుతున్నటువంటి పచ్చి అబద్ధాలను ఒక్కొక్కసారి నిజమని నమ్మేటువంటి పరిస్థితి వచ్చింది.

కానీ, చివరగా గౌరవ మంత్రివర్యులు కేటిఆర్ గారు ఒకానొక సందర్భంలో మా అందరినీ కూర్చోబెట్టి మాట్లాడుతున్నప్పుడు ఈ రాష్ట్ర ప్రభుత్వం లక్షా ముప్పది రెండు వేల ఉద్యోగాలు ఇచ్చిందని అర్థం అయింది. దమ్ముంటే చర్చకు రావాలని సవాలు విసిరితే, ఎవరు రాలేదు. అదేమాదిరిగా రెండు కోట్ల ఉద్యోగాల గురించి మాట్లాడితే ఎవరు నోరు మెదపలేదు, ఎందుకంటే వారు మాట తప్పారు కాబట్టి. రెండు కోట్ల ఉద్యోగాల నియామకం విషయంలో కేంద్రం దృష్టి పెట్టకపోతే గవర్నర్ గారు చెప్పినట్లుగా ముఖ్యమంత్రి గారు దేశానికి ఆదర్శంగా ఉండి పాలన కొనసాగిస్తున్నారు కాబట్టి, ఆ రెండు కోట్ల ఉద్యోగాల సంగతి ఏమిటో ఖచ్చితంగా తేలుస్తామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈరోజు దేశానికి అవసరమైన నాయకత్వం గురించి చర్చించాల్సిన అవసరం ఉంది. ఎక్కడ పడితే అక్కడ ప్రభుత్వాలను కూల్చి అడ్డంగా అధికారంలోకి రావడంపైన యావ కాదు అధ్యక్షా, ప్రజల అవసరాలను తీర్చే దానిపైన దృష్టిపెట్టాలి. ప్రత్యేకంగా కేంద్రంలో బిజెపి పార్టీ అధికారంలో ఉంది కాబట్టి, బిజెపి నాయకత్వాన్ని అడుగుతున్నాను. వారు తీసుకోవాల్సినటువంటి సహాయ సహకారాలు, తీసుకోవాల్సినటువంటి ఇన్‌పుట్స్ మాలాంటి యువత నుండి తీసుకోవాలి, నిరుద్యోగ యువత నుండి సమాచారం తీసుకోవాలి. అమిత్‌షా గారు తీసుకువస్తే సమాచారం అయిపోతుందా? ఈ రకంగా అమిత్‌షా గారు, ప్రధాని మోడీ గారు, కార్పొరేట్ వ్యాపారం చేస్తున్నటువంటి వాళ్లు ఈ దేశాన్ని నడిపించడం అంటే, ఇది ఎట్టి పరిస్థితుల్లో దేశానికి గానీ, ఈ రాష్ట్రానికి గానీ, ప్రత్యేకంగా మా బడుగు, బలహీన దళిత వర్గాలకు గానీ శ్రేయస్కరం కాదు.

మేమందరం అత్యున్నత అర్హత కలిగిన వాళ్లుగా ఉన్నాం, మాకు కూడా ఉద్యోగాలు చేయాలనే ఆలోచన ఉన్నది. కానీ, ఉద్యమంలో కెసిఆర్ గారి వెంట నడిచాం కాబట్టి, ఉద్యోగాలు రావాలన్నా, మన ఆత్మ గౌరవం పెరగాలన్నా మొదటగా మన తెలంగాణ రాష్ట్రం సాధించాలని ఆ ఉద్యమంలో మేము పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాం. తెచ్చిన తెలంగాణ రాష్ట్రం నవ్వులపాలు కాకూడదని ఎన్నో పథకాలను అమలు చేస్తూ ఉంటే ఆ పథకాలను, ప్రాజెక్టులను ఆపేసి పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారు.

11.00 ఉ. ఆ పథకాలను, ప్రాజెక్టులను ఆపే దమ్ముందా అని ఈ సందర్భంగా నేను వారిని అడుగుతున్నాను. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఎట్లా ఆపుతారో నేనూ చూస్తానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు మంచి ఆలోచనతో పాలమూరు వలసలు నివారింపబడాలని, పాలమూరు ప్రజలు ఆత్మగౌరవంతో బతకాలని ఈ ప్రాజెక్టుకి రూపకల్పన చేసి, ప్రకటించి ముందుకుపోతుంటే, ఆ ప్రాజెక్టును అడ్డుకున్న చరిత్ర ఎవరిదో అందరికీ బాగా తెలుసు. అందరికీ తెలుసు కాని, తెలిసీ తెలియనట్లు నాటకాలు చేస్తున్నారు. కాని గవర్నరుగారు మాత్రం చాలా హుందాగా, గొప్పగా, ఎంతో ప్రేమగా మాట్లాడినట్లు నాకు అనిపించింది. ఏదో చదవడం కాదు, గుండె లోతుల్లో నుండి వచ్చిన ఆ ప్రసంగాన్ని మేము ఎంతో ఆస్వాదించాము. వారు మాట్లాడిన తీరు, వ్యక్తీకరించిన భావన "జై తెలంగాణ" అంటూ చేసిన నినాదం ఏదైతే ఉందో అది వింటే ఎవరికైనా అర్థం అవుతుంది మన ఆత్మగౌరవం ఏమిటో. మన ఆశయం ఏమిటనేది ప్రతి ఒక్కరికీ తెలుస్తుంది. కాని మన ప్రాంతంలో ఉన్నటువంటి వారికి మాత్రం తెలియడం లేదు. రాష్ట్రం విడిపోయి దాదాపు ఏడు సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఇంకా ఢిల్లీ నాయకత్వం కావాలి, ఢిల్లీ వారు

ఏ ఆదేశం ఇస్తే దాని ప్రకారమే నడుస్తాము అనే పద్ధతిలో ఇష్టారాజ్యంగా వ్యవహరించడం, ఎక్కడైనా ఏదైనా సంఘటనలు జరిగితే ఆ నెపాన్ని వాళ్లే సృష్టించడము, రాష్ట్ర ప్రభుత్వం పైన, పోలీసు యంత్రాంగం పైన నెట్టివేసే ప్రయత్నం చేస్తున్నారు.

షి-టీమ్స్ ఎక్కడైనా ఉన్నాయా? కమాండ్ కంట్రోల్ రూం ఎక్కడైనా ఉందా? ఇంతకుముందు రెండువేలు, మూడు వేల పోలీసు వాహనాలు ఉంటే, నేడు 20 వేల అధునాతన వాహనాలను పోలీసులకు సమకూర్చిన ఘనత, చరిత్ర మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిదని మనవి చేసుకుంటున్నాను. దీనికి కారణం శాంతి భద్రతలు నియంత్రణలో ఉండాలని. అంతేకాదు, పోలీసు శాఖకు అవసరమైన పరికరాలను సమకూర్చి, చీమచిటుక్కుమన్నా, నేరపూరిత సంఘటనలు జరిగినా వెంటనే పసిగట్టి, నేరస్థులను, గూండాలను జైల్లో పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. పోలీసు యంత్రాంగం ఆ విధంగా చేస్తుంటే, ప్రభుత్వాన్నే కాదు, మాలాంటి శాసన సభ్యులను కూడా బెదిరిస్తున్నారు. మాకు కూడా థ్రెట్ ఉంది. అమెరికా నుండి, యు.కె. నుండి ఒక రకమైన భావజాలం కలిగిన వాళ్లు మా పైన ఫోన్ల ద్వారా దాడులు చేస్తున్నారు. ఆ సమాచారాన్ని మేము డీజీపిగారికి ఇవ్వడం జరిగింది. మా స్థానిక పోలీసు స్టేషన్‌లో కూడా ఇవ్వడం జరిగింది. సెక్యులరిజాన్ని కాలరాసే ప్రయత్నాలు చాలా పెద్ద ఎత్తున జరుగుతున్న విషయాన్ని నేను ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను.

ఇటీవల భైంసాలో అల్లర్లు జరిగాయి. నేను అచ్చంపేట నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాను. యు.కె. నుండి ఒక రకమైన భావజాలం కలిగిన వాళ్లు నన్ను బెదిరింపులకు గురిచేస్తున్న విషయాన్ని ఈ సభసాక్షిగా నేను ప్రస్తావిస్తున్నాను. తెలంగాణ యువత ప్రాణం పోయినా అటువంటి బెదిరింపులకు బెదిరిపోయేది కాదని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. భైంసాలో జరిగిన అల్లర్లను రాష్ట్రవ్యాప్తంగా సృష్టిస్తాం, పైశాచిక ఆనందం పొందుతాం అని రాజకీయ లబ్ధి పొందుతాం అనుకుంటే మాత్రం, దానికి ఎలా ఫుల్‌స్టాప్ పెట్టాలో మాకు బాగా తెలుసు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఏ వర్గ ప్రజలైనా ముఖ్యమంత్రిగారికి పిల్లలతో సమానం. వారు రక్తబంధువులతో సమానం. అటువంటి వారిని విడదీసి, ఏదో ఆనందం పొందుతాము అంటే అది సాధ్యం కాదు. వెస్ట్ బెంగాల్‌లో అధికారంలోకి రావడానికి ఏ రకంగా ప్రయత్నిస్తున్నారో మనం చూస్తున్నాము. డాక్టర్ అంబేద్కర్‌గారు ఎంతో గొప్పగా మనకు రాజ్యాంగం ప్రసాదించారు. కాని నేడు ఆ రాజ్యాంగ విలువల్ని కాలరాస్తూ, వాటికి తూట్లు పొడిచే విధంగా జరుగుతున్న ప్రయత్నాలు కరెక్టు కాదు అని మనవి చేస్తున్నాను.

ఈరోజు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మనం మాట్లాడుకుంటున్నాము. మా అవకాశాలను, మా హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తే, కచ్చితంగా దానికి తిరుగుబాటు ఉంటుందని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం ఒక తెల్ల కాగితంతో సమానం. ఎవరు ఎన్ని వేదికల్ని వాడుకుని, మా పైన కుట్రలు చేసినా అది సాధ్యం కాదు. ఈ రోజు క్షేత్ర స్థాయికి వెళ్లి చూస్తే, వైకుంఠధామాల నిర్మాణం జరుగుతున్నది, పల్లె ప్రకృతి వనాల విషయంలోగాని, చెంచు గూడేలకు, బంజారా తండాలకు, గోండు గూడేలకు మంచి సురక్షితమైన నీరు అందుతున్న విషయాన్ని ఈ సందర్భంగా నేను ప్రస్తావిస్తున్నాను. నూతనంగా ఎన్నో వందల గ్రామ పంచాయతీలను ఏర్పాటుచేసి, పాలనా సౌలభ్యం కల్పించింది. చిన్న గ్రామ పంచాయతీలను, చిన్న మండలాలను ఏర్పాటు చేయడంతోపాటు, పది జిల్లాలుగా ఉన్న తెలంగాణను 33 జిల్లాలుగా విభజించడానికి కారణం ఏమిటంటే ప్రజలకు సౌలభ్యంగా ఉండాలని. పరిపాలన చివరి పౌరుడి వరకు అందాలనే ఆలోచనతో ముఖ్యమంత్రిగారు ఈ విధంగా చేశారు.

నా అచ్చంపేట నియోజకవర్గాన్నే తీసుకున్నట్లయితే దాదాపు 75 నూతన గ్రామ పంచాయతీలను ఇవ్వడం జరిగింది. రెండు నూతన మండలాలు, ఒకే నియోజక వర్గానికి రెండు రెవెన్యూ డివిజన్లు కూడా ఇవ్వడం జరిగింది. ఈ ప్రక్రియ జరిగి మూడు సంవత్సరాలు గడిచిపోతున్నప్పటికీ ఇంకా కొత్త గ్రామ పంచాయతీల ఆవశ్యకత గురించి ప్రజలు మాతో ప్రస్తావిస్తున్నారు. ప్రభుత్వం పెద్ద మనసు చేసుకుని, అధికారులకు ఆదేశాలిచ్చి మరికొన్ని గ్రామ పంచాయతీలు ఇవ్వాలని ఈ సందర్భంగా నేను కోరుతున్నాను. ఈ రోజు దళితులకు అందుతున్న పథకాలు, ఎస్సీ, ఎస్టీ, బిసి,

మైనారిటీలకు అందుతున్న సంక్షేమ పథకాలు గతంలో ఏ ప్రభుత్వాలు, ఏ అధికారులుగాని చేయలేదు. అంతేగాక మరొకకొత్త పథకం దళిత జ్యోతి అనే మరో వినూత్న పథకం ముఖ్యమంత్రిగారి మనసులో నానుతున్నది. ఈ దళిత జ్యోతి పథకం ద్వారా దళిత వర్గాల అభివృద్ధి కొరకు అమలు చేయవలసిన కార్యక్రమాల గురించి ముఖ్యమంత్రిగారు కొప్పుల ఈశ్వర్‌గారితో చర్చించారు. మేము కూడా దళిత, బంజారా, ఆదివాసి ప్రజాప్రతినిధులతో సమగ్రమైన చర్చ జరిపి, ఆ నివేదికను ముఖ్యమంత్రిగారికి ఇవ్వడం జరిగింది. ఆ కల కచ్చితంగా నెరవేరుతుందనే ఒక విశ్వాసం మాకు ఉంది. గవర్నర్‌గారి ప్రసంగంలో అనేక అంశాల గురించి చెప్పారు. ఆ అంశాలు మాకు మంచి ప్రేరణ కలిగించాయి. వారు అంత గొప్ప స్థాయిలో మాట్లాడతారని నేను అస్సలు ఊహించలేదు. ఎందుకంటే వారు కొత్తగా గవర్నరుగా నియమింపబడి మన రాష్ట్రానికి వచ్చారు. వారు మన తెలుగు భాష కూడా నేర్చుకోవాలనే విషయం పై దృష్టికేంద్రీకరించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సంక్షేమ పథకాలు, జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఇంత చక్కగా దృష్టికేంద్రీకరిస్తారని మేము అనుకోలేదు. ముఖ్యమంత్రిగారి పని తీరుని, ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలన్నిటినీ వారు చక్కగా అవగతం చేసుకుని, సభ సాక్షిగా అంత గొప్పగా కీర్తించినప్పుడు , ప్రతి ఒక్కరూ గుండె మీద చేయి వేసుకుని, ఆలోచన చేయవలసి ఉంటుంది. ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు, అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాల విషయంలో చర్చకు సిద్ధం కావాలే తప్ప ఇష్టానుసారంగా మాటలు మాట్లాడుతూ, డీమోరలైజ్ చేసే ప్రయత్నం మానుకోవాలని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

11.10 ఉ. అదే విధంగా అచ్చంపేట నియోజకవర్గం నాగర్‌కర్నూలు జిల్లా కిందికి వస్తుంది. నా నియోజకవర్గంలోకి వచ్చి కొంత మంది వగల ప్రేమలు ఒలకబోస్తూ, ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతూ ఉంటారు. కె.ఎల్.ఐ. పథకానికి రూపకల్పన జరిగినప్పుడు ప్రతి సెంటు, గుంటకు సాగునీరు అందే అవకాశం ఉంది. కానీ, ఆరోజు వారి దృష్టిఅంతా ఇ.పి.సి. విధానంపైన, కాంట్రాక్టర్లను పెంచి పోషించడంపైన ఉన్నది. ఇష్టారీతిలో కాలువలు తవ్వి పెట్టారు తప్ప కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా ఒక్కఎకరాకు కూడా సాగునీరు అందించిన పద్ధతి గత పాలకులకు లేదు. కానీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రత్యేకంగా నా నియోజకవర్గంలోని వంగూరు మండలంలో 3వేల ఎకరాలకు నీరు అందిస్తామని గీతలు మాత్రమే గీశారు. కానీ, అప్పుడు ఇరిగేషన్ శాఖా మంత్రిగా ఉన్న పెద్దలు హరీశ్‌రావుగారు, ఆరోజు మా విన్నపాన్ని మన్నించి ముఖ్యమంత్రిగారి వద్దకు మా సమస్యలను తీసుకుని వెళ్లి పరిష్కరించడం ద్వారా కేవలం వంగూరు మండలానికే 30వేల ఎకరాలకు సాగునీరు అందుతోంది. అంతేకాకుండా, మా వద్ద ఉప్పునూతన మండలంలో 60 నుండి 70 శాతం ప్రాంతానికి సాగునీరు అందుతోంది. కానీ, కె.ఎల్.ఐ. కాలువ ఎక్స్‌టెన్షన్ విషయంలో పులిజాల గ్రామం నుండి ఎక్స్‌టెన్షన్ చేయడానికి ప్రతిపాదన పంపలేదు. చంద్రసాగర్ రిజర్వాయర్ యొక్క సామర్థ్యాన్ని పెంచి అక్కడి నుండి అమ్రాబాద్, పదర అనే మండలాలకు సాగునీరు అందించే ప్రయత్నంలో భాగంగా ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు అధికారులు మరియు మేమందరం కూడా అదే పనిలో ఉన్నాము.

గవర్నరుగారి ప్రసంగం గంటన్నరపాటు జరిగింది. మేము ఈరోజు కేసీఆర్ గారి నాయకత్వంలో ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా అహర్నిశలు ప్రజల్లో ఉంటున్న మేము ఈ చర్చను విస్తృతంగా జరిపే ప్రయత్నం మేం చేయాలి. కాబట్టి, చేస్తున్నాము. సోషల్ మీడియా మరియు వివిధ వేదికలను వాడుకుని ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టుగా చెప్పే ప్రయత్నం మేము చేయము. నా నియోజకవర్గ ప్రజలు మాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని, గౌరవ ముఖ్యమంత్రిగారు నన్ను ఈ స్థాయిలో నిలబెట్టినందుకు, ప్రభుత్వం చేస్తున్న పనులను ప్రశంసించాల్సిన అవసరం నాకు ఉంది. కాబట్టి, ఈరోజు ఈ విషయాలన్నింటినీ నేను ప్రస్తావిస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే అంధకారం అవుతుందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రి శ్రీ కిరణ్ కుమార్ రెడ్డిగారు శాపనార్థాలు పెట్టినప్పటికీ, కేవలం ఆరు నెలలలోపే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న విద్యుత్తు సమస్యను పరిష్కరించి రెప్పపాటు సమయం కూడా విద్యుత్తు అంతరాయం రాకుండా వ్యవసాయ రంగానికి గాని, పరిశ్రమలకు గాని విద్యుత్తును అందిస్తున్న సందర్భంలో

ఈ పథకాన్ని, ఈ పద్ధతిని ఇతర రాష్ట్రాల్లో కూడా అనుసరింపచేయాల్సిన అవసరం ఉంది. భారత పౌరుడిగా భారత జాతిని కాపాడుకునే విషయంలో మాకు బాధ్యత ఉంది. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకునే చందంగా కాకుండా నిజాయితీగా ఈ దేశాన్ని రక్షించి ప్రజల జీవితాల్లో వెలుగు నింపాల్సిన బాధ్యత చట్ట సభల్లో సభ్యులుగా ఉన్న మాపై ఉందనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది.

క్షేత్రస్థాయిలో మున్సిపాలిటీల్లో జరుగుతున్న అభివృద్ధి విషయంలో గాని, ప్రతినెల గ్రామ పంచాయతీల శానిటైజేషన్ విషయంలో గాని, ఉద్యోగులకు జీతాల విషయంలో గాని రాష్ట్ర ప్రభుత్వం టెన్షన్‌గా పని చేస్తుందంటే, క్షేత్ర స్థాయిలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను అరికట్టాలనే ఆలోచనతో ముఖ్యమంత్రిగారు ఈ విధమైన పాలన అందిస్తున్నారు. కరోన వైరస్ రాకముందే మున్సిపాలిటీలకు వందల కోట్ల రూపాయలు కేటాయించారు. దీనిని బట్టి, వారు ఎంత జ్ఞాని అనే విషయాన్ని మనం అర్థం చేసుకోవచ్చు. భవిష్యత్తు తెలిసిన నాయకుడు కాబట్టి, పరిశుభ్రత విషయంలో ప్రత్యేకమైన డ్రైవ్ ఏర్పాటు చేసి మున్సిపాలిటీలు మరియు గ్రామ పంచాయతీల్లో 30రోజులు లేక 10 రోజుల ప్రణాళికలను ఏర్పాటు చేసి గ్రామాలను, మున్సిపాలిటీలను పూర్తిగా పరిశుభ్రంగా ఉంచిన కారణంగా తెలంగాణ రాష్ట్రంలో కరోనా వైరస్ ఊహించిన స్థాయిలో వ్యాప్తి చెందలేకపోయింది. అటువంటి విజనరీ లీడర్ తెలంగాణ రాష్ట్రంలో ఉండడం, అటువంటి నాయకుడి నాయకత్వం దేశానికి ఉండాలని కోరుకుంటున్నాను. ప్రజలకు తీరాల్సిన అవసరాలకు తెలంగాణ రాష్ట్ర పభుత్వం అవలంభిస్తున్న పథకాలు దేశ వ్యాప్తంగా అందాలనే ప్రయత్నంతోనే ఈ విషయాలన్నీ ప్రస్తావించడం జరుగుతున్నది.

చిన్న చిన్న తండాలు, గ్రామాల విషయానికి వస్తే, 20 గ్రామ పంచాయతీల్లో చిన్న చిన్న అవసరాలు తీరాల్సిన అవసరం ఉంది. ఈ విషయంలో ప్రభుత్వం మరొకసారి దృష్టి సారించాలని తెలియజేస్తున్నాను. సాగునీరు విషయంలో కాళేశ్వరం ప్రాజెక్టును ముఖ్యమంత్రిగారు పట్టుబట్టి పూర్తి చేశారు. ఇప్పటికే ఎన్ని ఆటంకాలు సృష్టించినా, ఎన్ని అవాంతరాలు ఏర్పడినా అదే పట్టుదలతో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఒక స్టేజ్‌కి వచ్చినప్పటికీ, ఆ ప్రాజెక్టు పనులు పూర్తి చేసుకుని పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా, రంగారెడ్డి జిల్లా, నల్గొండ జిల్లా, హైదరాబాదు నగర తాగునీటి సమస్యను కూడా పరిష్కరించే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకుంటుందనే విశ్వాసాన్ని వ్యక్త పరుస్తున్నాను.

మన రిజర్వేషన్లను ఎత్తివేసే ప్రయత్నం ఏదైతే కేంద్ర ప్రభుత్వంలో జరుగుతున్నది. దేశ రాజధాని అయిన ఢిల్లీలో జరుగుతున్న ఉద్యమాల విషయంలో కూడా మీరు దృష్టి కేంద్రీకరించండి అని శాసనసభలో ఉన్న సభ్యులందరికీ గుర్తు చేస్తున్నాను. రోడ్లకు మొలలు పెట్టి, ఉద్యమాలను అడ్డుకుంటున్న చరిత్రను మనం చూస్తున్నాం. కాబట్టి, ఏ ఉద్యమానికైనా మనం శ్రీకారం చుట్టే విధంగా కేసీఆర్ గారి నాయకత్వంలో మన రాష్ట్రాన్ని, దేశాన్ని కాపాడుకునే పద్ధతిలో ముందుకు పోవాల్సిన అవసరం ఉంది. మన ప్రజలపైన ప్రేమ ఉండి దేశ రక్షణ విషయంలో మన రాష్ట్ర బాగు కోసం ఆలోచించిన ఇతర పక్షాలు కూడా కలిసి వస్తే, మన పదవికి గాని, మన జీవితానికి గాని సార్థకత ఉంటుందనే విషయాన్ని ఈ సందర్భంగా శాసనసభలో ఉన్న సభ్యులందరికీ గుర్తు చేస్తున్నాను. ఈ రాష్ట్రంలో అమలు అవుతున్న పథకాల విషయంలో గవర్నరు గారి ప్రసంగానికి పూర్తి స్థాయిలో మద్దతు ఇస్తూ, వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను. గవర్నరుగారి ప్రసంగం ద్వారా అయినా ఇతర పక్షాల సభ్యులు గాని ఇతరులు గాని ప్రేరణ పొంది, ఆలోచించి కేసీఆర్ గారి నాయకత్వం విషయంలో ఏదైతే తప్పుడు అభిప్రాయంతో సంసిద్ధంగా ఉన్నారో, ఆ అభిప్రాయాన్ని పక్కన పెట్టి ఈ రాష్ట్రశ్రేయస్సు దృష్ట్యా అవసరమైతే కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేద్దాం. లేదంటే, కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిద్దాం. కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రప్రభుత్వానికి రావాల్సిన వాటాను సాధించుకునే విషయంలో సంఘటిత శక్తిని ప్రదర్శిద్దామని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్:– పార్టీల వారీగా మాట్లాడుతునప్పుడు సభ్యుల సంఖ్యను బట్టి, సమయం కేటాయించబడుతుంది.

అన్ని పార్టీ సభ్యులకు ఒకే తీరుగా సమయం కేటాయించబడదు. కాబట్టి, పార్టీలకు కేటాయించిన సమయాన్ని సద్వినియోగపరుచుకోవాల్సిందిగా గౌరవ సభ్యులకు నా విజ్ఞప్తి.

శ్రీమతి గొంగిడి సునీత (ఆలేరు):- అధ్యక్షా, గౌరవనీయురాలు రాష్ట్ర గవర్నరుగారు తేదీ.15.03.2021 నాడు ప్రసంగించిన విషయాలను చూస్తే, చాలా గొప్పగా, గర్వంగా అనిపించింది. గవర్నరుగారి ప్రసంగానికి సంబంధించిన తీర్మానం రూపంలో మాట్లాడే అవకాశం నాకు కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వారి మాటల్లో ఒక గొప్ప మాటను విన్నప్పుడు ఒక టానిక్‌లాగా అనిపించింది. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, రాష్ట్రంలో పని చేస్తున్న ప్రజానీకానికి వారి ప్రసంగం ఒక టానిక్‌లాగా అనిపించింది. ఐక్యరాజ్య సమితి ప్రకటించిన sustainable development goals India indexలో తెలంగాణ రాష్ట్రం మూడవ స్థానానికి ఎదగడం అనేది రాష్ట్రపురోగతికి ప్రబలమైన నిదర్శనమని గవర్నరు గారు వారి మాటల్లో చెప్పినప్పుడు నిజంగా ఎనర్జీ టానిక్ తాగినట్టుగా అనిపించింది.

గత సంవత్సరం ఇదే మాసంలో తప్పని పరిస్థితుల్లో లాక్‌డౌన్ విధించి కరోనా మహమ్మారి వలన అనేక ఇబ్బందులు పడుతూ, రాష్ట్ర ఆదాయం తగ్గిపోయినప్పటికీ, ఈ పాలన ఏ విధంగా చేస్తామో, ప్రజలకు సంక్షేమ పథకాలను ఏ విధంగా అందిస్తామో అనే ఒక సంశయంలో, భయంలో ఉన్న సందర్భంలో ఉన్నాము. గవర్నరుగారి ప్రసంగంలో గవర్నరు గారి కితాబు నిజంగానే ఎనర్జీ టానిక్ తాగినట్టుగా అనిపించింది. నాకన్నా ముందు మాట్లాడిన తోటి సభ్యులు, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు గారు మాట్లాడుతున్నప్పుడు కొందరు సభ్యులు రన్నింగ్ కామెంటరీ చేస్తున్నారు. ఈరోజు ప్రజలు మాకు ఇచ్చిన అవకాశాన్ని, ఈ వేదికను వినియోగించుకుంటూ, గవర్నరు గారి ప్రసంగాన్ని ఆస్వాదించుకుంటూ, గవర్నరు గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంకా ఏం చేయాలనుకుంటుంది, ఈ ప్రభుత్వానికి కావాల్సిన తోడ్పాటు ఏమిటి, హక్కుగా రావాల్సిన విషయాల పట్ల మాట్లాడుకునే అవకాశం మాకు దొరికినప్పుడు ప్రతిపక్ష సభ్యులు రన్నింగ్ కామెంటరీ చేసి అడ్డుకోవద్దని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు ఏమీ చేయలేరు. చేస్తున్న వారిని అభినందించలేరు. అభినందించకపోయినా పరవాలేదు. కానీ, మీరు దయచేసి అడ్డుకునే ప్రయత్నం మాత్రం చేయొద్దని ప్రతిపక్ష పార్టీ సభ్యులను కోరుతున్నాను.

11.20 ఉ. కరోనా మహమ్మారి ప్రబలిపోయినందున ఏ విధంగా అయినా సరే కరోనా మరణాలను కట్టడి చేసే విషయంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందు వరుసలో ఉందని చెప్పడానికి గర్విస్తున్నాను. ఎప్పటికప్పుడు కరోనా పరీక్షలు నిర్వహించడమే కాదు, ఎక్కువ పరీక్షలు నిర్వహించిన రాష్ట్రం ఏదైనా ఉందంటే అది తెలంగాణ రాష్ట్రమని తెలియజేస్తున్నాను. మరణాల కట్టడి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకుని ఎప్పటికప్పుడు సమగ్రమైన చర్యలు తీసుకోవడమే కాకుండా వ్యాక్సినేషన్ ఇచ్చే విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుగా తెలంగాణ ప్రజల ప్రాణాలను నిలబెట్టడానికి తీసుకున్న చర్యలు అమోఘమైనవని గవర్నరు గారు వారి ప్రసంగంలో ప్రశంసించారు. తెలంగాణ రాష్ట్రం గతంలో అన్ని రంగాలలో వివక్షకు, విధ్వంసానికి గురైనదని కానీ నేడు తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో పురోగమిస్తున్నదనే మాట గవర్నరుగారు ప్రసంగంలో చెప్పారు. అన్ని రంగాలలో కూడా విద్యుత్తు రంగం, సాగునీరు , త్రాగునీరు రంగం కావచ్చు అదే విధంగా గ్రామాల అభివృద్ధి, వెనుకబడిన తరగతుల అభ్యున్నతి, పేదరికంలో ఉన్న వారికి వెంటనే ఉపశమనం కల్పించే విషయాలలో తెలంగాణ రాష్ట్రం అవతరించినప్పటి నుంచి నేటి వరకు ముఖ్యమంత్రిగారి చొరవ వల్ల అన్ని రంగాలలో, వర్గాలలో అభ్యున్నతి, అభివృద్ధి కనిపిస్తున్నదనే విషయంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఈ విషయం గవర్నరుగారి ప్రసంగం ద్వారా వెలువడిందని చెప్పడానికి నేను గర్విస్తున్నాను.

విద్యుత్తు రంగం విషయానికి వస్తే ఎన్ని కష్టాలు పడ్డామో మనందరికి తెలుసు. పవర్ హాలీడేస్ ఇచ్చి పరిశ్రమలు మూత పడటం వలన ఉపాధి అవకాశాలు కోల్పోయి రోడ్డున పడ్డ యువత సంగతి ఏమిటి? వ్యవసాయం చేస్తున్న రైతులు కూడా వ్యవసాయం చేయలేక ఉన్న ఒకటి, రెండు మడులను తడుపుకుందామంటే విద్యుత్తు కోతలతో నాణ్యమైన విద్యుత్తు

లేక సాగునీరు లేక వారి వ్యవసాయ క్షేత్రాన్ని వదిలిపెట్టి ఇతర ప్రాంతాలకు వలసవెళ్లి కూలీలుగా మారిన సందర్భాన్ని ఒక్కసారి గుర్తు చేసుకుందాము. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారి చొరవ వల్ల వ్యవసాయానికి పెద్దపీట వేసిన రాష్ట్రం ఏదైనా ఉందా అంటే అది భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం మాత్రమే అని చెప్పక తప్పదు. వ్యవసాయ రంగాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ రైతుకు వెన్నుదన్నుగా ఉంటూ ధైర్యాన్ని నింపుతూ వలసవెళ్లిన రైతన్న మళ్లీ తన వ్యవసాయ క్షేత్రానికి వచ్చి ధైర్యంగా వ్యవసాయం చేసుకుంటూ ఈ దేశానికే అన్నం పెట్టే స్థాయికి రైతు ఎదిగాడంటే అది కేసీఆర్‌గారి పుణ్యం వల్లనే అని చెబుతున్నాను. వాస్తవంగా విద్యుత్తు కష్టాలను అధిగమించి 24 గంటలు నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తూ డిమాండును బట్టి సప్లైను ఎప్పటికప్పుడు క్రమబద్ధీకరిస్తూ రైతుకు వెన్నుదన్నుగా ఉంటూ రైతుకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించే విషయమే కాకుండా నకిలీ విత్తనాలు ఎవ్వరు అమ్మినా సరే వారిపైన పి.డి. యాక్టును పెట్టి జైళ్లల్లో వేసినందున వ్యవసాయదారులు ధైర్యంగా వ్యవసాయ క్షేత్రంలోకి వెళ్లి మళ్లీ వ్యవసాయాన్ని చేసుకునే పరిస్థితికి వచ్చారు.

'వ్యయ' 'సాయం' వ్యవసాయం చేయాలంటే వ్యయంతో కూడుకున్నది. ఆ 'వ్యయ' 'సాయాన్ని' చేయడానికే ముఖ్యమంత్రిగారు రైతుబంధు పథకాన్ని తీసుకువచ్చి రైతుల్లో మనోధైర్యాన్ని నింపుతూ ప్రతి రైతుకు ఎకరానికి 5వేల రూపాయలు చొప్పున రెండు పంటలకు ఎకరానికి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం వ్యవసాయాన్ని అందిస్తున్నారు. అదే విధంగా అన్నం పెట్టే రైతు పొరపాటున కాలం చేస్తే అది సాధారణ మరణం అయినా కానీ ఆ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉందనే ఉద్దేశంతో వారి పేరు మీద గుంట భూమి ఉన్నా బీమా కట్టి ఆ కుటుంబాన్ని ఆదుకునే విధంగా ఆ కుటుంబానికి 5 లక్షల రూపాయలు బీమా వచ్చే విధంగా గొప్పగా గౌరవ ముఖ్యమంత్రిగారు రైతును గౌరవించే విషయాన్ని నేను గుర్తు చేస్తున్నాను. ఈ ప్రాంతం తాగు నీటి కోసం అల్లాడిపోయేదని మీఅందరికి తెలుసు. ముఖ్యంగా నల్గొండ జిల్లా ఫ్లోరైడ్‌తో అల్లాడిపోయిన ప్రాంతం. ఫ్లోరైడ్‌తో అనేక మంది 40 సంవత్సరాలకే ముసలివాళ్లుగా అయ్యే వాళ్లు. నల్గొండ జిల్లాకు పిల్లని ఇవ్వాలంటే కూడా భయపడేవారు. ఎందుకుంటే కడుపులో ఉన్న పిండం ఎముకలు కూడా ఏర్పడకుండా, ఎముకలు కూడా నరాలులాగా మెత్తబడిపోయి పుట్టిన బిడ్డ అంగవైకల్యంగా పుట్టే పరిస్థితులు నల్గొండ జిల్లాలో ఉండేవి. గౌరవ ముఖ్యమంత్రిగారి చొరవ వల్ల మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి సురక్షిత త్రాగు నీరు అందించడం ద్వారా నల్గొండ జిల్లా కూడా ధైర్యంగా, ఆరోగ్యంగా వెలుగొందుతుందంటే అది కేవలం ముఖ్యమంత్రి కేసీఆర్‌గారి కల మిషన్ భగీరథ వల్లనే సాధ్యమయిందని తెలియజేస్తున్నాను. నల్గొండ జిల్లాకు ఫ్లోరైడ్ పీడ విరగడైపోయింది. ప్రతి గ్రామంలో వాటర్ ఫిల్టర్లు పెట్టుకుని, కరెంటు బిల్లులు కడుతూ గ్రామపంచాయితీలలో కూడా చాలా ఇబ్బందులు పడేవారు. ఆ నీటి కష్టాలను ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు రూపుమాపారు.

మా చిన్నప్పుడు మా జనరేషన్ చూస్తే పండగ వచ్చినా, రెండు రోజులు సెలవులు వచ్చినా మేము మా నాన్న, నాన్నమ్మ దగ్గరకు వెళ్లాలన్నా ఎంతో గొప్పగా అనిపించేది. ఎందుకంటే ఆ రోజుల్లో గ్రామాలు చాలా అందంగా ఉండేవి. చెరువు నిండా, కుంటలు నిండా నీళ్లు ఉండేవి. ఎక్కడ చూసినా చెట్ల మీద పండ్లు కనిపించేవి. గ్రామాలలో ఎక్కడికెళ్లినా గొప్ప వైభవం కనిపించేది. రానురానూ ఆ వైభవం తగ్గిపోయింది. కరువు కాటకాలు గ్రామాలను అంటుకున్నాయి. అప్పటి నుంచి గ్రామాలు వైభవాన్ని కోల్పోయాయి. మా తరువాత జనరేషన్ వాళ్లు ఎప్పుడైనా ఊరికి వెళదామంటే మేము రాము ఊరికి అంటున్నారు. ఎందుకంటే కరెంటు ఉండదు, అనేక కష్టాలు ఉంటాయి. గాలి ఆడదు అక్కడ ఎలాంటి వసతి ఉండదు రాము అని మా తరువాత జనరేషన్ వాళ్లు అన్నారు. ఇప్పటి జనరేషన్స్ సంతోషంగా ఎప్పుడు పల్లెకు పోదాం, ఎప్పుడు ఊర్లకు వెళుదాం, ఎప్పుడు గ్రామాలకు పోదాం అనే ఆరాటాన్ని కనపరుస్తున్నారు. ఎందుకంటే నేడు గ్రామాలు అందంగా మారిపోయాయి. చెరువుల నిండా, కాలువలలో, కుంటలలో నీళ్లు ఉంటున్నాయి. అదే విధంగా ఎటు చూసినా పచ్చదనం, ఎటూ చూసినా వైభవంగా అభివృద్ధి కనిపిస్తున్నది కాబట్టి గ్రామాలకు మళ్లీ వెళుదాం అనే ఆలోచన ఈనాటి

జనరేషన్స్‌కు రావడం అనేది అభివృద్ధికి తార్కాణం అని నేను గొప్పగా చెబుతున్నాను.

అనేక అంశాలు బాలరాజుగారు చెప్పారు. కరువుతో అల్లాడిపోయిన తెలంగాణకు ఒక్క చుక్క నీటిని అందించాలన్న ఆలోచన గత పాలకులకు లేకపోయినప్పటికి, 14 సంవత్సరాలు ఉద్యమాన్ని సలిపి ప్రజలను సంఘటితం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న గౌరవ ముఖ్యమంత్రిగారు తెలంగాణ ఉద్యమంలోనే ఏ ప్రాంతంలో ఎలాంటి సమస్య ఉంది ఆ సమస్యను ఏ విధంగా తీర్చగలుగుతాము, ప్రజలను సంతోషపెట్టగలుగుతాము, తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత తెలంగాణ ప్రజలకు నిజమైన ఫలాలు ఏ విధంగా అందించగలుగుతామనే ఒక దార్శనికత గల నాయకులు కాబట్టి నేడు ఇరిగేషన్ ప్రాజెక్టులకు పునరుద్ధరణ చేసి ఏవైతే ప్రాజెక్టులు చిత్తశుద్ధిలేకుండా సగంలోనే వదిలివేసి వెళ్లిపోయారో సాధ్యం కానివి కూడా సాధ్యం అని చెప్పి ఉత్తిగనే కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేసి వెళ్లిపోయారో నేడు ఆ నిర్మాణాలన్నీ పూర్తి చేసి సమగ్రంగా అన్ని ప్రాంతాలకు సాగునీరు అందించే ప్రయత్నం గౌరవ ముఖ్యమంత్రిగారు చేశారు.

అటు గోదావరి జలాలను, ఇటు కృష్ణా జలాలను అనుసంధానం చేస్తూ సంపూర్ణంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాలకు వ్యవసాయ క్షేత్రాలకు సాగునీరు అందించే విషయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు చేపడుతున్న కార్యక్రమాలు ఎంతో గొప్పవి. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన11నెలల్లో 20లక్షల ఎకరాలకు సాగునీరును అందించిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారిది. ముఖ్యంగా అంతరాష్ట్రవివాదాలు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల ప్రభుత్వాలు మాకు సహకరించడం లేదని కుంటి సాకులు చెబుతూ గతంలో తెలంగాణ రాష్ట్రానికి నీళ్లు రాకుండా అడ్డుకున్న ప్రభుత్వాలు అప్పుడుంటే నేడు అదే మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల ప్రభుత్వాలతో సామరస్యంగా అంతరాష్ట్ర వివాదాలు లేకుండా వారితో చర్చించి, సాధించుకుని తెలంగాణ రాష్ట్రంలో ఆ ప్రభుత్వాల సహకారంతో సాగునీటిని అందిస్తున్న ఘనత గౌరవ ముఖ్యమంత్రిగారిదని చెప్పక తప్పదు.

11.30 ఉ. ఈ విధంగా అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తూ, అన్ని వర్గాలలో కూడా ఒక గొప్ప ధైర్యాన్ని నింపే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తున్నది. మన బతుకులు గొప్పగా తీర్చిదిద్దుకునే అవకాశం ఉందని చెబుతూ, ప్రతి ఒక్కరిని మోటివేట్ చేస్తూ, చైతన్యాన్ని నింపుతున్నది. ఏ చరిత్ర చూసినా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకుంటే ప్రజలు పాటించేవారు. కాని తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ప్రభుత్వాలు ఏదైన నిర్ణయం తీసుకుంటే, ఆ నిర్ణయం వెనుక ప్రజలను చైతన్యవంతులను చేస్తూ, ప్రజలు కూడా ఈ ప్రభుత్వం చేసే పనిలో భాగస్వాములయ్యే విధంగా, ఇష్టంతో పనిచేసేటట్లు అనేక నిర్ణయాలు వస్తున్నాయి.

ముఖ్యంగా పల్లె ప్రగతి కార్యక్రమం గురించి ఎవరూ ఊహించలేదు. అంతకుముందు రచ్చబండ లేకపోతే జన్మభూమి అని రకరకాల కార్యక్రమాలు తీసుకొచ్చినప్పటికీ కూడా, ఈ పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రజలందరినీ ఒక వేదిక మీదికి తీసుకువచ్చి, వారి చైతన్యవంతులను చేసి, మా గ్రామ అభివృద్ధికి మేము కట్టుబడి ఉంటామని, అందరినీ కూడగట్టి, ఈరోజు పల్లెలు ప్రగతి బాట పట్టే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. స్వయంగా గ్రామాలలో ఉన్న ప్రజలే తమ గ్రామాలని రూపుదిద్దుకునే విధంగా ఈరోజు పల్లె ప్రగతి కార్యక్రమం నడుస్తోంది.

ప్రతి ఒక్కరు చెత్తను బయట పడేయకుండా తడి చెత్త, పొడి చెత్త అని ఒక అవగాహన కల్పించి, వాటిని వేరువేరుగా సేకరించే విధంగా గ్రామ పంచాయతీలకు కావలసిన ట్రాక్టర్లు గాని, తీసుకువెళ్లే వాహనాలుగాని ఇస్తూ, డంపింగ్ యార్డులో ఆ చెత్తను వేరు చేయడానికి అవసరమైన తడి చెత్తను **vermicompost**గా తయారు చేసి, వారికి కావలసిన వనరులను అక్కడే తయారు చేసుకునే విధంగా గ్రామాలను చైతన్యవంతం చేయడం జరుగుతున్నది. ఇంత గొప్పగా చేస్తున్న కార్యక్రమాలు చూసి, గౌరవనీయులు గవర్నర్ గారు ప్రశంసించడం మాకందరికీ ఆనందంగా ఉంది.

ఇంతకుముందు నేను చెప్పాను. వ్యవసాయ క్షేత్రాన్ని విడిచిపెట్టి పోయిన రైతులు మళ్లీ వ్యవసాయం చేస్తూ, బంగారు పంటలను పండిస్తున్నారు. వరి సాగు కావచ్చు, పత్తి

సాగు కావచ్చు, గతంలో చూసుకుంటే ఒకటికి నాలుగు రెట్లు ఉత్పత్తి పెరగడం వలన దేశానికే బువ్వ పెట్టే ప్రాంతంగా ఈ తెలంగాణ రైతన్నలు మారారు. మా రైతన్నలకు అండగా ఈరోజు కేసీఆర్ గారు ఉన్నారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఎక్కడ అవసరం పడితే అక్కడ అవసరానికి తగ్గట్టుగా మంచి పరిష్కారం అందించడం జరుగుతోంది. వారికి కావలసిన మైక్రో ఇరిగేషన్ గాని, డ్రిప్ ఇరిగేషన్ గాని సబ్సిడీల మీద రైతన్నలకు అందిస్తూ, అలాగే వారికి కావలసిన గోదాముల నిర్మాణాలను చేయించడంతోపాటు వారికి ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతోంది. 5 వేల ఎకరాలకు ఒక Agriculture Extension Officerని నియమించడంతోపాటు పండించిన పంట నష్టపోకుండా మద్దతు ధర ప్రకటిస్తూ, ఎప్పటికప్పుడు రైతులకు ఒక ధైర్యాన్ని ఇస్తూ, పల్లె ప్రగతికి బాటను వేసిన ముఖ్యమంత్రి ఈ దేశంలో ఒక కేసీఆర్ గారు మాత్రమేనని చెప్పక తప్పదు. వారు చర్చించుకోవాలన్నా, అనుమానాలు తీర్చుకోవాలన్నా ఈరోజు ప్రతి 5 వేల ఎకరాలకు ఒక రైతు వేదికను నిర్మించి, ఆ రైతు వేదిక ద్వారా రైతులకు ఎప్పటికప్పుడు వ్యవసాయం పట్ల అవగాహన కల్పించడం జరుగుతోంది. కొత్త అవసరాలు ఉన్నా ఆ అవసరాలను తీర్చడానికి ఈ రైతు వేదికల ద్వారా రైతులను ఆదుకోవడానికి చేస్తున్న ఒక గొప్ప ప్రయత్నమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

గౌరవ ముఖ్యమంత్రి గారు అట్టడుగు నుంచి వచ్చిన వారు. సింగిల్ విండో ఛైర్మన్‌గా తన ప్రస్థానాన్ని మొదలుపెట్టి, కేంద్ర ప్రభుత్వంలో కేబినెట్ హోదా ఉండి కూడా అలాంటి స్థాయిని వదులుకొని తెలంగాణ రాష్ట్రసాధనే లక్ష్యంగా పని చేస్తున్న సందర్భంలో ఎవరికీ ఏ అవసరముంది, పేదవారు, మధ్య తరగతి వారు ఏమి కోరుకుంటున్నారు, తెలంగాణ రాష్ట్రం రాగానే వారికి ఎలాంటి ఉపశమనం కలిగిస్తే ఆ ప్రజలు సంతోషంగా ఉంటారు, తెచ్చుకున్న తెలంగాణను బంగారుమయం చేయాలంటే ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలు తీసుకువస్తే తెలంగాణ ప్రజలు సంతోషంగా ఉంటారు అనే విషయాల గురించి నిరంతరం ఆలోచించేవారు. తెచ్చుకున్న తెలంగాణ నవ్వులపాలు కాకుండా, సగర్వంగా తల ఎత్తుకొని బతికే విధంగా ఒక గొప్ప సంకల్పంతో వారు చేస్తున్న పాలన ఈరోజు గవర్నర్ గారి ప్రసంగానికి అద్దం పట్టినట్లుగా ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఒక ఇంట్లో అన్నగా, ఒక ఇంటికి మేనమామగా, ఒక ఇంట్లో తోబుట్టువులా అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి, ఈ రాష్ట్రఅభివృద్ధి కోసం వారు చేస్తున్న కృషిని మనందరం సగర్వంగా ఆస్వాదిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

నూతనంగా పరిపాలనను క్షేత్ర స్థాయికి తీసుకువెళ్లడానికి గిరిజన తండాలు, ఆదివాసి తండాలను కొత్త గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి, పరిపాలన సౌలభ్యం అందించడానికి అనేక ప్రయత్నాలు చేయడం జరిగింది. కొత్తగా మండలాలు, రెవిన్యూ డివిజన్లు, జిల్లాలను ఏర్పాటు చేసి ప్రజలకు పాలన దగ్గరగా వెళ్లడానికి వారు చేసిన ప్రయత్నం నిజంగా ఈరోజు మన కళ్ల ముందు కనిపిస్తోంది. గత ఆర్థిక సంవత్సరం మొత్తం కోవిడ్ ప్రభావం వలన ఆదాయం తగ్గిపోయినప్పటికీ కూడా ఎక్కడా వెనుకడుగు వేయకుండా గ్రామాలు అభివృద్ధి చెందే విధంగా కృషిచేయడం జరిగింది. ఎందుకంటే గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందనే ఒక నానుడిని నమ్మిన వ్యక్తిగా గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రతి నెలా గ్రామ పంచాయతీలకు రూ.308 కోట్లు వారి ఖాతాలలో నేరుగా జమ చేయిస్తున్నారంటే వారి యొక్క సంకల్పం ఎంత గట్టిది? వారి యొక్క దార్శనికత ఎంత గొప్పదనేది ఈ సందర్భంగా మనకు అర్థమవుతుంది.

గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రజలను చైతన్యం చేయడమే కాకుండా సర్పంచులకు కూడా బాధ్యతలను పెంచి, పల్లెసీమలే పట్టుకొమ్మలు అనేట్లుగా ఈరోజు వారికి కావలసిన ప్రతి అవసరాన్ని గుర్తించడం జరుగుతున్నది. వారిని అన్ని విధాల మోటివేట్ చేస్తూ, వారికి కావలసిన నిధులు అందిస్తున్నారు. వారిలో చైతన్యాన్ని తీసుకొని వచ్చి ప్రతి ఒక్కరూ కూడా మొక్కలు నాటే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. తడి, పొడి చెత్తను వేరు చేసే విధానాన్ని పల్లెలకు అలవాటు చేసి, గ్రామాలలో పరిశుభ్రతను పెంపొందించడం జరిగింది. ముఖ్యంగా ఒక్కో గ్రామాన్ని చూస్తే ఒక పచ్చలహారం

అలంకరించుకున్నట్లుగా అనిపిస్తుంది. ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో గ్రామాలు అంత గొప్పగా అభివృద్ధి చెందుతున్నాయి.

కాటికి వెళ్లేటప్పుడు కూడా మనిషిసంతోషంగా వెళ్లాలనే ఉద్దేశంతో వైకుంఠధామాలు ఏర్పాటు చేయడమే కాకుండా, ఆ వైకుంఠధామాలకు వెళ్లడానికి కావలసిన వాహనాలను కూడా ఏర్పాటు చేస్తున్న ఘనత ఈరోజు ముఖ్యమంత్రి గారికి దక్కుతుంది. పుట్టినప్పుడు ఎంత గొప్పగా ఫీలవుతామో, గిట్టినప్పుడు కూడా అంతే గొప్పగా సాగదోలాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి గారు అనేక కార్యక్రమాలు తీసుకురావడం జరిగింది.

పట్టణ ప్రాంతాలను కూడా అభివృద్ధి చేసేందుకు 6 ఉన్న కార్పోరేషన్‌లను 13 కార్పోరేషన్‌లుగా చేయడం, అలాగే 52 ఉన్న మున్సిపాలిటీలను 129 మున్సిపాలిటీలుగా ఏర్పాటు చేయడం జరిగింది. పట్టణ ప్రాంతాలు అభివృద్ధి చెందడానికి వారికి విధులతోపాటు నిధులు కూడా మంజూరు చేయడం జరిగింది. ఎందుకంటే ఇంత గడ్డుకాలంలో ఆర్థికంగా ఆదాయం తగ్గినప్పటికీ కూడా మున్సిపాలిటీలకు రూ.148 కోట్లు ప్రతి నెల వారి ఖాతాలలో నేరుగా జమ చేసే విధంగా చేయడం జరిగింది. నిజంగా ఈరోజు నేను తెలంగాణ ప్రాంతంలో ఉన్నందుకు గర్విస్తున్నాను. గ్రామీణ అభివృద్ధే ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని గౌరవ ముఖ్యమంత్రి గారు గట్టిగా నమ్మారు కాబట్టే ఈరోజు గ్రామాలలో ఉన్న కుల వృత్తుల వారికి మంచి ప్రోత్సాహకాలను అందించడం జరుగుతోంది. ఏ వృత్తిలో ఉంటే ఆ వృత్తిలో ఉన్న వారికి అనుకూలమైన పథకాలను తీసుకొస్తూ, వారికి ఆర్థికంగా వెసులుబాటు కల్పిస్తూ మన ముఖ్యమంత్రి గారు గ్రామీణాభివృద్ధికి దోహదపడుతున్నారు. గవర్నర్ గారి ప్రసంగంలో ఈ విషయాలన్నీ కూడా ఊటంకించారు.

గొర్రెల పెంపకందారులకు సబ్సిడీ మీద గొర్రెలను ఇప్పించడం, మత్స్యకారులు చేపలు పట్టుకోవడానికి కావలసిన వలలు గాని ఇతరత్రా పనిముట్లు గాని ఇవ్వడం జరుగుతోంది. వాటిని మార్కెట్ చేసుకోవాలంటే కావలసిన మోపెడ్స్ గాని, డిసిఎంలు గాని, ఆటో ట్రాలీలు గాని వారికి సబ్సిడీల మీద అందించడం జరుగుతోంది. అలాగే పాడి రైతులకు పాడి గేదెలను సబ్సిడీ మీద ఇప్పించడం, పాడి పరిశ్రమలో ఉన్న రైతాంగానికి పాల ధరపైన ఇన్సెంటీవ్ ఇప్పించడం జరుగుతోంది. ఈ విధంగా అన్ని వృత్తుల వారిని గొప్పగా మన ముఖ్యమంత్రి గారు ఆదుకుంటున్నారు.

గ్రామీణ అభివృద్ధే ఈ దేశం అభివృద్ధి చెందడానికి ఆస్కారమనే ఆలోచనతో ఇంటి వద్ద ఉన్న వారికి కూడా కోళ్లు పెంచుకుంటామంటే వారికి పెరటి కోళ్లు కూడా ఇవ్వడం జరుగుతోంది. పౌల్ట్రీ ఫారమ్స్‌కి కావలసిన సబ్సిడీలను ఇవ్వడం జరుగుతోంది. ఒకప్పుడు ఊర్లోకి అల్లుడు వచ్చాడంటే గొప్ప సంబరం ఉండేది. ఇంటికి అల్లుడు వచ్చినా, బావమరిది వచ్చినా, వియ్యంకుడు వచ్చినా గొప్ప సంబరంగా ఒక పండుగలాగా చేసే వారు. కాని రాను రాను కరువుతో అల్లాడి పోయిన ప్రాంతం, ఇంటికి చుట్టం వచ్చాడంటే మొఖం చాటేసే పరిస్థితి ఉండేది.

11.40 ఉ. తెలంగాణ రాష్ట్రం అవతరించిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకువచ్చిన గ్రామీణాభివృద్ధి విషయంలో వారు తీసుకున్న నిర్ణయాలు, ఈరోజు ఏ చుట్టం వచ్చినా పండుగలా జరుపుకునే సందర్భం ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో ఆవిష్కృతమైనదని చెప్పక తప్పదు. పూర్వ వైభవం పల్లెల్లో కనబడుతోంది. ముఖ్యంగా నేత కార్మికుల విషయానికి వస్తే గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక మంచి మాట అన్నారు. దయచేసి వారిని నేత కార్మికులు అనకండి, నేత కళాకారులు అనండి, ఎందుకంటే ఈ దేశంలో మన రాష్ట్రంలో ఒక చీరను నేసి అగ్గిపెట్టేలో పెట్టెంత గొప్ప కళ మన కళాకారులకు ఉన్నది కాబట్టి, వారిని నేత కళాకారులు అనండని చెప్పి గొప్పగా వారికి ఒక గౌరవాన్ని ఇవ్వడమే కాకుండా వారు నేస్తున్న వస్త్రానికి కావాల్సిన ఇన్‌పుట్స్ అన్నింటిని కూడా సబ్సిడిలు అందించి, త్రిఫ్ట్ పథకాన్ని తీసుకువచ్చి ఆర్థికంగా వారిని ఆదుకుని, నేత కళాకారులను గొప్పగా గౌరవించుకున్న రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం అని చెప్పక తప్పదు. అదేవిధంగా దళిత, గిరిజన అభివృద్ధికోసం Special Development Act తీసుకువచ్చి, దాని ద్వారా ఎస్సీ, ఎస్టీల కోసం అనేక కార్యక్రమాలు తీసుకుంటు, తు.చ తప్పకుండా జనాభా నిష్పత్తిలోనే వారికి కావాల్సిన నిధులు ఎప్పటికప్పుడు సమకూర్చడం, ఆ నిధుల ద్వారా దళిత సంక్షేమానికి అభివృద్ధి చేస్తున్న విషయాన్ని

గవర్నర్‌గారు తన ప్రసంగంలో తెలియజేశారు. వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మన దేశ భవిష్యత్తు విద్యార్థులపై ఆధారపడి ఉంది, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించినప్పుడే మన దేశ అభివృద్ధి, మన రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందనే ఒక గొప్ప ఆలోచనతో గురుకుల పాఠశాలలను తీసుకువచ్చి, ముఖ్యంగా వెనుకబడిన తరగతులను ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు, బిసిలకు ప్రత్యేకమైన రెసిడెన్షియల్ స్కూల్స్ తీసుకురావడమే కాకుండా, బాలికలకు ప్రత్యేకంగా రెసిడెన్షియల్ స్కూల్స్ తీసుకు రావడం జరిగింది. ప్రస్తుతం మనం తెలంగాణ రాష్ట్రంలో 619 రెసిడెన్షియల్ స్కూల్ ఉన్నాయంటే పిల్లల పట్ల వారికి ఉన్న బాధ్యత వారు మంచి అభ్యున్నతి పొందే విధంగా, ఈరోజు గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయం దీనికి తార్కాణం.

అదేవిధంగా 53 డిగ్రీ కళాశాలలు పేదింటి పిల్లలకి బడుగు, బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి ఈ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు దోహదపడుతున్నాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అలాగే విద్యార్థులకు సంపూర్ణమైన, పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన భోజనాన్ని అందించడమే కాకుండా వారికి కావాల్సిన స్టడి మేటిరియల్, యూనిఫామ్స్ ఇలా ప్రతి అవసరాన్ని రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా ఒక తండ్రిలాగా బాధ్యత తీసుకుని పిల్లల అభ్యున్నతి కోసం దోహద పడుతున్నారని చెప్పక తప్పదు. రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చదువుతున్న పిల్లలు, కళాశాలలో చదువుతున్న విద్యార్థులు Competitive Examsలో attend చేస్తే మొదటి స్థానంలో మన గురుకుల పాఠశాల విద్యార్థులే. ట్యాలెంట్ టెస్టుల్లో మంచి ప్రతిభ చూపుతున్నది మన గురుకుల పాఠశాల విద్యార్థులు. అదేవిధంగా ఇంటర్నేషనల్ ఆటల పోటీల్లో గొప్పగా విశేషంగా రాణిస్తున్నవారు మన గురుకుల పాఠశాల విద్యార్థులే. ఈ విషయాన్ని గవర్నరుగారు ఈ విషయాన్ని ఉటంకిస్తూ కితాబునిచ్చారు వారికి ఈ సందర్భంగా నేను ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

కొత్తగా మున్సిపల్ చట్టాన్ని, రెవెన్యూ చట్టాన్ని, పంచాయతీ చట్టాన్ని తీసుకువచ్చి ప్రజలకు మంచి సౌకర్యాన్ని అందిస్తు పాలన కొత్తపుంతలు తొక్కే విధంగా ప్రజలకు మరింత చేరువ అయ్యే విధంగా అవినీతిని అరికడుతు రెవెన్యూ చట్టంతో కేసీఆర్ గారి పాలన అత్యంత పారదర్శకంగా కొనసాగుతుందని గవర్నర్‌గారు అభినందించారు. అదేవిధంగా డిజిటల్ పాస్‌బుక్కులు ఇస్తూ, ఎటువంటి ట్యాంపరింగ్‌కు అవకాశం లేకుండా, భూ యజమానికి భయం లేకుండా అభయాన్ని అందిస్తూ ఈరోజు డిజిటల్ పాస్‌బుక్కులు ఇవ్వడమే కాకుండా ధరణి పోర్టల్‌ను తీసుకువచ్చి, ప్రపంచంలో ఎక్కడ ఉన్నాసరే తమ భూమి వివరాలు చూసుకునేవిధంగా, ధరణి పోర్టల్ ద్వారా చూసుకునే అవకాశం ఈ ప్రభుత్వం కల్పించింది. ఎవరైనా భూమి కొనాలన్నా, అమ్మాలన్నా ఎటువంటి అవినీతి లేకుండా కొనుగోలుదారుడు గానీ అమ్మకందారుడు గానీ 15 నిమిషాలు ముందుగా అపాయింట్‌మెంట్ స్లాట్ బుక్ చేసుకుని, సమయానికి వెళ్లి 15 నిమిషాల్లో కార్యక్రమాన్ని పూర్తి చేసుకుని, ఎటువంటి లంచాలు ఇవ్వకుండా అమ్మకం, కొనుగోలులు జరిగే విధంగా, మ్యూటేషన్‌కు తక్షణమే జరిగే విధంగా మంచి చట్టాన్ని తీసుకురావడం వల్ల చాలా గొప్ప ధైర్యం ప్రజల్లో వచ్చిందని చెప్పక తప్పదు.

గతంలో గ్రామ పంచాయతీల్లో చాలా ఇబ్బందులు ఉండేది. ప్రభుత్వ భూములు ఎక్కడున్నాయి, వక్ఫ్ భూములు ఎక్కడున్నాయి, దేవాదాయశాఖకు సంబంధించిన భూములు ఎక్కడున్నాయి, అసలు గ్రామ పంచాయతీ సరిహద్దుల స్పష్టత లేకుండా ఉంది. ఈరోజు ధరణి పోర్టల్ ద్వారా గ్రామ పంచాయతీలకు శాశ్వత పరిష్కారం చూపించినట్లుగా భావిస్తున్నాం. అదేవిధంగా ప్రజలకు వైద్యం అందించే విషయంలో ఏమాత్రం తెలంగాణ ప్రభుత్వం తలొగ్గలేదనే విషయాన్ని మన గవర్నరు గారే వారి ప్రసంగంలో తెలియజేశారు. స్వయంగా వారు వైద్యులు కాబట్టి, మనం వైద్య రంగంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వారు మనస్ఫూర్తిగా అభినందించారని నేను భావిస్తున్నాను. ఆక్సిజన్ బెడ్స్‌ను అత్యధికంగా పెంచడం, చిన్న హాస్పిటల్‌లకు కూడా ఎక్కువ బెడ్స్ ఇచ్చి, కావాల్సిన సౌకర్యాలు ఇవ్వడం,

వెంటిలేటర్ బెడ్స్‌ను పెంచడం, డయాలసిస్ కేంద్రాలను పెంచడం, ఐసియుల యూనిట్స్ సంఖ్యను పెంచడం, Sick & New Born Babies కేంద్రాలను స్థాపించడం, Blood Bank Centres ను పెంచడం జరిగింది. అదేవిధంగా మూడు ప్రాంతాల్లో కిడ్నీ మార్పిడి కేంద్రాలను నిర్వహించడం, రెండు ప్రాంతాల్లో కాలేయ మార్పిడి కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే గుండె మార్పిడి కేంద్రాలను రెండు చోట్ల తెలంగాణ ప్రాంతంలో నిర్వహించడం పట్ల గవర్నర్‌గారి ప్రసంగ సమయంలో వారి ముఖంలో గొప్ప ఆనందం కలిగినట్లు అనిపించింది. 22 వైరాలజీ ల్యాబ్‌లను ఏర్పాటు చెయడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వం కొత్తగా డయాగ్నోస్టిక్స్ కేంద్రాలను 25 ఏర్పాటు చేసింది.

తెలంగాణ రాష్ట్రం ముఖ్యంగా అభివృద్ధి చెందాలంటే ఉపాధి అవకాశాలు కూడా పెంచుకోవాల్సిన అవసరం ఉంది. యువతకు ఉపాధి అవకాశాలు పెంచాలంటే పరిశ్రమలను ఆహ్వానించాల్సిన అవసరం ఉంది. అదే విధంగా పరిశ్రమలతోపాటు సర్వీసులను పెంచాల్సిన అవసరం ఉంది. ఐటీ పరిశ్రమలను కూడా తీసుకురావాల్సిన అవసరం ఉంది. గౌరవ మంత్రివర్యులు కేసిఆర్‌గారు అకుంఠిత దీక్షతో తెలంగాణ రాష్ట్రానికి పరిశ్రమలు సాధించే విషయంలో సర్వీసెస్ పెంపొందించే విషయంలో ఐటీ పరిశ్రమలు, ఇతర పరిశ్రమలు ఈ ప్రాంతానికి రావడానికి ఉత్సాహం చూపిస్తున్న విషయాన్ని మనం చూస్తున్నాము. తెలంగాణ రాష్ట్రంలో సమతుష్ణ వాతావరణం ఉంటుంది కాబట్టి, లా అండ్ ఆర్డర్ కంట్రోల్‌లో ఉంటుంది కాబట్టి, హైదరాబాద్‌కు, తెలంగాణకు వచ్చే విధంగా అనేక నిర్ణయాలను తీసుకుని వారికి కావాల్సిన టీయస్‌ఐపాస్ లాంటి ఒక గొప్ప నిర్ణయాన్ని సింగిల్ విండో సిస్టమ్ ద్వారా అన్నీ అనుమతులు కూడా ఒకే ఒక దరఖాస్తుతో ఇచ్చే విధంగా అనేక పరిశ్రమలను ఆకర్షించే విధంగా ఒక గొప్ప నిర్ణయం తీసుకోవడం వల్ల, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయని ఈ సందర్భంగా భావిస్తున్నాను.

11.50 ఉ. అదే విధంగా ఈ హైదరాబాదు నగరాన్ని విశ్వ నగరంగా తీరిదిద్దే విషయంలో మన ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను, మన ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను గౌరవనీయులు మన గవర్నర్ గారు వారి ప్రసంగంలో తెలియజేశారు. ముఖ్యంగా చాలా గొప్పగా చెప్పుకునే విషయం ఈ రాష్ట్రం మత సామరస్యం గొప్పగా పాటిస్తున్నది. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎలాంటి లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్స్ లేకుండా మత సామరస్యంతో ఈ రాష్ట్రం వెలుగొందుతోందని వారి ప్రసంగంలో చెప్పారు. ఇదొక గొప్ప విషయంగా భావిస్తున్నాను. ఎందుకంటే ఈ రాష్ట్రానిది గంగ – జమున తెహజీబ్. ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా ఆదరిస్తున్నది. ఏ ప్రాంతం, ఏ భాషవారయినా సరే, వారందరికీ సమాన న్యాయం అందిస్తున్నది. తెలంగాణ రాష్ట్రంలో మత సామరస్యాన్ని, శాంతియుత సహజీవనాన్ని కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మరొకసారి వారి ప్రసంగంలో స్పష్టం చేశారని గర్వంగా చెబుతున్నాను. నాడు తెలంగాణ ప్రాంతం ఆకలి చావులు, ఆత్మహత్యలతో జీవకళ కోల్పోయి ఉంటే, నేడు ప్రజలందరిలో భద్రతాభావం ఏర్పడి ఒక కొత్త విశ్వాసం కనిపిస్తోందని వారి ప్రసంగంలో తెలియజేశారు.

దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే ఉన్నాయని వారి ప్రసంగంలో మనకు గుర్తు చేశారు. ముఖ్యంగా రైతు బంధు అంటే పంట సహాయం, రైతు బీమా, నీటి ఎద్దడి లేకుండా రైతాంగానికి కావలసిన నీటి వసతులు, అదే విధంగా రైతు బంధు సమితులు, 24 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్తు సరఫరా, అదే విధంగా మార్కెట్ కమిటీలలో మహిళలకు రిజర్వేషన్ కల్పించడమనేది ఒక గొప్ప విషయమని వారి ప్రసంగంలో పేర్కొన్నారు. అది మనకు తెలిసిన విషయమే. వారి ప్రసంగంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఒంటరి మహిళలకు పెన్షన్, బీడీ కార్మికులకు పెన్షన్, బోదకాలు బాధితులకు పెన్షన్, ఇమామ్, మౌజమ్‌లకు భృతి, జర్నలిస్టులకు, హోంగార్డులు, భవన నిర్మాణ కార్మికులకు, డ్రైవర్లకు ప్రమాద బీమా కల్పించడం గొప్ప విషయమని, దేశంలో ఎక్కడా లేని విషయాలివి అని వారి ప్రసంగంలో ఈ ప్రభుత్వాన్ని మెచ్చుకుంటూ, మన ప్రభుత్వం గొప్పగా ముందుకు సాగుతోందని వారు తెలియజేయడం జరిగింది. ముఖ్యంగా ఈరోజు దేశంలో విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం పెట్టిన ఏకైక రాష్ట్రం, ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని వారు ప్రశంసించడం జరిగింది. అదే విధంగా

పశువుల కోసం సంచార పశువైద్యశాలలు, ఆసుపత్రులలో పరవపద వాహనాలు ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే అందుబాటులో ఉన్నాయని, కంటి వెలుగు పథకాన్ని అమలు చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, ఆటోలకు, వ్యవసాయ ట్రాక్టర్లకు రవాణా పన్ను రద్దు చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, సెక్యూరిటీ వింగ్ పోలీసులకు రిస్క్ అలవెన్స్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, అదే విధంగా గుడుంబా నిర్మూలన, పేకాట క్లబ్బుల మూసివేత విషయంలో తెలంగాణ రాష్ట్రం కఠినంగా వ్యవహరించి, ఇలాంటి దుష్ట శక్తులను అరికట్టిందని వారు ప్రశంసించినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

చివరిగా ఒక విజ్ఞప్తి. గవర్నర్ గారు మెచ్చుకున్నారు, మన పాలన బాగుందని అన్నారు. కానీ మన పాలనకు తగినట్లుగా ఈ రాష్ట్ర హక్కులను, ఈ రాష్ట్ర వాటా ధనాన్ని ఎప్పటికప్పుడు పోరాటం చేసి తెచ్చుకోవలసిన బాధ్యత మన మీద ఉందని భావిస్తున్నాను. మా ముఖ్యమంత్రి కేసీఆర్ గారి వెంట ఆప్ ఆగే బడియే సాబ్, హమ్ ఆప్‌కే సాథ్ అని చెప్పి ఈ వేదిక ద్వారా ప్రజల మనోభావాలను తెలియజేస్తూ, అవసరమైతే దేశ రాజకీయాలలో కీలక పాత్ర పోషించి, ఏవిధంగానైతే ఈ రాష్ట్ర ప్రజల మన్నలను పొందారో అదే విధంగా దేశం బాగుపడాలంటే, దేశ ప్రజలు బాగుపడాలంటే మీ భాగస్వామ్యం అవసరమని ఈ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తున్నాను. తప్పకుండా దేశ రాజకీయాలలో కూడా వారు కీలక పాత్ర పోషించి ఈ రాష్ట్రానికి రావలసిన హక్కును, వాటా ధనాన్ని తీసుకొచ్చి ఈ రాష్ట్ర అభ్యున్నతికి పని చేయడమే కాకుండా దేశ రాజకీయాలలో మీ అవసరం ఉందని ఇతర రాష్ట్రాల వాళ్లు భావిస్తున్నారు కాబట్టి వారి ఆలోచనకు తగినట్లుగా మీరు ముందుకు సాగాలని, మీ వెంట ఈ రాష్ట్రం ఉంటుందని, ఈ రాష్ట్ర ప్రజలు మీ వెంట ఉంటారని ఈ సందర్భంగా తెలియజేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

JANAB SYED AHMED PASHA QUADRI, YAKUTPURA (CONSTITUENCY) (جناب سید احمد پاشاہ قادری) : اسمبلی کا یہ بجٹ اجلاس ایک ایسے وقت ہورہا ہے جبکہ ریاست میں کوروناوائرس وباء کی دوسری لہر زور پکڑتی جارہی ہے۔ گزشتہ سال اِسی وباء کے آغاز کے بعد اس کے تدارک کے لئے حکومت نے کامیاب اقدامات کئے تھے جس کے نتیجہ میں کیسیس کی تعداد میں کمی ہوئی تھی لیکن گزشتہ ایک ہفتہ سے جو خبریں آرہی ہیں وہ تشویشناک ہیں۔ پڑوسی ریاستوں کیرالا' مہاراشٹرا' کرناٹک میں تازہ کیسیس میں اضافہ ہوا ہے، اِس کے تناظر میں ریاستی حکومت کو چاہئے کہ ویکسی نیشن مہم میں تیزی پیدا کرے اور دوسری لہر کے روک تھام کے لئے اقدامات کرے۔ عوامی اجتماعات مشروط ہونے چاہئیں۔ کچھ حد تک تحدیدات 'اُن پر نظر رکھنے کی ضرورت ہے۔ بین الریاستی آمد و رفت کے لئے بھی احتیاطی اقدامات ناگزیر ہیں۔ عوام میں شعور بیداری کے لئے رضا کارانہ تنظیموں سے تعاون طلب کیا جائے۔ دوبارہ ماسک کے استعمال اور سینی ٹائزر کے استعمال پر زور دیا جائے۔

لاک ڈاؤن کے دوران کئی تنظیمیں' ادارے عوام میں کافی کام کئے، رضا کارانہ طور پر، خصوصاً کُل ہند مجلسِ اتحادالمسلمین کی جانب سے کئی محاذوں پر عوام کی مدد کی گئی۔ ہمارے فلور لیڈر حبیبِ ملت اکبرالدین اویسی صاحب نے کروڑوں روپے کے راشن کٹس تقسیم کئے۔ بالحاظ مذہب وملت رقمی امداد بھی تقسیم کی گئی، کٹس تقسیم کئے گئے۔ موجودہ حالات میں ایک اور لاک ڈاؤن نافذ نہیں کیا جاسکتا' اس لئے عوام کو بھی احتیاط سے کام لینے کی ضرورت ہے۔ دوسری جانب حکومت کی ذمہ داری ہے کہ وہ سرکاری دواخانوں میں آکسیجن کی

سہولت کے ساتھ بیڈس کو تیار رکھیں' آئی سی یو وارڈس اور وینٹی لیٹرس کی خدانخواستہ ضرورت پڑے تو' اس کے لئے حکومت کو پہلے کی طرح تیار رہنا چاہئے

-

شہرِ حیدرآباد میں جہاں لوگ لاک ڈاؤن اور کووِیڈ کی اس وباء سے پریشان تھے وہیں سیلاب نے بھی عام زندگی کو متاثر کیا۔ مجلس کے مطالبہ پر سیلاب سے متاثرین میں فی خاندان 10 ہزار روپئے تقسیم کئے گئے۔ جن کے مکانات کو مکمل یا جزوی طور پر نقصان ہوا ہے اُن لوگوں کو 50 ہزار تا ایک لاکھ روپے دینے کا وعدہ کیا۔ جی ایچ ایم سی الیکشن' اس کے بعد ایم ایل سی الیکشن کی وجہ سے یہ رقم کی فراہمی میں رُکاوٹ ہوئی لیکن اب الیکشنس ہو چکے ہیں حکومت ان افراد کو فوری رقمی امداد کے ذریعہ مدد کرے۔ پُرانے شہر میں پلے چیرو اور گُرم چیرو تالابوں کے پشتے ٹوٹنے سے الجبیل کالونی' بابا نگر' نصیب نگر' سادات نگر علاقوں کے لوگ کافی پریشان ہوئے۔ اسی طرح کاروان میں ندیم کالونی' وراثت نگر میں بھی لوگوں کو کافی مشکلات کا سامنا کرنا پڑا۔ ملک پیٹ میں چادر گھاٹ، موسیٰ رام باغ، یاقوت پورہ، یثرب نگر، مدینہ نگر، رحمت نگر اس کے اطراف کے علاقوں کے مکینوں کو کافی نقصانات کا سامنا کرنا پڑا۔ ان علاقوں میں جو مسائل پیش آئے اس کے تدارک کے لئے آئندہ مانسون سے پہلے مؤثر انتظامات کرنا بے حد ضروری ہے، کیونکہ اتنے بڑے پیمانہ پر جو تباہی ہوئی ہے اُس تباہی کو دوبارہ رونما ہونے نہ دیا جائے' اس کے لئے اقدامات کی ضرورت ہے۔ مجلس کے فلور لیڈر اکبر الدین اویسی صاحب نے مُرکی نالہ کے لئے جو تجاویز پیش کیئے تھے اس پر تیزی سے عمل کیا جائے۔ میں ایوان کو یہ بھی بتادینا چاہتا ہوں کہ سیلاب کے دوران مجلس اتحاد المسلمین بالخصوص اکبر الدین اویسی صاحب نے پُرانے شہر کی کروڑہا روپئے امداد کے ذریعہ راشن کٹس کے علاوہ 33 اشیاء پر مشتمل ایک کٹس کی تقسیم عمل میں لائی اُن میں ملبوسات، برتن ودیگر ضروریاتِ زندگی کے سامان تھے، اس کے علاوہ 50,000 روپے ایک ایک میں تقسیم کیئے گئے۔

میں حکومت کے علم میں یہ بات بھی لانا چاہتا ہوں کہ حکومتی سطح پر غربت کے نیچے زندگی گزارنے والے خاندانوں کو فوڈ سکیوریٹی کی فراہمی کا وعدہ کیا تھا لیکن 3 سال کا عرصہ گزر چکا اب تک یہ فوڈ سکیوریٹی کارڈ فراہم نہیں کئے گئے۔

تلنگانہ کی تشکیل کے بعد بلا وقفہ برقی سربراہی کو یقینی بنانے کے اقدامات کئے گئے۔ یقیناً یہ اقدامات لائق ستائش ہیں لیکن یہ اقدامات اُن علاقوں کو چھوڑ کر رنگا ریڈی، حیدرآباد جنوب کے علاقوں میں جہاں برقی کی سربراہی آج بھی متاثر ہے یہاں اضلاع کا تصور پیش کیا جارہا ہے، حیدرآباد میں مسلسل برقی شٹ ڈاؤن ہوتی ہے اور روزانہ اس کا خمیازہ عوام کو بھگتنا پڑتا ہے، اِس پر بھی حکومت کو توجہ دینے کی ضرورت ہے' کیونکہ اب رمضان المبارک بھی قریب آرہے ہیں' ایسی صورت میں بلا وقفہ برقی کی سربراہی کو بلا وقفہ یقینی بنانے کے لئے اقدامات کئے جائیں۔

میں چیف منسٹر صاحب کے علم میں یہ بات لانا چاہتا ہوں کہ ہمارے فلور لیڈر اکبر اویسی صاحب نے ایوان میں اعلان کیا تھا کہ جن افراد کی جائیدادیں نوٹرائزڈ دستاویزات پر ہیں ان کو رجسٹرڈ متصور کیا جائے گا لیکن نئے ریونیو ایکٹ کے منظور ہونے کے بعد نوٹرائزڈ دستاویز رکھنے والوں کی رجسٹری نہیں کی جارہی ہے اور نہ ہی نوٹرائزڈ دستاویزات کے حامل مالکین جائیداد کی پراپرٹی کا اسسمنٹ کیا جارہا ہے۔ یہ ہزاروں خاندانوں کا مسئلہ ہے۔ اس مسئلہ کی فوری یکسوئی کی جائے۔ اس سلسلہ میں حکومت عوامی

اسی طرح آر ٹی ایف اور ایم ٹی ایف اسکالرشپس بھی وقت پر جاری نہیں کی جارہی ہے۔ ہزاروں درخواستیں زیرِ التواء ہیں جس سے طلبہ پریشان ہیں اور خانگی تعلیمی ادارے فیسوں کی عدم وصولی سے اپنے اسٹاف کو تنخواہیں نہیں دے رہے ہیں۔ زیرِ التواء اسکالرشپس درخواستوں کی یکسوئی کی جائے۔

حکومت نے اقلیتی اقامتی اسکولس کا جال بچھایا ہے لیکن کئی اسکولوں کی عمارتوں کے مالکین کو 9 مہینہ سے کرایہ ادا نہیں کیا جارہا ہے، جس کی وجہ سے اسکولوں کو چلانے کے لئے عہدیداروں کو دُشواریوں کا سامنا کرنا پڑرہا ہے۔ اسکولوں کا تحفظ کیا جائے اور کامیابی سے یہ اسکولوں کو چلایا جائے۔

ریاست میں اوقافی جائیدادوں کے تحفظ کے لئے اقدامات درکار ہیں۔ حکومت کو چاہئے کہ اِس خصوص میں اوقافی جائیدادوں و املاک کا تحفظ کرے۔ عدالتوں میں وقف کے سینکڑوں مقدمات عدم پیروی کی وجہ سے لیت ولال میں پڑے ہیں اور اِس کی وجہ سے جائیدادیں تباہ ہورہی ہیں اِس کو منشائے وقف کے مطابق زیرِ استعمال لانے کے لئے اقدامات کئے جائیں۔ اوقافی جائیدادوں کا تحفظ حکومت کی ذمہ داری ہے۔

محکمہ اقلیتی بہبود میں کئی جائیدادیں خالی ہیں۔ حکومت نے پُر کرنے کا وعدہ کیا لیکن اس پر اب تک بھی عمل نہیں کیا گیا۔ تمام سرکاری ملازمین کے لئے پے ریویژن کمیشن کے سفارشات کو نافذ کیا جائے۔ محکمہ اقلیتی بہبود کو بھی اس میں شامل کیا جائے۔

حکومت نے اقلیتی طلبہ کے لئے اسٹیٹ مائنارٹی اسٹیڈی سرکل کے آغاز کا اعلان کیا تھا۔ تلنگانہ کے سابق 10 اضلاع کے ہیڈ کوارٹرس میں نمائندوں کا ایک اجلاس بھی طلب کرے تو بہتر ہوگا۔

حکومت نے بیروزگار نوجوانوں کو وظیفہ دینے کا اعلان کیا۔ لاک ڈاؤن کی وجہ سے ہزاروں ٹیچرس بیروزگار ہوگئے ہیں۔ حکومت انہیں بھی وظائف ایصال کرے۔ انسانی بنیادوں پر خانگی اسکولوں کے ٹیچرس کو ایسی رعایت دے کہ اسکولس دوبارہ کھلنے تک ان ٹیچرس کی مدد کرنا حکومت کا اہم ترین فریضہ ہے۔ ریاست میں 11,700 خانگی اسکولس ہیں۔ لاکھوں ٹیچرس بیروزگار ہوئے ہیں، اگر کوویڈ کے کیسیس میں اضافہ ہوتا ہے تو حکومت کو چاہئے کہ وہ پرائمری اور اپر پرائمری اسکولس کو بند کرے اور جاریہ تعلیمی سال طلبہ کو نصاب کی تکمیل کے بغیر پروموٹ کیا جائے۔

حکومت نیا سکریٹریٹ کامپلکس تعمیر کررہی ہے۔ بیرسٹر اسدالدین اویسی صاحب نقیبِ ملت کے مطالبہ پر حکومت نے دونوں مساجد کی دوبارہ اُسی مقام پر تعمیر کا وعدہ کیا لیکن ایم ایل سی الیکشن کی وجہ سے مساجد کا سنگِ بنیاد نہیں رکھا گیا۔ حکومت کو چاہئے کہ وہ فوری ان مساجد کا سنگِ بنیاد رکھے اور اِس کام کو جلد از جلد مکمل کیا جائے۔ عنبر پیٹ میں بھی یکخانہ مسجد کی تعمیر کا چیف منسٹر نے وعدہ کیا تھا اس پر بھی اب تک عمل نہیں ہوا۔ اُس کے تعمیری کاموں کو بھی فوری شروع کیا جائے تو مناسب ہے۔

شادی مبارک اور کلیانہ لکشمی اسکیموں کے تحت ہزاروں درخواستیں زیرِ التواء ہیں۔ فنڈس نہ ہونے کی وجہ سے درخواست گزاروں کو رقم جاری نہیں کی گئی۔ ہم حکومت سے مطالبہ کرتے ہیں کہ فوری اِن تمام زیرِ التواء درخواستوں کی یکسوئی کرے۔

تعمیری کام کا آغاز کرے۔

درگاہ حضرت جہانگیر پیرانؒ کے ڈیولپمنٹ کے لئے اعلان کیا گیا تھا لیکن اس سلسلہ میں اقدامات نہیں کئے گئے۔ پراجکٹ کی حکومت جلد تکمیل کرے اور درگاہ حضرت بابا شرف الدین صاحبؒ، درگاہ حضرت حسین شاہ ولیؒ، درگاہ حضرات یوسفینؒ، درگاہ حضرت بڑا پہاڑ نظام آباد اور ورنگل کی درگاہ کی جامع ترقی کے لئے منصوبہ کو قطعیت دی جائے۔

درگاہ حضرت بابا شرف الدین صاحبؒ کے ریمپ کی تعمیر تقریباً مکمل ہونے کے قریب ہے۔ باقی کام کی فوری تکمیل کرے اور مولا علی کے پاس کے ریمپ کے دوسرے مرحلہ کا کام شروع ہو چکا ہے اُس کو بھی جلد از جلد مکمل کیا جائے۔

اجمیر شریف میں رُباط کے کام میں کوئی پیشرفت نہیں ہوئی، حکومت اس سلسلہ میں فوری اقدامات کرے؛ تا کہ ریاست کے زائرین کو بارگاہ کی زیارت میں سہولت ہو۔

پُرانے شہر میں چار مینار پیدل راہرو پراجکٹ جوزیرِ التواء ہے' ہماری بار ہا نمائندگی کے باوجود کام میں تیزی پیدا نہیں کی جارہی ہے، کام میں سستی ہے اور کام کو جلد مکمل کر کے عوام کو راحت پہنچائی جائے۔

ہاکرس کے لئے سالار جنگ میوزیم کے پاس ہینگنگ برج کی تعمیر کا اعلان کیا گیا تھا لیکن یہ مسئلہ ابھی التواء کا شکار ہے، فوری اس برج کو تعمیر کرے، ہاکرس کے لئے ایک نیا زون بنایا جائے۔

ٹریننگ اینڈ ایمپلائمنٹ سنٹر کے قیام کا اعلان کیا گیا لیکن اس پر عمل آوری نہیں کی گئی، اس سلسلہ میں حکومت کو فوری اقدامات کرنے کی ضرورت ہے اور اوقافی جائیدادوں کا تحفظ حکومت کی ذمہ داری ہے۔

تلنگانہ اقلیتی مالیاتی کارپوریشن میں دوبارہ جان ڈالنا ضروری ہے۔ صفر سبسیڈی پر لون کی فراہمی کے ذریعہ ہزاروں افراد کو خود روزگار بنایا جاسکتا ہے۔ لوگ اب پریشان ہیں' حکومت اس پر خصوصی توجہ دے۔

ائمہ اور مؤذنین کے لئے جو مشاہرہ دیا جارہا ہے وہ بھی کئی ماہ سے مسدود ہے، حکومت کو چاہئے کہ وہ اس سلسلہ میں فوری اقدامات کرے اور مشاہرہ کی ادائیگی کو یقینی بنائے۔

تاریخی مکہ مسجد اور شاہی جامع مسجد باغِ عامہ کے ملازمین کی تنخواہیں بھی وقت پر نہیں دی جارہی ہیں، محکمہ اقلیتی بہبود کے عہدیداروں کو پابند کرے کہ یہاں کے ملازمین کو بروقت تنخواہ فراہم کریں۔

انیس الغرباء کی تعمیر کے لئے حکومت نے 20 کروڑ روپئے جاری کئے، صرف تین منزلہ کام ہی مکمل ہوگیا ہے دوسرے مرحلہ کے لئے 20 کروڑ روپے درکار ہیں تا کہ عمارت کی تعمیر مکمل کی جاسکے۔ حکومت سے یہ مطالبہ ہے کہ فوری یہ رقم جاری کردی جائے۔

حکومت نے کئی سال قبل اکبر اویسی صاحب کے مطالبہ پر اسلامک سنٹر کے قیام کا اعلان کر کے اس ضمن میں اراضی بھی مختص کردی گئی لیکن تعمیری کام اب تک بھی شروع نہیں کیا گیا۔ ہمارا حکومت سے مطالبہ ہے کہ وہ فوری

مریضوں کو سہولتیں اور وہاں انفرااسٹرکچر کی فراہمی کے انتظامات کیئے جائیں۔

نظامیہ طبی کالج میں عملہ کی قلت ہے۔ عمارت کی تعمیرِ نو کے کام زیرِ التواء ہیں، فنڈس کی قلت سے کاموں کی تعمیر میں تاخیر ہورہی ہے۔

قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھاریٹی کو دوبارہ کارکرد بنایا جائے اور اُس کی رقمی امداد کے ذریعہ پُرانے شہر کی ترقی کو یقینی بنایا جائے۔

پُرانے شہر کے علاوہ حیدرآباد پارلیمانی حلقہ میں ڈبل بیڈروم ہاؤزنگ پراجکٹ تکمیلی مراحل میں ہے اُس کو فوری مکمل کرتے ہوئے مکانات غریبوں کو فراہم کئے جائیں۔

پُرانے شہر میں میٹرو ریل کے کاموں کو شروع کرنے 10 سال سے مطالبہ کیا جارہا ہے' حکومت نے اس کا وعدہ کیا تھا کہ کام شروع کیئے جائیں گے، مگر اس میں تاخیر سے کام لیا جارہا ہے۔ حکومت فوری میٹرو کے کام کا آغاز کر کے اپنے وعدہ کو پورا کرے۔

موسیٰ ندی کی خوبصورتی کے لئے موسیٰ ندی میں سے سڑک کی تعمیر کے سلسلہ میں مجلس نے حکومت کو جو تجویز پیش کی تھی اس پر فوری عمل کیا جائے۔

جی ایچ ایم سی کی حالت بہت خراب ہے۔ اخبارات میں خبریں آرہی ہیں' کہ کنٹراکٹرس کو ہزار ہا کروڑ ہا روپے کے بلس اداشدنی ہیں اس میں تاخیر ہورہی ہے' حکومت کو چاہئے کہ وہ اس پر خصوصی توجہ دے' تاکہ ترقیاتی کاموں

معظم جاہی مارکٹ کی طرح محبوب چوک و دیگر کلاک ٹاورس کی تزئینِ نو کی جائے۔

مکہ مسجد کی تعمیر اور اُس کی تزئینِ نو کے کام عرصہ سے زیرِ التواء ہیں اُس میں تیزی پیدا کی جائے اور رمضان المبارک کے دوران مُصلیوں کو ہر ممکن سہولت فراہم کی جائے۔

شاہی جامع مسجد باغِ عامہ میں بھی تزئینِ نو کے کام فوری شروع کریں' تاکہ رمضان سے پہلے یہ مکمل ہوجائیں۔

فلک نماء' گولکنڈہ اور چنچل گوڑہ جونیئر کالج' ڈگری کالج تو قائم کئے گئے' مگر یہاں تدریسی اسٹاف کے تقررات عمل میں نہیں لائے گئے، یہاں بنیادی سہولتیں فراہم نہیں کی گئی ہیں' جس سے طلبہ پریشان ہیں' حکومت اس کا انتظام کرے۔

پُرانے شہر کے علاقوں میں سائنس پارکس، تھیم پارکس اور دیگر پارکس قائم کئے جائیں۔ میر عالم پارک کے کام مجلس کی نمائندگی پر مکمل کئے گئے۔ اِسی طرح سے کشن باغ میں بھی پارک کا قیام عمل میں لایا گیا' دوسرے علاقوں میں بھی اِسی نوعیت کے پارکس قائم کیئے جائیں۔

جامعہ نظامیہ کے آڈیٹوریم کا کام مکمل ہوچکا ہے اُس کا افتتاح کیا جائے۔

عثمانیہ ہاسپٹل، میٹرنٹی ہاسپٹل پٹلہ برج اور نیلوفر ہاسپٹلس میں

میں رکاوٹ نہ ہو بلدی ملازمین کے مفادات کا بھی تحفظ کیا جائے۔

ساتھ ہی ساتھ نقیبِ ملت اسد الدین اویسی صاحب نے حکومت کو توجہ دلائی تھی کہ ہماری ریاست ایک امن کا گہوارہ ہے، ہم امن کے لئے ہمیشہ کام کرتے آئے ہیں اور کام کرتے رہیں گے، مجلسِ اتحادالمسلمین کی 63 سال کی سرگرمیاں اِس بات کا ثبوت دیں گے کہ مجلسِ اتحادالمسلمین نے ہمیشہ امن کو مقدم رکھا۔ ہماری ریاست کے چند علاقے جہاں پر چند فرقہ پرست عناصر حالات کو خراب کرنا چاہتے ہیں اُس کی اُنہوں نے نشاندہی کی ہے اِس اعتبار سے' چاہئے کہ اُن حساس علاقوں پر گہری نظر رکھتے ہوئے اُس کے اِنتظامات کیئے جائیں، تاکہ شہر اور ریاست میں امن برقرار رہے۔ بھینسہ میں حالات پر کنٹرول کے لئے جو انتظامات کی ضرورت ہے اُس میں شدت پیدا کی جائے۔ امن کے قیام کے لئے اچھے اقدامات کریں اور امن پسند عہدیداروں کو پولیس میں متعین کریں' تاکہ یہ جو کم عرصہ میں دوسری مرتبہ ناخوشگوار واقعہ پھر پیش آیا ہے' دوبارہ ایسے واقعات کا اِعادہ ہونے نہ پائے۔ مجلسِ اتحادالمسلمین اور اس کے فلور لیڈر جناب اکبرالدین اویسی صاحب نے ہمیشہ چیف منسٹر صاحب اور ٹی آر ایس حکومت سے یہ کہتے رہے ہیں کہ وہ مرکزی حکومت کی اندھی تائید نہ کریں۔ نوٹ بندی' جی ایس ٹی' صدارتی انتخابات کے دوران ٹی آر ایس نے حکومت کی تائید کی تھی، ہر وقت مجلس نے اس حکومت کو توجہ دلائی تھی۔ جی ایچ ایم سی الیکشن میں مجلس کو پہلے سے زیادہ عوامی اعتماد حاصل ہوا اور اِس لحاظ سے مجلس نے کامیابی حاصل کی اور حکمراں جماعت کو جو سیاسی نقصان ہوا ٹی آر ایس پارٹی کو اُس کا محاسبہ کرنا چاہئے۔

12.10 ము. **శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర)**:- అధ్యక్షా, మాస్క్ తీసి మాట్లాడవచ్చా?

మిస్టర్ స్పీకర్:- మాస్క్ తీయండి. కానీ, కేటాయించిన సమయం లోపల మీ ఉపన్యాసాన్ని పూర్తి చేయండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, నేను లేవకముందే మీరు సమయం గురించి చెబుతున్నారు. సభ్యులు ఇష్టం వచ్చినంత సేపు మాట్లాడించమని, ముఖ్యమంత్రి గారు చాలాసార్లు చెప్పారు. వారేమో చాలా లిబరల్‌గా ఉన్నారు. మీరేమో ఇలా కట్ చేస్తే ఎలా సార్.

మిస్టర్ స్పీకర్:- చెప్పాల్సిన బాధ్యత నాపై ఉంటుంది. సభ్యుల సంఖ్యను బట్టి సమయం కేటాయించాల్సి ఉంటుంది.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, సభ్యుల సంఖ్య ఒక్కటే కాదు సార్. దాని వెనక డెమోక్రాటిక్ స్పిరిట్ కూడా ఉంటుంది. దయచేసి దానిని కూడా తమరు గమనంలోకి తీసుకోవాలి. ముందుగా గవర్నర్ గారి ప్రసంగంపైన ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై నాకు మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

కరోనా ఒక సంవత్సరం కాలంపాటు మనల్ని ఇబ్బంది పెట్టింది. చాలా రోజుల తరువాత మనం శాసనసభ సమావేశాలు జరుపుకుంటున్నాం. ఈ శాసనసభ సమావేశాల్లో రాష్ట్ర ప్రజలకు కావాల్సిన అనేక అవసరాలపైన గవర్నర్ గారి ప్రసంగాల్లో చాలా విషయాలు ఉంటాయని ఆశించాం. కానీ, వారు చదివిన పుస్తకం మాత్రం చాలా పేజీలతో చాలా పెద్దదిగా ఉంది. అంశాలు మాత్రం 2014-15, 2015-16, 2016-17, 2017-18, 2018-19, 2019-20, 2020-21 ప్రసంగాల్లో ఉన్నటువంటి అంశాలే చాలవరకు రిపీట్ అయ్యాయి గానీ, కొత్తగా ఏమి లేవు.

ఇందులో కొత్తగా ఏమి అంశాలు లేకపోయినప్పటికీ, గవర్నర్ గారు మాత్రం చాలా ఓపికగా, వారు వారి ప్రభుత్వం గురించి గొప్పగా వ్రాసి ఇచ్చినటువంటి ప్రతిని చాలా ఓపికగా చదివి వినిపించారు. వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు. కానీ, కొన్ని విషయాలు మీద్వారా ఈ రాష్ట్ర ప్రజలకు తప్పనిసరిగా

తెలియాల్సిన అవసరం ఉంది. వ్యవసాయ రంగం గురించి చాలా గొప్పగా చెప్పుకున్నాం. చాలా సంతోషం.

రాష్ట్రరైతాంగం చాలా అంశాల్లో ఆందోళన చెందే రీతిలో ఉన్నారు. దీంట్లో ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చినటువంటి 3 వ్యవసాయ చట్టాలు. ఆ 3 వ్యవసాయ చట్టాలు చాలా ఇబ్బందికరంగా, రైతులు ఆందోళన చెందేవిధంగా ఉన్నాయి. దేశం అంతా కూడా ఆ చట్టాలపైన ఢిల్లీ సరిహద్దుల్లో చాలా పెద్దఎత్తున రైతాంగ సోదరులు ఆ చట్టాలను రద్దు చేయాలని నిరసన దీక్ష చేస్తున్నారు. కొంతమంది రైతులు ప్రాణాలు కూడా కోల్పోయారు. దీనికి సంబంధించి వారు ఏ రకంగానైతే ఆందోళన చెందారో, మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు కూడా అదే రకంగా ఆందోళన చెందారు.

శ్రీ కె. చంద్రశేఖర రావు (గజ్వేల్):- అధ్యక్షా, భట్టి విక్రమార్క గారు ఉప సభాపతిగా కూడా పని చేశారు. సభా నిబంధనలు మన అందరికంటే వారికి ఎక్కువగా తెలుసు. కేంద్ర ప్రభుత్వం యొక్క పాలసీలు, చట్టాల గురించి ఒక లిమిట్ వరకే మనం చర్చించగలుగుతాం. రాష్ట్రపరంగా ఈ సభ నుంచి, బయట నుండి మనం చెప్పాల్సింది మనం చెప్పాం. Government of India is the ultimate Government of the Country. దానిమీద శాసనసభకు మాట్లాడే పరిధి లేదు. ఒక లిమిట్ వరకు చెప్పవచ్చు కానీ, వారి పార్టీ అక్కడ ఉంది. వారి సభ్యులు అక్కడ ఉన్నారు. పార్లమెంట్‌లో జోరుగా మాట్లాడుతున్నారు. వాళ్లను అక్కడ మాట్లాడమనండి. దీనికంటే వారు రాష్ట్రానికి సంబంధించిన విషయాలు మాట్లాడితే బాగుంటుందని నా అభిప్రాయం. వారు దానిని గమనంలోకి తీసుకుంటారని నేను అనుకుంటున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, చాలా సంతోషం. ముఖ్యమంత్రి గారు నాకు కొంత ఎన్‌లైటెన్ చేశారు. గతంలో కూడా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చినటువంటి చట్టాల గురించి ఈ సభలో చర్చించడం జరిగింది. కొంత లిమిట్ వరకు చర్చించి తీర్మానాలు కూడా చేశాం. ఉదాహరణకి Citizens' Amendment Act మీద పెద్దఎత్తున చర్చ చేసి, తీర్మానం కూడా చేశాం. దీనిగురించి కూడా నేను ఎందుకు చెబుతున్నానంటే, ఈ రాష్ట్ర రైతులు చాలా ఆందోళనలో ఉన్నారు. రాష్ట్ర రైతుల ఆందోళన విషయం మనం సభలో మాట్లాడుకోవడం అనేది తప్పదు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టాల మీద మనం ఏమి చేద్దాం, మన పరిధి ఎంతవరకు ఉంది, మనం ముందుకు ఎలా పోదాం అనే విషయంలో చివరకు గౌరవ ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పేటప్పుడు తప్పనిసరిగా నేను వింటాను.

కాకపోతే, మీద్వారా నేను కోరేది ఏమిటంటే, ఇది ఆందోళన చెందేటువంటి అంశం. ఎందుకంటే మన రాష్ట్రంలో ప్రధానంగా పండించినటువంటి పంటని ఆనాటి ఉమ్మడి ప్రభుత్వాలు పెద్దఎత్తున ఐకెపి సెంటర్స్ ద్వారా, కో-ఆపరేటివ్ సెంటర్స్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఇరువర్గాలకు ఉపయోగపడేటట్లు చేశారు. అంటే, ఆ గ్రామంలో రైతులు అమ్ముకోవడానికి, ఆ గ్రామంలో ఉన్నటువంటి మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదగడానికి కావాల్సినటువంటి వడ్డీ లేని రుణాలు ఇచ్చి వారితో కొనుగోలు కేంద్రాలు పెట్టించారు. అంటే, ఇరువర్గాలకి ఉపయోగపడేటట్లు చేసేటువంటి కార్యక్రమం నేను ఉదాహరణగా చెబుతున్నాను. ఈ సందర్భంగా దీనిని నేను ఎందుకు ఉదాహరణగా చెబుతున్నాను అంటే, ఈ మూడు చట్టాలు వచ్చిన తరువాత మేము ఎంత ఆందోళన చెందామో, గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ఆరోజు అఖిల భారత కిసాన్ సంఘం వారు "భారత్ బంద్" అని పిలుపునిస్తే ఆ భారత్‌బంద్‌లో మేము పాల్గొంటే టిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, మంత్రులు ఇందులో పెద్దఎత్తున పాల్గొని ఆందోళన వ్యక్తం చేశారు.

ఇది కరెక్ట్ కాదు, దీనిపైన ఏదైనా నిర్ణయం తీసుకోవాలని బయట ముఖ్యమంత్రి గారు కూడా మాట్లాడారు. అవసరమైతే కేంద్రంతో యుద్ధమే అనే స్థాయిలో మాట్లాడారు వారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి గారు ఫెడరల్ స్పిరిట్ గురించి బాగా మాట్లాడుతుంటారు. అది నాకు కూడా బాగా ఇష్టం.

మిస్టర్ స్పీకర్:- భట్టి గారు, మీరు మళ్లీ అదే రిపీట్ చేస్తున్నారు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, వ్యవసాయం అనేది రాష్ట్రపరిధిలో ఉన్నటువంటి అంశం. కాబట్టి, ముఖ్యమంత్రి గారు మాట్లాడుతానని చెప్పినప్పుడు నేను కూడా చాలా సంతోషించాను. పెద్దఎత్తున దీనికి మద్ధతును ఇచ్చి ఖచ్చితంగా ఈ చట్టాల గురించి రాష్ట్రశాసనసభలో చర్చ జరిగి దానిపై ఏకగ్రీవ తీర్మానం చేయాలి. ఎందుకంటే దీనిపైన భారతీయ జనతా పార్టీయేతర రాష్ట్రాలైన పంజాబ్, చత్తీస్‌ఘడ్, కేరళ వంటి రాష్ట్రాల్లో కొన్ని చట్టాలు చేశారు.

మిస్టర్ స్పీకర్:- భట్టి గారు గౌరవ ముఖ్యమంత్రి గారు దానిపై క్లారిటీ కూడా ఇచ్చారు. మళ్లీ దానిపై రిపీట్ చేయడం ఎందుకు?

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, పంజాబ్, చత్తీస్‌ఘడ్, కేరళ వంటి రాష్ట్రాలు కూడా మిగతా రాష్ట్రాలుగా ఉన్నాయి. నేనేమి అనడం లేదు సార్. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకుని వస్తున్నాను. వారు ఏమి చేద్దామని అనుకున్నారో ఈ సభ దృష్టికి తీసుకువస్తే మాకు నచ్చితే ఖచ్చితంగా మేము ఏకీభవిస్తాం, నేను వారిని విభేదిస్తున్నామని చెప్పడం లేదు. అధ్యక్షా, గతంలో ఆనాడు ఖమ్మం జిల్లాకు సంబంధించిన రెండు లక్షల ఎకరాలు పోలవరం ప్రాజెక్టు క్రింద కేంద్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఇచ్చినప్పుడు మనం ఇదే సభలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి తీర్మానాన్ని పంపించాం. అలాగే దీనికి సంబంధించి కూడా మనం తీర్మానాన్ని చేయాలని మీద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. దీనిమీద బిజెపీయేతర రాష్ట్రాలైన పంజాబ్, చత్తీస్‌ఘడ్, కేరళ ప్రభుత్వాలు ఏ రకంగానైతే తీర్మానాలు చేశాయో, ఒకసారి వాటి కాపీలు తెప్పించాలి. తెప్పించి మనం కూడా ఆ రకంగా చేయవచ్చా? లేదా దానిద్వారా లాభనష్టాలు ఏమిటి అనేది ఈ సభ దృష్టికి తీసుకొనివచ్చి నిర్ణయం చేయవలసిందిగా మీద్వారా వారిని కోరుతున్నాను.

అట్లాగే, ఎట్టి పరిస్థితుల్లోనైనా కొనుగోలు కేంద్రాలను కొనసాగించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ చట్టాల ద్వారా మద్ధతు ధర విషయంలో క్లారిటీ లేదనే సరికి, అసలు మనకు ఉన్నటువంటి కొనుగోలు కేంద్రాలు గనుక లేకపోతే మన దగ్గర పండించినటువంటి ప్రతి పంటను దళారులకు ఇష్టం వచ్చిన ధరకు పంటను అమ్ముకోవాల్సి వస్తే మా పరిస్థితి ఏమిటని చాలామంది ఆందోళన చెందుతున్నారు. లేదు, ఆ చట్టాలు ఏమి చెప్పినా గాని మన రాష్ట్రంలో మాత్రం కొనుగోలు కేంద్రాలు కొనసాగిస్తాం, మద్ధతు ధరను చూస్తాం అనేటువంటి ఒక స్పష్టమైన ఆదేశం ఈ రాష్ట్రానికి ఇస్తే బాగుంటుందని మీద్వారా ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

దీనితోపాటు ఇంకో ప్రధానమైనటువంటి అంశం రుణమాఫీ. రైతులు బాగా ఆందోళన చెందేది రుణమాఫీ గురించి. నేను చాలా ప్రాంతాలు తిరిగాను. ప్రతి సభలో కూడా రైతులతో ముఖాముఖి అనే కార్యక్రమం పెట్టినప్పుడు సాధ్యమైనంత వరకు రైతులతో మాట్లాడే ప్రయత్నం చేశాను. వారు చెప్పేది ఎమిటంటే, మాకు రుణమాఫీ చేస్తారనే ఆశతో మేము ఆ రుణాన్ని కట్టకుండా అలా ఉన్నాము. బ్యాంకులో అది ఇర్రెగ్యులర్ అకౌంట్‌గా మారింది. ఇర్రెగ్యులర్ అకౌంట్‌గా మారడం వల్ల వడ్డీ పెరిగింది. వడ్డీ పెరిగి ఇర్రెగ్యులర్ అకౌంట్ అవడం వల్ల మాకు కొత్త రుణాలు ఇవ్వడం లేదు. కొత్త రుణాలు ఇవ్వకపోవడం వల్ల మేము తప్పనిసరి పరిస్థితుల్లో వడ్డీ వ్యాపారుల వద్దకు పోవాల్సి వస్తుంది. వడ్డీ వ్యాపారులు వేసేటువంటి వడ్డీ రెండు రూపాయల నుండి పది రూపాయల వరకు ఉంటుంది. దీని భారం అటు బ్యాంకులో పెరిగినటువంటి వడ్డీ భారాల వల్ల మాకు తడిసి మోపెడు అవుతుంది. దయచేసి ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చి సాధ్యమైనంత వరకు దీనిపైన మేలు జరిగేట్లుగా చూడమని చెప్పి రైతులు నన్ను కోరడం జరిగింది. అదే విషయంపై నేను కూడా రైతులకు మేలు జరిగేట్లుగా చూడాలని, దీనిపై వెంటనే ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని మీద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

12.20 మ. ఆదిలాబాద్ జిల్లా రూరల్ మండలంలో బీమ్సే అనే ఒక గ్రామంలో అశోక్ అనే రైతు మాట్లాడుతూ, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అనే ఒక పథకం ప్రవేశపెట్టారు. ఈ పథకం 2018 డిసెంబరు నుండి మాకు రావడం లేదు, మొత్తం రూ.960 కోట్లు రావలసి ఉంది. మా రైతులు చెల్లించవలసిన ప్రీమియం డబ్బు కట్టించుకున్నారు. కాని మాకు బీమా డబ్బు రావడం లేదు. మేము ఇన్సూరెన్సు

అధికారులను అడుగుతుంటే, వాళ్లు మాకు చెప్పింది ఏమిటంటే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన వాటా మాకు రావడం లేదు, అందుకని అది ఆగిపోయిందని కారణం చెప్పారు. కాబట్టి దీనిని పరిశీలించండి. వ్యవసాయ శాఖ మంత్రిగారిని కూడా నేను కోరుతున్నాను. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కట్టవలసిన షేర్ ఏదైతే ఉందో దానిని చెల్లించి, రైతులకు మేలు జరిగే విధంగా చూడాలని నేను కోరుతున్నాను.

రైతులు ఆవేదన చెందుతున్నారు. మరొక అంశం ఏమిటంటే కోరుట్ల నియోజకవర్గంలో కమలాకర్ అనే రైతు మాట్లాడుతూ, రుణ మాఫీ గురించి, సబ్సిడీ మరియు ఇతర వ్యవసాయ పరమైన అంశాల గురించి అతను కలెక్టరేట్‌కి వెళితే, అక్కడ లాఠీచార్జి చేసి పంపించారట. వచ్చిన వాళ్లంతా రైతులు కాదు, వీళ్లంతా జీన్స్ ప్యాంట్లు, చొక్కాలు తొడుక్కుని వచ్చారు, కాబట్టి వీళ్లు రైతులే కాదు, పంపించండి అన్నారట. వాళ్లు ఏమన్నారంటే ఈరోజు రైతులంతా ప్యాంటు, చొక్కాలే వేసుకుని తిరుగుతున్నామండీ, అంత మాత్రాన మేము రైతులే కాదంటే ఎలా, మాకు డ్రెస్ కోడ్ పెట్టండి, అదైనా వేసుకుని తిరుగుతాం అని చెప్పారు. నేను ఈ విషయం కూడా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకునివస్తూ, పెండింగ్ ఉన్న బిల్స్ కూడా క్లియర్ చేయాలని కోరుతున్నాను.

అలాగే పసుపు రైతులకు సంబంధించి మద్దతు ధర గురించి పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతున్నాయి. నిజామాబాద్ జిల్లా, బాల్కొండ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున పసుపు పంట సాగు చేస్తున్నారు. అక్కడికి ప్రతిసారి రాజకీయ పార్టీలు అన్నీ వస్తున్నాయి, పసుపు బోర్డు పెట్టిస్తాము, మద్దతు ధర ఇప్పిస్తాము అని చెప్పి, ఓట్లయితే వేయించుకుని వెళ్లిపోయారు తప్ప, వారికి ఇంతవరకు పరిష్కారం చూపించలేదు. కాబట్టి ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో తగు చర్య తీసుకుంటే బాగుంటుందని వారు నాకు విజ్ఞప్తి చేసుకున్నారు. దీని పైన కూడా ముఖ్యమంత్రిగారు దృష్టి సారించి, కేంద్ర ప్రభుత్వానికి ఒక లేఖ కూడా రాసి, అవసరమైతే అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి, ఒక నిర్ణయం చేసినట్లయితే అక్కడున్నటువంటి పసుపు రైతులకు మేలు జరుగుతుందని నేను భావిస్తున్నాను.

అలాగే దాసన్న అనే మరొక రైతు టమాట బాగా పండించి, కొనేవాడు లేక మొత్తం పంట అంతా ఒక గుట్టలాగా పోసి, మా కళ్లముందే కాళ్లతో తొక్కుతున్నాడు. ఎందుకిట్లా తొక్కుతున్నావని మేము అడిగితే, అమ్ముదామంటే కొనేవాడు లేడు సార్, పంట చేతికి వచ్చే సమయానికి రేటు పడిపోయిందని బాధపడ్డాడు. కాబట్టి స్పష్టమైన మార్కెటింగ్ వ్యవస్థ ఏర్పాటు చేసుకుంటే తప్ప, రైతులకు ప్రయోజనం ఉండదు. దీని పైన కూడా ఆలోచన చేయాలని నేను కోరుతున్నాను.

అలాగే డ్రిప్ ఇరిగేషన్ గురించి, స్ప్రింక్లర్ ఇరిగేషన్ గురించి, పాలీ హౌసెస్ గురించి, వ్యవసాయ పనిముట్ల గురించి కూడా గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నప్పుడు గాని, తరువాత తెలంగాణ ప్రభుత్వం వచ్చిన మొదటి రెండు సంవత్సరాలు సబ్సిడీ పైన వీటన్నిటిని రైతులకు ఇవ్వడం జరిగింది. తమరు కూడా వ్యవసాయశాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఇక్కడ చెప్పారు. పాలీ హౌస్ ఇవ్వడం వలన, డ్రిప్ ఇవ్వడం వల్ల పంట బాగా పండి ఒక రైతు టమాట బుట్ట నెత్తిన పెట్టుకుని, మా ఇంటికి వచ్చి, గిఫ్ట్‌గా ఇచ్చాడు, పంటలు చాలా బాగా పండుతున్నాయని తమరే చెప్పారు. నేను కూడా ఏకీభవిస్తున్నాను. కాబట్టి వాటన్నిటిని కంటిన్యూ చేస్తే, ఫలితాలు చాలా బాగుంటాయి. 2018 నుండి వీటిని పూర్తిగా ఆపివేశారని రైతులు చెబుతున్నారు. వడ్డీ లేని రుణాలు కూడా ఆగిపోయాయి. పావలా వడ్డీ రుణాలు కూడా నిలిచిపోయాయి. నేను చెప్పేది ఏమిటంటే వీటన్నిటినీ కొనసాగిస్తూ మనం రైతుబంధు ఇస్తే ఉపయోగం ఉంటుంది తప్ప, వీటన్నిటినీ ఎత్తి వేసి, వేటినీ అమలు చేయకుండా, మద్దతు ధర లేకుండా, కేవలం రైతుబంధు ఇచ్చినంత మాత్రాన ఉపయోగం ఉండదు. కాబట్టి నేను రాష్ట్రప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే మద్దతు ధర, కొనుగోలు కేంద్రాలు, సబ్సిడీలు అన్నిటినీ కొనసాగించాలి.

మిస్టర్ స్పీకర్:- భట్టిగారూ, ఇప్పటికే 15 నిమిషాలు అయింది. There are certain limits. I can't allow speaking for hours together. Please conclude.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి, రాష్ట్రంలో సామాన్యులు, మధ్య తరగతి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఎవరూ వీటిని కొనుగోలు చేసే పరిస్థితిలో లేరు. ఇది చాలా ప్రమాదకరంగా మారింది. పెట్రోలు, డీజిల్ మీద పన్నులు కేంద్ర పరిధిలో ఉంటాయి, రాష్ట్రానికి సంబంధం లేదని చెబుతున్నారు.

పెట్రోలుకి సంబంధించి బేసిక్ ధర రూ.34.68. కేంద్ర పన్ను దీని మీద 34.68 శాతం, అంటే రూ.32.90. రాష్ట్ర పన్ను రూ.23.79. అంటే రాష్ట్రం మరియు కేంద్రం పెట్రోలు మీద విధించిన పన్నులు రెండూ కలిపితే బేసిక్ ధర కంటే చాలా ఎక్కువగా ఉన్నాయి. అసలు ధర కంటే ఈ పన్నులు రెట్టింపు ఉన్నాయి. బేసిక్ ధర 36.06 శాతం అయితే, కేంద్రం, రాష్ట్రం విధించే పన్నులు మొత్తం 63.4 శాతం. అందులో సెంట్రల్ ట్యాక్స్ 34.7, స్టేట్ ట్యాక్స్ 25.7శాతం.

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- సార్, మాట్లాడనివ్వండి. ఇదెక్కడి అన్యాయం సార్? నేనేమీ అవుటాఫ్ ద వే వెళ్లానా? రాష్ట్రం అంతా చూస్తున్నది. నేను వాస్తవాలు చెబుతున్నాను. మీరు నన్నిట్లా తొందరపెట్టడం కరెక్టు కాదు సార్.

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ కంక్లూడ్. ఇట్స్ మై డ్యూటీ.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- కాబట్టి దీనిపైన ఆలోచన చేయండి. పన్నులు తగ్గించండి. లేకపోతే రాష్ట్ర ప్రజలు భరించలేరు. రాష్ట్ర ప్రభుత్వం తరపునుండి కేంద్రానికి లేఖ రాయండి. సభలో తీర్మానం పాస్ చేయించండి. లేదా మీ అందరికీ ఇష్టమైతే నాకేం అభ్యంతరం లేదు.

డీజిల్ పైన కూడా రాష్ట్ర ప్రభుత్వం రూ.18.42 పన్ను వేసింది. బేసిక్ ధర రూ.36.42 ఉంటే, సెంట్రల్ ట్యాక్సు రూ. 31.08, రాష్ట్ర పన్ను రూ.18.42. బేసిక్ ధర 41 శాతం ఉంటే, కేంద్ర పన్ను 32 శాతం, రాష్ట్రపన్ను 27 శాతం ఉంది. ఇక్కడ కూడా బేసిక్ ధర కంటే, మనం వేసిన పన్నులే ఎక్కువగా ఉన్నాయి. నేను అందుకే చెబుతున్నాను. పన్నులు అనేవి వాటిని చెల్లించే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండాలి. నేను ఎక్కడో చదివాను. పుష్పాల్లో ఉండేటటువంటి మకరందాన్ని కందిరీగలు తీసుకుంటున్నప్పుడు, ఆ పుష్పం దెబ్బతినకుండా, పరపరాగ సంపర్కం జరిగేటట్లు, ఆ మకరందం తీసుకుని పోతే కూడా నష్టం లేకుండా ఉండే విధంగా, అంత సున్నితంగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు విధించే పన్నులు ఆ విధంగా ఉండాలి. అంతేగాని ప్రజలు భరించలేనట్లు ఉండకూడదు.

12.30 మ. అదే విషయాన్ని నేను రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రేట్ల విషయంలో తప్పనిసరిగా ప్రభుత్వం ఆలోచించాలని చెప్తున్నాను. నిత్యావసర సరుకుల విషయానికి వస్తే, కందిపప్పు రూ.160, ఉల్లిగడ్డ రూ.40, చింతపండు రూ.120, పామాయిల్ రూ.120, నువ్వుల నూనె రూ.120, మంచినూనె రూ.220, గ్యాసు సిలెండరు ధర దాదాపు రూ.900. 2013-14 సంవత్సరంలో పండితాపురం గ్రామంలో సక్కుభాయి అనే మహిళ చెప్పిన విధంగా గ్యాసు సిలెండరు ఉచితంగా ఇస్తున్నట్టు ఇచ్చి, ప్రచారం చేసి, ఇప్పుడు వెయ్యి రూపాయలకు ధర పెంచడం వలన మేము ఎలా కొనుక్కోవాలని అడుగుతున్నారు. కాబట్టి, ఈ విషయంలో ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచించి పరిష్కారం చేయాలని కోరుతున్నాను.

అదే విధంగా, లా అండ్ ఆర్డర్‌కి సంబంధించి వామన్‌రావు, నాగమణి దంపతులను పట్టపగలు నడి రోడ్డు మీద బస్సులు, మోటారు సైకిళ్లు, ప్రజలు తిరుగుతున్న సమయంలో జరిగిన హత్యకు సంబంధించిన వీడియో వాట్సప్ సమాచారం రాష్ట్రప్రజలను భయ భ్రాంతులకు గురి చేసింది. హత్య చేసే వారు ఏ విధంగా చేశారంటే, మాకు ఏం కాదు, వెనుక మాకు చాలా పెద్ద అండ ఉంది. మేమేం చేసినా పరవాలేదు అనే ధైర్యంతో జనమంతా చూస్తూ ఉంటే కూడా అడ్డగోలుగా నరికే పరిస్థితి బహుశా ఈ రాష్ట్రచరిత్రలో ఎప్పుడూ లేదు. ఈ సంఘటన జరగడం అనేది చాలా బాధాకరం. ఈ అంశానికి సంబంధించి ఈ రాష్ట్ర ప్రజలను భయభ్రాంతులకు గురి కాకుండా ఉండడానికి కావాల్సిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ అంశంపై గట్టి చర్యలు చేపట్టాలని, దీని వెనుక ఎంత పెద్ద వ్యక్తులు ఉన్నప్పటికీ, ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ అంశంపై మాట్లాడాలని గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. అసలు ఇప్పటికే

ఈ అంశంపై మీరు మాట్లాడాల్సి ఉంది. మీ ద్వారా రాష్ట్ర ప్రజలకు ఒక సందేశం వెళ్లాల్సి ఉంది. ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు మేం చాలా కఠినంగా ఉంటామనే ఒక మాట ....

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది.)

(ఈ దశలో శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు మాట్లాడేందుకు అవకాశం అడిగారు)

మిస్టర్ స్పీకర్:- ఎంత సమయం మాట్లాడతారు? ఇప్పటికే 20 నిమిషాల సమయం గడిచిపోయింది. I have given sufficient time. I am giving one minute time. Please conclude.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- సభలో మమ్మల్ని ఏమి మాట్లాడవద్దు అంటే ఎలా సార్. మీరు అత్యున్నత ప్రజాస్వామ్య దేవాలయానికి దేవుడు వంటి వారు. మీరు మమ్మల్నందరినీ కాపాడాలి. You have to come to our rescue. మీరు ప్రతిపక్షం అనే దానిని బ్రతికించకపోతే ప్రజాస్వామ్యం చచ్చిపోతుంది సార్. ఇక్కడ మనం చేయాల్సింది అది కాదు.

ఒక దళిత వ్యక్తి మంథని పోలీసు స్టేషన్‌లో చనిపోతే, నాగమణి అనే న్యాయవాది పిల్ వేశారు. అంటే ఈ హత్య వెనుక ఒక దళిత కోణం కూడా ఉంది. ఈ రాష్ట్రంలోని దళితులు పోలీసు స్టేషన్లలో చంపబడుతున్నారు. పోలీసు స్టేషన్‌లో చంపబడిన కారణంగా నాగమణి అనే న్యాయవాది పిల్ వేశారు. రావెళ్ల రాజబాబు మండలంలో ప్రొఫెసర్ జయశంకర్ భూపాలపల్లి మండలంలో సాక్షాత్తూ జెడ్‌పిటిసి ఆఫీసులో, గ్రామపంచాయతీ భవనంలో కొట్టి చంపారు. ఆ విధంగా కొట్టి చంపిన వారిని ఇంతవరకు అరెస్ట్ చేయడం గాని, ఈ విషయంలో చర్యలు తీసుకోవడం గాని జరగలేదు. లా అండ్ ఆర్డర్ సమస్య గురించి మాట్లాడుకున్నప్పుడు, వీటన్నింటికి సంబంధించిన సమాధానాలు ప్రభుత్వం నుండి వస్తాయని మేము ఊహిస్తాము.

నిరుద్యోగ సమస్యకు సంబంధించి, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి గ్రూప్-I నోటిఫికేషన్ రాలేదు. గ్రూప్-I పరీక్ష వ్రాద్దామని అనుకునే వారి వయస్సు కూడా మించిపోయింది. ఈ ప్రభుత్వం వేసిన పిఆర్‌సి కమిషనే 1,90,000 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని చెప్తుంటే, మేము అన్ని ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశామని బయట మంత్రులు కొంత మంది చెప్తున్నారు. ఈ అంశంపై కూడా దృష్టి సారించాలని కోరుతున్నాను. ఆనాడు యుపిఎ ప్రభుత్వం మనకు ఐటిఐఆర్ ఇచ్చింది. ఏడేళ్ల నుండి ఐటిఐఆర్‌ను మనం మన రాష్ట్రానికి తెచ్చుకుని ఉంటే, నేడు ఈ రాష్ట్రంలో 15లక్షల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ప్రత్యక్షంగా పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు వచ్చేవి.

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

(శాసనసభలో అంశాలను మాట్లాడనివ్వకపోతే మేం చేయగలిగింది ఏముందని శ్రీ మల్లు భట్టి, విక్రమార్క గారు ప్రశ్నిస్తూ, మరి కొంత సమయం మాట్లాడేందుకు అవకాశం అడిగారు)

మిస్టర్ స్పీకర్:- మీరు కూడా ఉప సభాపతిగా పని చేశారు.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి (బాల్కొండ):- అధ్యక్షా, పార్టీల వారీగా సభ్యుల సంఖ్యను బట్టి, మాట్లాడే సమయం కేటాయించాలని మేము మిమ్మల్ని కోరుతున్నాము. వారు 22 నిమిషాల పాటు మాట్లాడారు. అధికార పార్టీ పక్షాన వంద మంది సభ్యులం ఉన్నాము. మాకు ఉన్న అవకాశాన్ని బట్టి, మేము తక్కువ సమయమే మాట్లాడాము. వారి సంఖ్యను బట్టి వారు 22నిమిషాల పాటు ఎక్కువ సమయం మాట్లాడారు. కాబట్టి, వారి సంఖ్యను బట్టి, వారికి సమయం కేటాయించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- ఈ అంశం మొదలు పెట్టినప్పుడే సభ్యులకు కేటాయించిన సమయాన్ని బట్టి, మాట్లాడాలని ప్రకటించాను. సభా సమయాన్ని ఏ విధంగా వాడుకోవాలో ఆ విధంగా వాడుకునే విధంగా దయచేసి గౌరవ సభ్యులు సహకరించండి.

(అంతరాయం)

(ప్రతిపక్ష పార్టీ సభ్యులను మాట్లాడవద్దు కూర్చోమని గౌరవ ముఖ్యమంత్రిగారిని చెప్పమనండి)

శ్రీ కె. చంద్రశేఖర రావు:- అధ్యక్షా, ఇదొక పరిపాటిగా మల్లు భట్టి విక్రమార్క గారు ప్రతి సమావేశంలోనూ కొనసాగిస్తున్నారు. శాసనసభలో మేము కూడా చాలా సందర్భాల్లో ప్రతిపక్షపార్టీలో ఉన్నాము. ప్రస్తుతం అధికారంలో ఉన్నాము. మనమందరం నిర్ణయించుకున్న మేరకు తేది.26.03.2021 వరకు బడ్జెట్ సమావేశాలు నిర్వహించుకోబోతున్నాము. బడ్జెట్ మీద మాట్లాడేటప్పుడు, తరువాత పద్దుల విషయంలో మాట్లాడేటప్పుడు చాలా విషయాలు మాట్లాడవచ్చు.

స్పీకర్ ఛైర్ మీద కూడా aspersions cast చేస్తూ, మీరు ఇట్లా చేయకూడదు, అట్లా చేయకూడదు అనడం అనేది సరైన పద్ధతి కాదు.

(అంతరాయం)

తమరు వారికి మాట్లాడే అవకాశం ఇచ్చారు. వారు మాట్లాడేటప్పుడు వారికి కేటాయించబడిన సమయాన్ని గుర్తు కూడా చేశారు. ఏ సబ్జెక్ట్ మీద మాట్లాడాలని అనుకున్నారో ఆ సబ్జెక్ట్‌ని కన్‌సైజ్ చేసుకుని చెప్తారు. ప్లాట్‌ఫామ్ స్పీచ్‌లాగా మాట్లాడడానికి అవకాశం శాసనసభలో ఉండదు. సభ్యుల సంఖ్య, సభా నియమాలు, సంప్రదాయాల ప్రకారం బిజినెస్ జరిగే విధంగా ముందుకు పోతాము. వారు మాట్లాడిన తరువాత మేము కూడా సమాధానం చెప్పాల్సి ఉంటుంది. అధికార పక్షం నుండి ఇంకా ఇద్దరు ముగ్గురు సభ్యులు మాట్లాడాల్సి ఉంది. కానీ, నేడు క్యాబినెట్ నిర్వహించుకోబోతున్నందున మేము వారికి రిక్వెస్ట్ చేశాము. రాష్ట్రంలో కరోనా సమస్య కూడా మరలా పెరుగుతున్నది. ఇతర సమస్యలు కూడా ఉన్నాయని అంటే, వారు సరే అన్నారు. అదే విధంగా తమరు కేటాయించిన సమయంలో ఒకటి రెండు, లేక నాలుగు నిమిషాలు కావాలంటే ఇస్తారు. కానీ, సమయం ఇచ్చిన తరువాత కూడా అదే విధంగా మాట్లాడడం సబబు కాదు. మమ్మల్ని శాసనసభకు రావద్దని ముఖ్యమంత్రిగారిని చెప్పమనండి. అంటే ఇదేమిటండీ, నాకు అర్థం కాదు. మిమ్మల్ని శాసనసభకు రావద్దని ఎవరు చెప్తారండి? మీకు కేటాయించిన సమయాన్ని సద్వినియోగం చేసుకుని, సాంప్రదాయాలను పాటించి మాట్లాడండి. అంతే గాని మిమ్మల్ని శాసనసభకు రావద్దని అనమంటే, మేమెందుకు రావద్దని అంటామండీ? You are most welcome Mr. Vikramarka, we never say that. మీరు సభకు రావద్దని చెప్పే అవసరం మాకేముంటుందండి? You are casting aspersions on to the Speaker and also on the Leader of the House, which is not correct. We don't accept that. మిమ్మల్ని రావద్దని మేమెందుకు అంటామండీ? మీరు రండి. చక్కగా మాట్లాడండి. స్పీకర్‌గారు కేటాయించిన సమయాన్ని వాడుకోండి.

12.40 మ. **శ్రీ మల్లు భట్టి విక్రమార్క**:- అధ్యక్షా, అనేక అంశాలను సభ దృష్టికి తీసుకుని రావాలని ప్రతిపక్ష పార్టీ సభ్యునిగా నేను ప్రయత్నం చేస్తున్నాను. నేను చేప్పే అంశాలు రాష్ట్రప్రయోజనాల కోసమే తప్ప నా ప్రయోజనాల కోసం చెప్పేది కాదు. ముఖ్యమంత్రిగారు అన్నట్లు నేను ఎవరిని ఎలిగేషన్ చేయలేదు. Out of the way వెళ్లి నేను అన్‌పార్లమెంటరీ కూడా మాట్లాడడం లేదు. రాష్ట్రంలో ప్రగతికి సంబంధించి పెద్దగా ఏమి కనిపించడం లేదు. నేను అంతా చూశాను. రెండే రెండు అంశాలలో ఒకటి మద్యం అమ్మకాలలో, రెండు అప్పులు తెచ్చుకోవడంలో ప్రగతి కనిపిస్తున్నది. ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో ఖర్చు పెట్టిన డబ్బులకు నీళ్లు పారుతున్న ఎకరాలకు సంబంధించిన లెక్కను తీసుకుంటే చాలా వ్యత్యాసం ఉన్నది. అనాడు ఉన్న ప్రాజెక్టులను రీ-డిజైనింగ్ చేయకుండా అలాగే కొనసాగించినట్లయితే కేవలం 32వేల కోట్ల రూపాయలతో, 20లక్షల50 ఎకరాలకు మొదటి మూడు సంవత్సరాలలో నీళ్లు పారేవి. దానికి కూడా నష్టమే జరుగుతున్నది. రీ-డిజైన్ చేయడం కరెక్ట్ కాదని చెప్పాము. దానికి సంబంధించిన డి.పి.ఆర్.ను అడిగితే ఈ సభలో నాకు మాత్రమే కాదు అందరికి కూడా ఇస్తామని చెప్పారు. ఇంతవరకు డి.పి.ఆర్. ఇవ్వలేదు. మీద్వారా వారిని నేను మరొక్కసారి కోరుతున్నాను. ఈ విధంగా సభలో మూడవసారి అడుగుతున్నాను. వారు డి.పి.ఆర్. పంపిస్తామని హామీ కూడా ఇచ్చారు. ఆ డి.పి.ఆర్‌ను పంపించమని చెప్పండి.

ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్‌కు సంబంధించి, ఈ సబ్‌ప్లాన్ చట్టం స్పెషల్ అలాట్‌మెంట్ ఫండ్‌గా మార్చుకుని కొత్తగా చట్టం చేసుకుని రాష్ట్రంలో అమలు చేసుకుంటున్నాము. ఈ

విషయం వారికి కూడా తెలుసు. ప్లాన్, నాన్ ప్లాన్ కలిపి రాష్ట్రానికి ఉన్న యావరేజ్ లక్ష కోట్ల రూపాయలను ఖర్చు పెడుతూ వస్తున్నారు. ప్లాన్, నాన్ ప్లాన్ కలిపితే దాదాపు 15వేల కోట్ల రూపాయలు సంవత్సరానికి ఖర్చు పెట్టాలి. 7 సంవత్సరాలు కలుపుకుంటే దాదాపు లక్షా అయిదు వేల కోట్ల రూపాయలు దాకా ఖర్చు పెట్టాలి. ట్రైబ్స్‌కు సంబంధించి ప్లాన్, నాన్ ప్లాన్ కలిపి జనాభా నిష్పత్తి ప్రకారం 10శాతం ఎస్.టి. జనాభా ఉందనుకుంటే 70వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాలి. దాదాపు ఒక లక్షా డెబ్బై అయిదు వేల కోట్ల రూపాయలు 7 సంవత్సరాలలో దళిత గిరిజనులకు సక్రమంగా రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఖర్చు పెట్టి ఉండి ఉంటే తప్పకుండా వాళ్ల జీవితాలలో ఎప్పటికి వెలుగు నిండి ఉండేది. ఈ చట్టం తెచ్చుకున్నదే దాని కోసం, కానీ ఎందుకో రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా దీని మీద దృష్టిసారించి ఖర్చు పెట్టడం లేదని నేను చాలా స్పష్టంగా చెప్పదలచుకున్నాను. దానికి సంబంధించిన లెక్కలు రాబోయే బడ్జెట్ సమర్పించిన తర్వాత మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి ఇస్తాను.***1

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

(కొంత మంది అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

MR. SPEAKER:- Bhatti garu, it is too much.

(Addressing Sri Bhatti Vikramarka) ఎన్నిసార్లు అవకాశం ఇస్తారండీ. కూర్చోండి.

శ్రీ ఎమ్. రఘునందన్ రావు (దుబ్బాక):- అధ్యక్షా,

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- (శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని ఉద్దేశించి) మీరు ఇప్పుడొచ్చారండీ. చాలా సేపు మాట్లాడటానికి అవకాశం ఇచ్చాము. No, no, please. రఘునందన్ రావుగారు మీరు మాట్లాడదలచుకోలేదా?

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, తమరు రఘునందన్ రావుగారు మాట్లాడటానికి అవకాశం ఇచ్చారు. చాలా సార్లు మాట్లాడమని చెబుతున్నారు. వారికి మాట్లాడటం ఇష్టం లేకపోతే ముగించండి తర్వాత బిజినెస్‌కు వెళదాము.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు నుంచి అంతరాయం)

శ్రీ ఎమ్. రఘునందన్ రావు:- అధ్యక్షా,

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు నుంచి అంతరాయం)

MR. SPEAKER:- I am not allowing (శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని ఉద్దేశించి) మీరు ఇప్పుడొచ్చారు. చాలాసేపు మాట్లాడటానికి అవకాశం ఇచ్చాను. No more chance. I am not allowing. I have given sufficient time to him. అవేశపడడం కాదండీ ఇక్కడ. మీరు కూర్చోండి. రఘునందన్‌రావు గారు మాట్లాడండి.

శ్రీ ఎమ్. రఘునందన్ రావు (దుబ్బాక):- అధ్యక్షా, తొలిసారి శాసనసభ్యునిగా ఎన్నికైన తర్వాత రాష్ట్ర గవర్నరు గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో నాకు మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు మీకు, ప్రసంగించినందుకు మా సోదరి తెలంగాణ గవర్నరుగారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, సభ ఆర్డర్‌లో లేకపోతే మొదటిసారి వచ్చిన మాలాంటి సభ్యులకు ఇబ్బందిగా ఉంటుంది.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు నుంచి అంతరాయం)

MR. SPEAKER:- Please cooperate.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- అది కాదు శ్రీధర్‌బాబు గారూ, కొంచెం ఆగండి.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని అడగసాగారు)

Are you dominating me? ఎందుకండీ అంత ఆవేశం? I have given sufficient time. Actually 10 minutes was given, he spoke for 25 minutes. రాజగోపాల్‌రెడ్డిగారు ఈ ఆవేశం కోసం కాదండీ ఇక్కడ సభ పెట్టుకున్నది. గంటల తరబడి మాట్లాడుతామంటే సభ్యులు చాలా మంది ఇక్కడ ఉన్నారు.

(INTERRUPTIONS)

1*** Expunged from the records as per the orders of Hon'ble Speaker.

భట్టిగారూ.....

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, తమరు భట్టిగారికి 22 నిమిషాల సమయం మాట్లాడటానికి ఇచ్చారు. 22 నిమిషాల సమయం తర్వాత ఇంకా రెండు నిమిషాలు మాట్లాడారు. అధికార పార్టీ సభ్యులు కూడా చాలా మంది ఉన్నారు కాబట్టి వారికి కూడా అవకాశం ఇవ్వాల్సి వస్తుంది. తమరు నిర్ణయించినట్లు రఘునందన్‌రావుగారిని మాట్లాడమన్నారు. వారు మాట్లాడకపోతే తర్వాత బిజినెస్‌కు వెళ్లాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- భట్టి గారూ, Last one minute, no extension.

(అధికారపార్టీ సభ్యులందరూ లేచి అంతరాయం చేయసాగారు)

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, ఇదెక్కడి అన్యాయం? They cannot question the Speaker's decision like that. They cannot dictate to the Speaker like this. They cannot do this Sir.

(Addressing the Members from treasury benches) Are you dictating the Speaker? What is this? What is this Sir..

MR. SPEAKER: Please cooperate.

(అధికారపార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ టి. హరీష్ రావు (సిద్ధిపేట్) :- గౌరవ స్పీకర్‌గారికి మా మనవి ఏమంటే, మీ పట్ల ఈ రకంగా వాళ్లు వ్యవహరించి, ఛైర్‌ను...... వారికి కేటాయించిన సమయం పది నిమిషాలు. మీరు 25 నిమిషాలు మాట్లాడటానికి అవకాశం ఇచ్చారు. మూడుసార్లు ఒక్కొక్క నిమిషం చొప్పున అవకాశం ఇచ్చారు. మూడుసార్లు వాళ్లు సద్వినియోగం చేసుకోకుండా వారు ఈ రకంగా వ్యవహరించడం కరెక్ట్‌కాదు. ఇక్కడ వంద మంది సభ్యులున్నారు. సభ అంటే ఒక నలుగురు వ్యక్తులకు సంబంధించినది కాదు. సభలో ఉండే ప్రతి సభ్యునికి సమానమైన హక్కు ఉంటుంది. కానీ ఈ రోజు అక్కడ నలుగురు సభ్యులు నిలబడి మీరు వారికి కేటాయించిన సమయం కంటే మూడింతలు సమయం ఎక్కువ మాట్లాడారు. నాలుగుసార్లు మీరు అదనంగా సమయం ఎక్కువ ఇచ్చిన తర్వాత కూడా ఈ రకంగా వారు మీ పట్ల దురుసుగా ప్రవర్తించడం అనేది చాలా దురదృష్టకరం. మీరు దయచేసి వారి ఒత్తిడికి తలొగ్గితే ఇక్కడ ఉండే సభ్యులందరికి అన్యాయం జరుగుతుంది.

12.50 మ. ఈరోజు సభ సజావుగా జరగాలి గాని ఈ రకమైనటువంటిది కరెక్ట్ కాదు. దయచేసి మీరు ఒత్తిడికి లోను కాకుండా సభలో ఉండే అందరి సభ్యుల యొక్క హక్కులను కాపాడే విధంగా, ప్రభుత్వాన్ని కూడా మీరు దృష్టిలో పెట్టుకొని ఈ రకంగా మీరు సమయం ఇవ్వకూడదని మీ ద్వారా మేము విజ్ఞప్తి చేస్తున్నాం. This is not correct. వారికి ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేదు. వారికి ఇంకా నాలుగు అవకాశాలున్నాయి. రేపు బడ్జెట్ మీద గాని, పద్దుల మీద గాని, అప్రాప్రియేషన్ మీద గాని వారు మాట్లాడవచ్చు. వాళ్లు ఏదైనా చెప్పాలనుకుంటే, మిగతా సందర్భాలలో మాట్లాడాలి. ఉన్నదే నలుగురు. మొత్తం ఇంత పెద్ద సభను హైజాక్ చేసే విధంగా వ్యవహరించడం మంచిది కాదు. రాజగోపాల్‌రెడ్డి గారు మీ పట్ల వాడిన భాష ఏదైతే ఉందో, మీ మీద వారు చేసినదానికి భేషరతుగా క్షమాపణ చెప్పాలి. మొదట వారు క్షమాపణ చెప్పిన తర్వాత భట్టిగారు మాట్లాడాలి. భట్టీ గారు కూడా డెప్యూటీ స్పీకర్‌గా పని చేశారు. This is not the way. భట్టి గారు ముందు భేషరతుగా క్షమాపణ చెప్పిన తర్వాతనే వారు ఇంకో విషయం మాట్లాడాలి తప్ప, లేకపోతే దీనిని మేము అంగీకరించము అధ్యక్షా.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- (అపోజిషన్ పార్టీని ఉద్దేశించి) మీ సభ్యులే మీకు డిస్టర్బ్ చేస్తున్నారు. ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- క్షమాపణ చెప్పడానికి మేము ఏమి తప్పు చేయలేదు అధ్యక్షా. అపారమైన గౌరవం తమరి కుర్చీ మీద, ఈ సభ మీద ఉంది. మేము ఎక్కడా తప్పు మాట్లాడలేదు. అన్‌పార్లమెంటరీ ల్యాంగ్వేజ్ అంతకంటే మాట్లాడలేదు. ఈ రాష్ట్రంలో గిరిజనులు పోడు భూముల విషయంలో పెద్ద ఎత్తున ఆందోళన చెందుతున్నారు. ఇదే నిండు సభలో ముఖ్యమంత్రిగారు అనేక సందర్భాలలో పోడు

భూములకు సంబంధించిన సమస్యను పరిష్కారం చేస్తాను, కుర్చీ వేసుకుని అక్కడికే అధికారులను తీసుకువచ్చి పరిష్కరిస్తానని గత రెండు సంవత్సరాల నుంచి చెబుతున్నారు. ఇంతవరకు ఆ సమస్యను పరిష్కరించలేదు. దానిపైన ముఖ్యమంత్రి గారు వెంటనే స్పందించి, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని మీ ద్వారా వారిని కోరుతున్నాను.

ITIRకి సంబంధించి, రాష్ట్రప్రభుత్వం తరపున కేంద్రం నుంచి అవసరమైతే అన్ని పార్టీలను పిలిచి మీరు కూర్చోపెట్టి అఖిలపక్షం ఈ రాష్ట్రానికి రావలసిన హక్కులను కాపాడుకుందాం, మనకు 15 లక్షల ఉద్యోగాలు వస్తాయి, పెద్ద ఎత్తున నిధులు వస్తాయి, మీరు మమ్మల్ని కూడా పిలవండి. ఎందుకంటే మేము ఇచ్చినవాళ్లం. మనం కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొద్దాం. అలాగే విశాఖ ఉక్కు గురించి ఆంధ్రాలో పెద్దఎత్తున ఉద్యమం జరుగుతోంది. మన దగ్గర బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ.......

(ఇంతలో మైక్ కట్ చేయడం జరిగింది.)

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- రఘునందన్ రావు గారు, మీరు మాట్లాడకపోతే హౌస్ క్లోజ్ చేస్తానండీ.

శ్రీ ఎం. రఘునందన్ రావు :- అధ్యక్షా, శాసన సభ్యుడిగా నేను ఎన్నికైన తర్వాత రాష్ట్రగవర్నర్ గారి ప్రసంగం పట్ల ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి అవకాశం కల్పించినందుకు సభాపతిగా మీకు, మా సోదరిగా, తెలంగాణ ఆడపడుచుగా, ఈ రాష్ట్ర గవర్నర్‌గా ఉభయ సభలను ఉద్దేశించి మాట్లాడినటువంటి గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గవర్నర్ గారి ప్రసంగం తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి, తెలంగాణ రాష్ట్ర సాధనకోసం జరిగినటువంటి అనేక ఆత్మ బలిదానాలకు భిన్నంగా ఉండటమనేది కొంత బాధాకరం. నేను ఈ పదం ఎందుకు వాడుతున్నానంటే, మన పొరుగున ఉన్న మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల లోపల జాతీయగీతం పాడిన పిదప, ఆయా రాష్ట్రాల సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే రీతిలో ఆ రాష్ట్రాల శాసనసభ లోపల గవర్నర్ గారి ప్రసంగం తర్వాత ఆ రాష్ట్రాలకు సంబంధించిన గీతాలు ఉండేవి. ఆరు దశాబ్దాల పోరాట ఫలితం తరువాత సిద్ధించిన మన తెలంగాణ రాష్ట్రంలో మన రాష్ట్రీయ గీతమైన 'జయ జయహే తెలంగాణ జనని జయకేతనం'... అనే గీతాన్ని గవర్నర్ గారు, జాతీయ గీతం తరువాత వినిపించి ఉంటే ఇంకొంత బాగుంటుందనేది నేను ఈ సభ ద్వారా రాష్ట్రప్రభుత్వానికి తెలియజేయవలసిన అంశం.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించి, ఈ రాష్ట్ర ప్రజలకి ఒక కొత్త దశ లభించిందని భావించడం జరిగింది. కాని దశ ఉన్నప్పటికీ కూడా ఈ ప్రభుత్వం ఎక్కడో కొన్ని సందర్భాలలో దిశలేని రీతిలో తన ప్రభుత్వాన్ని నడిపిస్తున్నట్లు అనిపిస్తోంది. దీనివల్ల ప్రజల శ్రమ శక్తి, మేధా సంపత్తిని నిర్వీర్యం చేయడం వల్ల ప్రజలంతా మరొక ఉద్యమం వైపు అడుగులేస్తున్నట్లు ప్రజలు భావిస్తున్నారు. ఉదాహరణకు నిన్న రాష్ట్రగవర్నర్ గారు ఇచ్చిన ప్రసంగంలో ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్‌లో, నిర్మాణంలో ఉన్నటువంటి అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసినట్లు వారు పేజి నెం.11 పాఠంలో చదవడం జరిగింది. నేను ముఖ్యమంత్రి గారి సొంత జిల్లా నుంచి మొన్నటి వరకు నీటిపారుదల మంత్రి, ప్రస్తుత ఆర్థిక మంత్రిగా ఉన్న జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చాను. మా జిల్లాలో ఉన్న రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ అనే ఈ మూడు ప్రాజెక్టుల నిర్మాణ విషయంలో భూనిర్వాసితులకు ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కో రకమైన నష్ట పరిహారం చెల్లించినట్లు కొంత ప్రజల నుంచి నిరసన కార్యక్రమాలు ఉన్నాయి. ఒక్కరే ముఖ్యమంత్రి గారు, ఒక్కరే కలెక్టర్ గారు, ఒక్కరే ఆర్డీఓ గారి జ్యూరిస్‌డిక్షన్‌లో నిర్మితమవుతున్న రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ ఈ మూడు ప్రాజెక్టుల మధ్య రేట్ల విషయంలో కొంత వ్యత్యాసంతోపాటు తహశీల్దారు దగ్గరి నుంచి జిల్లా కలెక్టర్ వరకు వివిధ కేసులలో శిక్ష వేసినప్పటికీ కూడా పోలీస్ పహరీ లోపల పూర్తిగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి చెల్లించకుండా మల్లన్న సాగర్ నిర్వాసితుల పట్ల పోలీసులు highhanded behaviorని కోర్టు కూడా పలు దఫాలుగా తప్పు పట్టినటువంటి విషయాన్ని మీ ద్వారా రాష్ట్రప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను. మల్లన్నసాగర్ ముంపు గ్రామాల ప్రజలకి పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని ఈ సందర్భంగా

తెలియజేస్తున్నాను. ఏ రకంగానైతే రంగనాయక సాగర్, కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్ట్ పరిధి లోపల పేమెంట్ చేశారో, అదే రీతిలో మల్లన్నసాగర్ ముంపు గ్రామాల ప్రజలకి ఆర్ ఎండ్ ఆర్ ప్యాకేజి అవులు చేయాలని మీద్వారా ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా ముఖ్యమంత్రి గారి నియోజవర్గానికి పక్కనే ఉన్న గంధమల్ల ప్రాజెక్టుకు సంబంధించి 3 సంవత్సరాల క్రితం పేపర్లో ఇచ్చిన నోటిఫికేషన్‌లో భూసేకరణ విషయంలో 4.2 టిఎంసిలకు సంబంధించి పబ్లికేషన్స్ ఇవ్వడం జరిగింది. కాని దీని కెపాసిటిని పెంచుతూ 9.8 టిఎంసిలు చేసినట్లు నిన్న గవర్నర్ గారి ప్రసంగంలో దానిని ప్రచురించడం జరిగింది. గంధమల్ల రిజర్వాయర్ మా పొరుగునే ఉంటుంది కాబట్టి ఇప్పటి వరకైతే అక్కడ ఎక్కడా పని జరిగినట్లు కనబడటం లేదు. అది 4.2 టిఎంసిలా? 9.8 టిఎంసిలా? ఎంత భూసేకరణ జరిగిందనే విషయంలో మీ ద్వారా ఈ సభకి సరైన ఫిగర్స్ ఇవ్వాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం విషయంలో అనేక మాటలు చెప్పింది. గౌరవ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు గారు 2014 జూన్ నెలలో కొత్తగా ఈ రాష్ట్రం ఏర్పాటైనప్పటి నుంచి కొత్త రాష్ట్రమైన తెలంగాణ రాష్ట్రం లోగోతో ఇప్పటి వరకు ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వకపోవడమనేది కొంత బాధాకరం. ఈ విషయంలో ముఖ్యమంత్రి గారు ఒక నిర్ణయం తీసుకుని సంక్షేమ పథకమైన రేషన్ కార్డుని ప్రజలకు అందజేయాలని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. మరో సంక్షేమ పథకమైన ఆసరా పెన్షన్ విషయంలో రెండవసారి తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన డిసెంబర్ 2018 నుంచి ఇప్పటి వరకు ఒక కొత్త ఆసరా పెన్షన్ కూడా ఇవ్వకపోవడమనేది ఈ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి మీద్వారా తీసుకువెళ్లాలని అనుకుంటున్నాను. ఇటీవల జరిగిన కొన్ని సమావేశాలలో గౌరవ టీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులే కళ్యాణలక్ష్మి గురించి మాట్లాడినట్లు కొన్ని దినపత్రికలలో వచ్చింది. కళ్యాణలక్ష్మి అనే మంచి పథకం యొక్క ఫలితాలు పెళ్లి అయిన తర్వాత వారికి పిల్లలు పుట్టిన తర్వాత కూడా ఆ కళ్యాణలక్ష్మి చెక్కులు ఇంకా తమకు చేరడం లేదని కొంతమంది గౌరవ టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులే బాధపడినట్లు సభలలో మా దృష్టికి వచ్చింది. ఆ విషయాన్ని మీ ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

1.00 మ. గత సభలో గౌరవ ముఖ్యమంత్రిగారు నాటి భాజపా సభ్యుడైన కిషన్‌రెడ్డిగారిని ఉద్దేశించి మాట్లాడుతూ, FRBMని 3 శాతం నుంచి 3.5 శాతానికి కేంద్ర ప్రభుత్వం పెంచినట్లైతే రైతు రుణమాఫీని ఏకకాలంలో లక్షరూపాయలు చేస్తామని నాడు గౌరవ ముఖ్యమంత్రిగారు చేసిన సూచనని గౌరవ కిషన్‌రెడ్డిగారు మన్నించి కేంద్ర ప్రభుత్వానికి ఒప్పించి FRBMని 3శాతం నుంచి 3.5 శాతానికి పెంచి తీసుకువచ్చింది వాస్తవం, తమరి ద్వారా ఈ విషయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయాలనుకుంటున్నాను. FRBM 3.5 శాతానికి పెరిగిన మాట నూటికి నూరు శాతం వాస్తవం. అయితే FRBM 3శాతం నుంచి 3.5 శాతానికి పెరిగిన తరువాత కూడా రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని చెప్పిన రైతు రుణమాఫీ ఇంకా పూర్తి కాలేదనేది గౌరవ స్పీకర్‌గారి ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

లా అండ్ ఆర్డర్ విషయానికి వచ్చినట్లైతే గతంలో అనేక ఉద్యమాలు చేసినటువంటి గడ్డ, అనేక ఉద్యమ వ్యతిరేక శక్తులకి ఎదురొడ్డి నిలిచిన ఈ గడ్డలో తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తరువాత మా సొంత జిల్లాలో, ముఖ్యమంత్రిగారి సొంత జిల్లాలో రాష్ట్రం వచ్చిన నాటి నుంచి ఈరోజు దాకా ఎప్పుడూ చూసినా Section-30 of Police Act, Section-144 24 గంటలు అమలులో ఉంటున్నాయి. తెలంగాణ రాష్ట్రం పోరాడి తెచ్చుకున్నది మన హక్కులు సాధించడం కోసం, ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవించడం తప్పా? Section-30 of Police Act, Section-144 అనేది 24 గంటలు ముఖ్యమంత్రిగారి సొంత జిల్లాలో అమల్లో ఉంచడమనేది బాధాకరం, ఇలాంటి ఆంక్షలు తొలగించాలని తమరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇకపోతే వరంగల్‌లో పూజారి హత్య దగ్గరి గురించి మొదలుకుంటే ఈ మధ్య జరిగిన వామన్‌రావు దంపతుల హత్య విషయంలో గాని, భైంసాలో నాలుగు సంవత్సరాల బాలికపై లైంగిక జరిగిన అత్యాచారం విషయం గురించి తమరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి లా అండ్ ఆర్డర్ విషయమనేది

పూర్తిగా రాష్ట్రప్రభుత్వ నియంత్రణలో ఉండే అంశం కాబట్టి, మరికొంత కఠిన చర్యలు తీసుకోవాలి, ఎందుకంటే సిసి టీవీలు ఏర్పాటు చేస్తున్నాం, కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేస్తున్నాం, షీ-టీమ్స్‌ను ఏర్పాటు చేస్తున్నాం, నేరాలను నియంత్రిస్తున్నామని చెబుతున్నటువంటి మన రాష్ట్ర ప్రభుత్వానికి చిన్న చిన్న పిల్లల మీద జరుగుతున్న అఘాయిత్యాలు, ప్రశ్నించే గొంతులు లేదా కేసులు వేస్తున్న అడ్వకేట్ల మీద పట్టపగలే నడిరోడ్లపై హత్య జరుగుతున్నాయి, ఇది బాధాకరం, మన ప్రభుత్వానికి శోభనివ్వదని తమరి ద్వారా రాష్ట్రప్రభుత్వం దృష్టికి తీసుకురాదలచుకున్నాను. ఇకపోతే నాకంటే ముందు మాట్లాడిన కొంత మంది గౌరవ సభ్యులు మాట్లాడారు, కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పనిచేస్తోంది, కేంద్ర ప్రభుత్వం ఇతరత్రా హక్కులను తొలిగిస్తుందని మాట్లాడారు. ఇందాక పెద్దలు గౌరవ ముఖ్యమంత్రిగారు దానికి క్లారిటి ఇచ్చినట్లు నేను భావిస్తున్నాను. ఈ సభ పరిధిలో లేనటువంటి అంశాలను చర్చించడం గౌరవ సభ్యులకు తగదని నేను మీ ద్వారా వారిని కోరుతున్నాను.

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 105 అడుగుల డా బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఈరోజు వరకు ఏర్పాటు కాలేదు. దాని విషయంలో గౌరవ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వానికి సూచనలు బాగుండేదనేది నా విజ్ఞప్తి. పంజగుట్ట చౌరస్తా నుంచి తొలగించిన డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం విషయంలో నాకంటే ముందు మాట్లాడి కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేయాలని చూసిన గౌరవ సభ్యులు దానిపై రాష్ట్ర ప్రభుత్వానికి కొన్ని సూచనలు ఇచ్చి ఉంటే బాగుండేదనేది నా అభిప్రాయం. రాష్ట్రగవర్నర్ గారి చేత కూడా కొంత వరకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర మంత్రివర్గం ఇచ్చిన తీర్మానాన్ని లేదా ప్రతిని రాష్ట్ర గవర్నర్ గారి ద్వారా చదివించిన సందర్భంలో గతంలో ఉన్న బ్రిటిష్ సర్కార్, నైజాం సర్కార్, ఆంధ్రాపాలకుల సర్కార్ కంటే కూడా క్లిష్టమైన పరిస్థితులు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో వస్తున్నాయి. ఇది బాధాకరం. ఎలాంటి ఆంక్షలు లేని తెలంగాణ రాష్ట్రం రావాలని, ఆ దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను. మంత్రివర్గ సమావేశంలో ఎందుకు అనవసరమైన విషయాలు వచ్చాయో నాకు తెలియదు కానీ, కేంద్ర ప్రభుత్వం ఎక్కడా కూడా రిజర్వేషన్ల విషయంలో గానీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాజెక్టుల విషయంలో గానీ ఈ రాష్ట్రహక్కులకి భిన్నంగా ఎక్కడా కూడా ప్రవర్తించడంలేదు. రాష్ట్రప్రభుత్వానికి లేదా తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీకి సంబంధించిన గౌరవ పార్లమెంట్ సభ్యులు కేంద్రంలో ఉన్నారు. ప్రతిపక్ష సభ్యులు కూడా కేంద్ర ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణలు చేసే ప్రయత్నం చేస్తున్నారు. నాడు ఐటిఐఆర్ ప్రకటన చేసిన రోజు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును వాయిదా వేయాలనే ఒక కుట్రతో చేశారు తప్పా, నిజంగా ఆరోజు అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వానికి ఐటిఐఆర్ ప్రాజెక్టు ఇవ్వాలనే ఉద్దేశం ఉంటే 2004వ సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన యుపిఏ-1 ప్రభుత్వం 2014 చివరి వరకు, ఐటిఐఆర్ ప్రాజెక్టు గురించి కేవలం ప్రకటనలకు మాత్రమే పరిమితమైందని తమరి ద్వారా మమ్మల్ని ఆరోపించాలని అనుకుంటున్న మిత్రులందరికి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

నిజంగా తెలంగాణ రాష్ట్రప్రభుత్వానికి ఐటిఐఆర్ ప్రాజెక్టు కావాలనే ఉద్దేశం ఉంటే రాష్ట్రప్రభుత్వం అఖిల పక్షాలను కేంద్రం వద్దకు తీసుకుని వెళితే మీ గొంతుకి మా గొంతును కలిపి ఐటిఐఆర్ ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి మేము సహకరిస్తామని గౌరవ స్పీకర్‌గారి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం ఏరకంగానైనా కూడా వివక్షణ చూపించడం లేదు. The BJP Government at the Center will undoubtedly extend the benefits that are legitimately due to the State.

(INTERRUPTIONS)

అధ్యక్షా, కొత్తగా తొలిసారిగా సభకి వచ్చిన సభ్యుడు మాట్లాడుతుంటే సీనియర్లు సభాసాంప్రదాయలను గౌరవించాల్సిన పెద్దలు ఈ విధంగా interrupt చేయడం అనేది భావ్యం కాదని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు మాట్లాడిన మాటలు అనేక సందర్భాల్లో ఈ సభకు సంబంధం లేని అంశాలు, రిజర్వేషన్ల అంశం ఈ సభకు సంబంధం లేనిది. కేంద్ర ప్రభుత్వం ఎక్కడా కూడా రిజర్వేషన్లను తొలగిస్తామనేది చెప్పలేదు.

MR.SPEAKER:- Please conclude.

శ్రీ యం.రఘునందన్ రావు:- అధ్యక్షా, మా మీద చేసిన ఆరోపణలకు సమాధానం ఇస్తూ మీ ద్వారా ముగిస్తాను అధ్యక్షా, ఈ సభకు సంబంధంలేని అంశాలు, అనవసరంగా కేంద్ర ప్రభుత్వానికి ఆడిపోసుకునే అంశాలను దయచేసి మసిపూసి మారేడుకాయ చేసి మభ్యపెట్టవద్దని అటు ప్రతిపక్ష నాయకులకి, నా కంటే ముందు మాట్లాడిన గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా తెలియజేస్తు, తొలిసారి ఈ శాసనసభకు వచ్చిన నాకు మల్లన్నసాగర్ ప్రాంత ప్రజలకు సంబంధించిన, దుబ్బాక ప్రాంత ప్రజలకు సంబంధించన కష్టాలను మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసే అవకాశం ఇచ్చిన మీకు కృతజ్ఞతలు తెలియజేస్తు, మా సోదరి మా ఆడపడచు తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గారు తెలియజేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను. జైహింద్, జై భారత్.

MR. SPEAKER:- Now, the House is adjourned for Lunch.

(The House then adjourned at 01.06 PM for Lunch)

2.20 మ. (భోజన విరామం అనంతరం సభ మధ్యాహ్నం 2.20 గంటలకు పునఃప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR. SPEAKER:- Discussion is over on Motion of Thanks on Address made by the Governor. Now, I request the Hon'ble Chief Minister to give reply on Motion of Thanks on Address made by the Governor.

శ్రీ కె. చంద్రశేఖరరావు:- అధ్యక్షా, గౌరవ నీయులైనటు వంటి గవర్నర్ గారు ఉభయ సభలనుద్దేశించి చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో గౌరవ శాసన సభ్యులు శ్రీ గువ్వల బాలరాజు గారు, శ్రీమతి గొంగిడి సునీత గారు, శ్రీ అహ్మద్ పాషా ఖాద్రీ గారు, శ్రీ భట్టి విక్రమార్క గారు, శ్రీ రఘునందన్ రావు గార్లు పాల్గొన్నవారందరికీ నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

పాషా ఖాద్రీ గారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కొన్ని విషయాలు సభ దృష్టికి తీసుకొచ్చారు. వాటన్నింటినీ కూడా తప్పకుండా ప్రభుత్వం పరిశీలిస్తుందని నేను మనవి చేస్తున్నాను. వారొక ముఖ్యమైన విషయం చెప్పారు. గత వారం రోజుల నుంచి కరోనా కేసుల పెరుగుదల కనిపిస్తోంది, దానికి తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ విషయంపై ప్రభుత్వం పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటుంది, ఎప్పటికీ ఒక కన్నేసి ఉంటుంది. అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం. గతంలో చాలా పకడ్బందీగా ప్రభుత్వం వ్యవహరించింది కాబట్టే దేశ పరిస్థితి కంటె మన తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చాలా మెరుగ్గా ఉంది. నిన్న గవర్నర్ గారి ప్రసంగంలో స్పష్టంగా చెప్పాం. ఇప్పుడు కూడా పూర్తి స్థాయిలో కరోనాను అదుపులో ఉంచడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కొన్ని రెసిడెన్షియల్ స్కూల్స్, హాస్టల్స్‌లో, మంచిర్యాల జిల్లాలోని ఒక పాఠశాలలో కొంచెం ఎక్కువ కేసులు వస్తే వెంటనే సమీక్ష చేశాం. చీఫ్ సెక్రటరీ, హెల్త్ సెక్రటరీలు నేడు ప్రధానమంత్రి నిర్వహిస్తున్నటువంటి వీడియో కాన్ఫరెన్స్‌లో ఉన్నారు. ఇక్కడ రిప్లై ఉంది కాబట్టి నేను అందులో పాల్గొనలేకపోయాను. ఇప్పుడిప్పుడే ఆ వీడియో కాన్ఫరెన్స్ ముగుస్తోందని అనుకుంటున్నాను. కేంద్రం నుంచి ఎప్పటికప్పుడు మనకు సూచనలు వస్తున్నాయి. అన్ని శక్తులు ఉపయోగించి ఈ కరోనాను అదుపులో ఉంచడానికి ప్రయత్నం చేస్తున్నాం.

వారు చాలా విషయాలు చెప్పారు. గతంలో కూడా నేను చాలా హామీలు ఇచ్చాను. అనీసుల్ గుర్బా కానీ, మైనారిటీ స్కూల్ బిల్డింగ్స్ రెంట్ విషయం, ఫలక్‌నుమా గోల్కొండ జూనియర్ కాలేజీల విషయాలు కానీ, అజ్మీర్ రుబాత్ , పాతబస్తీ ప్రజలకు ఇళ్లు ఇచ్చే విషయం చెప్పారు. ప్రభుత్వాసుపత్రులలో వెంటిలేటర్స్ సంఖ్య పెంచాలని చెప్పారు. చాలా గణనీయంగా పెంచాం, సరిపడా ఉన్నాయి. వారు చెప్పిన అంశాల మీద ప్రభుత్వం తప్పకుండా దృష్టి సారిస్తుందని, ప్రజలకు తగిన న్యాయం చేస్తామని పాషా ఖాద్రీ గారికి మనవి చేస్తున్నాను.

నూతన సెక్రటేరియట్ భవన నిర్మాణం జరుగు తున్నందున అక్కడ అప్పటికే ఉన్న ప్రార్థనా మందిరాలు డెమాలిష్ కావడం జరిగింది. వాటిని అదే స్థలంలో

పునరుద్ధరిస్తామని చెప్పాము. అవి హిందూ దేవాలయాలు కావచ్చు, ముస్లింల మసీదులు కావచ్చు, ఇతర మతాల వాళ్లవి కావచ్చు, ఇచ్చిన మాట ప్రకారం వాటిని పునర్నిర్మాణం చేసి ఇస్తాము. దీంట్లో ఎటువంటి అనుమానం అవసరం లేదని మనవి చేస్తున్నాను.

మిత్రులు రఘునందన్ గారు మాట్లాడుతూ కొన్ని విషయాలు చెప్పారు. ఆయన సభకు కొత్తగా వచ్చారు. పెన్షన్స్ ఇవ్వలేదని చెప్పారు. అది కరెక్టు కాదు. చాలా గణనీయమైన సంఖ్యలో పెన్షన్స్ పెంచి ఇచ్చాం. ఎందుకంటే 2014కి ముందు ఈ రాష్ట్రంలో చాలా తక్కువ పెన్షన్స్ ఉండేవి, కేవలం 29 లక్షలుండేవి. ఇప్పుడు 39 లక్షల పైచిలుకు పెన్షన్స్ ఉన్నాయి. అప్పటికి ఇప్పటికి చాలా వ్యత్యాసం ఉంది. పెన్షన్స్ చాలా ఇచ్చాం. ఆరోజు పెన్షన్ క్రింద నెలకు రూ.200లు ఇస్తే, ఈరోజు రూ.2016 ఇస్తున్నాం. ఇది లోకమంతటికీ తెలుసు. This is ten times more. 29,21,828 పెన్షన్స్ ఆరోజు ఉంటే, ఈరోజు రాష్ట్రంలో 39,36,520 పెన్షన్స్ ఉన్నాయి. 2018 తర్వాత కొత్తగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి 3,59,974 మంది పెన్షన్స్ ఇవ్వడం జరిగింది. ఇంకా అనేక దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయి. తప్పకుండా వాటిని పరిష్కారం చేస్తాం.

రేషన్ కార్డుల గురించి వారు చెప్పారు. పేద ప్రజలను పూర్తి స్థాయిలో ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఉంది. గతంలో 1,15,991 మెట్రిక్ టన్నుల బియ్యం ఇచ్చే వారు. ప్రతి ఒక్కరికీ నాలుగు కిలోలు ఇచ్చేవారు. కుటుంబానికి 20 కేజీలని పరిమితి పెట్టారు. కానీ ఇప్పుడు ప్రతి ఒక్కరికీ 6 కేజీలు ఇస్తున్నాం. రాష్ట్రంలో ఇది అందరికీ తెలుసు. గౌరవ సభ్యులకు కూడా తెలుసు. ఇప్పుడు 1,78,360 మెట్రిక్ టన్నుల బియ్యం పరిమితిలేకుండా ఇస్తున్నాం. కుటుంబంలో ఎందరు సభ్యులున్నా, 20 కేజీలు, 30 కేజీలని పరిమితిలేకుండా ఎందరుంటే అందరికీ అపరిమితంగా ఇస్తున్నాం.

గంధమల్ల ప్రాజెక్టు భూసేకరణ విషయం చెప్పారు. భూసేకరణ విషయంలో గౌరవ సభ్యులు ఒక విషయం గమనించాలని కోరుతున్నాను. హైదరాబాదులో ఇచ్చే భూసేకరణ రేటు, వరంగల్‌లో ఇచ్చే భూసేకరణ రేటు పల్లెసీమల్లో ఇవ్వరు. ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వం తెచ్చిన చట్టాలను అనుసరించి, వారు విధించిన నిబంధనలను పాటిస్తూ భూములు నష్టపోయిన వారికి నష్టపరిహారం ఇవ్వడం జరుగుతోంది. వారెవ్వరికీ కూడా ఎటువంటి నష్టం చేయం. ఎవరైనా వెళ్లి పరిశీలించుకోవచ్చు. గజ్వేల్ టౌను ప్రక్కన మరొక గజ్వేల్ నిర్మాణం చేస్తునట్లుగా, ప్రత్యామ్నాయ సిటీలా, సుమారు ఏడున్నర వేల ఇళ్లతో, ఇండియాలో ఎక్కడా లేని విధంగా వారికి అద్భుతమైన కాలనీని నిర్మించి ఇస్తున్నాం. నిర్వాసితులు ఎవరైతే ఉన్నారో వారందరికీ ఇవ్వడం జరుగుతోంది. ఇంకొక విషయం ఇక్కడ గమనించాలి. ఇదొక కార్యక్రమం క్రింద తీసుకొని, పాపం కొందరు కొన్ని రాజకీయ ప్రయత్నాలు చేస్తుంటారు. ఎస్ఆర్ఎస్‌పి తర్వాత అత్యంత భారీ నీటి సామర్థ్యం ఉన్న ప్రాజెక్టు మల్లన్నసాగర్ ప్రాజెక్టును 50 టిఎంసిల సామర్థ్యంతో నిర్మిస్తున్నాం. పాత నిజామాబాదు జిల్లాలో, తమరు ప్రాతినిధ్యం వహించే బాన్సువాడ కూడా దాని అంతర్భాగంగా ఉంటుంది. అక్కడికి కూడా సాగునీరు పోవలసి ఉంటుంది. ఇటు భువనగిరి, ఆలేరు ప్రాంతాలకు సాగునీరు పోవలసి ఉంటుంది. చాలా చాలా ప్రాంతాలకు అదొక పెద్ద వనరుగా ఉంటుంది. కొన్ని గ్రామాలు అందులో మునిగిపోతున్నాయి. ఈ పార్టీ, ఆ పార్టీ తేడా లేకుండా అదేదో ప్రపంచంలో మేము మాత్రమే నీటిపారుదల ప్రాజెక్టులు కడుతున్నట్లుగా, టిఆర్ఎస్ గవర్నమెంటు మాత్రమే వాళ్లను ముంచేస్తున్నట్లుగా అందరూ వెళ్లి నానా యాగీ చేశారు. పాపం వాళ్లు కష్టపడ్డారు కానీ అది ఫలించలేదు. యాగీ చేయడం ఒక్కటే కాదు, దుర్మార్గం ఏమంటే, దాదాపు 371 కేసులు on one single project వేశారు. గవర్నమెంటు ఫైట్ చేసింది, విజయవంతంగా దాని నిర్మాణం పూర్తి అవుతోంది. Almost by June, అది కంప్లీట్ అవుతుంది. నిర్వాసితులను పూర్తిగా సంతృప్తిపరచే విధంగా దేశంలో మరే రాష్ట్రంలో ఇవ్వని విధంగా అద్భుతమైన ప్యాకేజీ ఇచ్చి, ఎక్కడా నిర్మించి ఇవ్వని విధంగా మంచి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సౌకర్యం కల్పించి వాళ్లను ఆదుకుంటున్నాం. ఇంకా కూడా ఆదుకుంటాం. తప్పకుండా వారి సమస్యలు పరిష్కారం చేస్తామని మనవి చేస్తున్నాను.

రాష్ట్ర గీతం గురించి రఘునందన్ గారు అడిగారు. ఇప్పటికి రాష్ట్రగీతం లేదు. "జయ జయహే తెలంగాణ" రాష్ట్ర గీతం కాదు. దాన్నెవ్వరూ అధికారికంగా ఇంకా ప్రకటించలేదు. రాష్ట్ర గీతం మనం రాసుకున్నప్పుడు తప్పకుండా పాడే ప్రయత్నం చేద్దాం. దాంట్లో ఎవ్వరికీ డౌట్స్ అవసరం లేదు.

మిత్రులు భట్టి విక్రమార్క గారు మాట్లాడారు. గౌరవ సభ్యులు గువ్వల బాలరాజుగారు, శ్రీమతి గొంగిడి సునీత గారు ప్రభుత్వ పథకాలను ప్రశంసిస్తూనే కొన్ని సలహాలు కూడా ఇచ్చారు. తప్పకుండా వాటన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటాం.

2.30 మ. భట్టి విక్రమార్కగారు మాట్లాడుతూ రాష్ట్రంలో రెండే రెండు పెరుగుతున్నాయి, మిగతావేవీ పెరగడం లేదని చెప్పడంతోబాటు వారు మూడు విషయాలు చెప్పారు. ఒక విషయం గురించి నేను డెమొక్రటిక్ ఫోరంలో చాలా స్పష్టంగా చెప్పాను. గవర్నర్ గారు గవర్నమెంటు రాసిచ్చింది చదివారని భట్టిగారు అన్నారు. గవర్నమెంటు రాసిచ్చింది చదవకపోతే భట్టి విక్రమార్క గారు రాసిచ్చింది చదువుతారా? ఈ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన దగ్గిరి నుంచి గవర్నర్లు రాష్ట్రకేబినెట్ ఆమోదించిన డాక్యుమెంటునే చదువుతారు. ఇదేం కొత్త పద్ధతి కాదని గతంలో కూడా ఈ విషయం చెప్పాను. అయినా సరే వారు పదే పదే అవే విమర్శలు చేస్తున్నారు, అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను. ఆ విధంగా గవర్నర్ గారు ప్రభుత్వం యొక్క బ్రాడ్ అవుట్‌లైన్ చెబుతారు. గత ఆరు సంవత్సరాల సమీక్షను గవర్నర్ గారు చాలా చక్కగా చెప్పారు. వారు చాలా వ్యంగ్యంగా బుక్కు చాలా పెద్దగా ఉన్నదని అన్నారు. మేం చేసింది చాలా పెద్దగా ఉంది కాబట్టి బుక్కుపెద్దగానే ఉంటుంది, దానికి ఓపిక కావాలి, వినేవాళ్లకు కూడా ఓపిక కావాలి. ఆ ప్రజాస్వామిక ఇంగితముంటే అది సరిగ్గా అర్థమవుతుంది. ఒక అభిప్రాయాన్ని మనసులో బలపర్చుకొని పాక్షిక ధోరణితో ఉంటామంటే అది అలాగే అర్థమవుతుంది. దానికి మేం చేయగలిగింది ఏం లేదు. వాస్తవానికి మేం చేసిన అభివృద్ధిలో చెప్పింది చాలా తక్కువ. బడ్జెట్ బుక్కులో చాలా విషయాలుంటే నేనే చాలా సరళీకరించి చెప్పాల్సిన అవసరమున్నందున చెప్పాను. అది వారియొక్క ప్రజాస్వామిక పరిణతి. దానికి నేను చేయగల్గింది ఏం లేదు.

ఇంకొొక రెండు విషయాల గురించి భట్టి గారు చెప్పారు. రాష్ట్రంలో రెండు బాగా పెరుగుతున్నాయని అన్నారు. అవి ఒకటి అప్పులు పెరుగుతున్నాయని చెప్పారు. వారు అధ్యయనం చేస్తారా, పరిశీలన చేస్తారా లేదంటే ప్రతిపక్షం కాబట్టి అలవోకగా అలాగే మాట్లాడతారా లేదంటే ఏది మాట్లాడినా చెల్లుతుంది అనుకుంటారా అనేది వారి విజ్ఞతకు వదిలేస్తున్నాను. ఇప్పుడు పార్లమెంటులో జరుగుతున్న బడ్జెట్ సమావేశాలలో కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ మంత్రిగారు సబ్‌మిట్ చేసిన ఎకనామిక్ సర్వే కావచ్చు ఇతరత్రా రిపోర్ట్స్ కావచ్చు లేదంటే గౌరవ పార్లమెంటు సభ్యులు అడుగుతున్న ప్రశ్నలకు సమాధాన రూపంలో కావచ్చు రిపీటెడ్‌గా రిటన్ రిపోర్టు పార్లమెంటులో ప్లే చేయడం జరిగింది. అది ఏమిటంటే భారతదేశంలో ఉండే రెండు, మూడు బెస్ట్ ఫిస్కల్ ప్రుడెన్స్ ఫైనాన్షియల్ డిసిప్లీన్ మెయింటెయిన్ చేస్తున్న రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం ఒకటి మాత్రమే కాకుండా అద్భుతమైన రాష్ట్రంగా ఉన్నది. పరిమితికి లోబడి తెలంగాణ రాష్ట్ర అప్పులున్నాయి, at the same time capital expenditure అత్యధికంగా ఈ దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ఖర్చు పెడుతున్నది తెలంగాణ రాష్ట్రమని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటుకు ఇచ్చిన నివేదికలో చెప్పింది, there are reports, ఇది నా కవిత్వం కాదు. ఇవన్నీ పత్రికలలో కూడా పబ్లిష్ అయ్యాయి కానీ భట్టి విక్రమార్క గారికి తెలియదా లేదంటే వారు పాపం పర్యటనలో ఉన్నారేమో? వారి దృష్టికి ఎందుకు రాలేదో నాకైతే తెలియదు. వారికి తెలిసి కూడా చెప్పకూడదని అనుకున్నారేమో నాకైతే తెలియదు. భట్టి విక్రమార్క గారు ఒకటే విషయంలో చాలా సంతోషాన్ని వ్యక్తం చేశారు. నేను వారిని గతంలో కూడా వేడుకున్నాను. ఎందుకో వారి ప్రేమ మాకు అందడం లేదు. గతంలో నేను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా చాలా అంశాల గురించి డెబ్భై, డెబ్భై అయిదు నిమిషాలు ఇదే సభలో మాట్లాడే వాడిని. ఎప్పుడు కూడా మంచి, చెడు రెండూ చెప్పాలి. అప్పుడే పబ్లిక్ కూడా అప్రిషియేట్ చేస్తారు. దీని గురించి వారికి పదే పదే చెప్పినప్పటికీ వారు ఎందుకో గమనంలోకి తీసుకోవడం లేదు. దాని ద్వారా మా ప్రభుత్వానికొచ్చే నష్టం తక్కువ వారి పార్టీకొచ్చే నష్టం ఎక్కువ. అందుకే మంచి, చెడు రెండూ

కలిపి చెప్పాలి. ఇంత గొప్ప ప్రజాస్వామిక వేదికలో భట్టి విక్రమార్క గారు మాట్లాడుతున్నప్పుడు మంచిని అభినందించి ఇంకా సప్లిమెంటేషన్ చేస్తే బాగుంటుందనే సలహాలు ఇస్తే జనం కూడా హర్షిస్తారు. కానీ మేం విమర్శించే పద్ధతిలోనే పోతాం, మాకు ఇంకొకటి లేదంటే అది వారికి మంచిది కాదని నేను సలహా ఇస్తున్నాను. మేం ఘంటాపదంగా ఇక్కడ చెప్పిందేమంటే ఎలక్ట్రానిక్ డివైజెస్ పెట్టి ప్రదర్శన ఇచ్చాము. ఇరిగేషన్, వ్యవసాయం విషయంలో మా ప్రభుత్వానికుండే కమిట్‌మెంటు, మేం అవలంభించిన పద్ధతి చాలా స్పష్టంగా కుండ బద్దలు కొట్టినట్లుగా చెప్పాము. రీ డిజైనింగ్ మేం చేశాము, చేస్తున్నామని చెప్పాము. ఇంకా కూడా చేస్తాము. ఇది వారికి ఎందుకు నచ్చడం లేదంటే వారి బండారం బయట పడుతుందని నచ్చడం లేదు. వారు చెయ్యలేని పనిని మేం చేశాము. నేను రుజువులతో సహా చెబుతాను. మన శాసనసభలో ఫిజికల్ వెరిఫికేషన్ కోసం కూడా చాలా కమిటీలు ఉన్నాయి చూసుకోవచ్చు. కాగ్ రిపోర్ట్స్ ఉంటాయి దాంట్లో పరిశీలన చేసుకోవచ్చు. దాని ద్వారా అన్ని బహిర్గతమవుతాయి. ఆరోజు సమైక్య పాలకులు భయంకరమైన వివక్ష తెలంగాణమీద చూపిన విషయం మనకు తెలుసు. ఈ శాసనసభలో ఇక్కడున్న మంత్రులు, అందరం గొంతెత్తి, గళమెత్తి ప్రజాక్షేత్రంలో కావచ్చు అనేక వేలు, లక్షల మంది పాల్గొన్న బహిరంగసభలలో కావచ్చు లేదంటే శాసనసభ వేదిక మీద కూడా కుండ బద్దలు కొట్టినట్లుగా చెప్పాము. తప్పకుండా తెలంగాణ రాష్ట్రం వస్తది, వచ్చిన తరువాత దీనిని సరిచేస్తం, కరెక్టు పంథాలో ముందుకు తీసుకెళతాం, కోటి ఎకరాల మాగాణిగా తెలంగాణ రాష్ట్రాన్ని తయారు చేస్తామని చెప్పిన విధంగా వందకు వంద శాతం తూచా తప్పకుండా అదే ఆచరణలో మేం ముందుకు పోతున్నాము. ఎవరు ఏం చెప్పినా ఆ మార్గాన్ని వీడమని మనవి చేస్తున్నాను. Because we are determined to achieve certain goals. ఆ గోల్స్ తప్పనిసరిగా అచీవ్ చేసి ప్రజల ముందు పెడతాం. ప్రజలే అంతిమ న్యాయ నిర్ణేతలు. నేను చాలా గర్వంగా చాలా సంతోషపడుతూ నాడు ఉద్యమ నాయకునిగా నేడు ఈ రాష్ట్ర శాసనసభలో లీడర్ ఆఫ్ ద హౌస్‌గా చెబుతున్నదేమంటే it is a fact on record. ఇది స్టోరీ కాదు. ఈ యాసంగిలో ఇప్పుడు కొనసాగుతున్న పంట. 2014లో తెలంగాణ రాష్ట్రంలో సాగుచేయబడింది 12 లక్షలా 23వేల ఎకరాలు. Today Telangana State stands No.1 in the Country in Second Crop Paddy Cultivation. ఇప్పుడు ప్రస్తుతం 52 లక్షలా 28వేల ఎకరాలలో వరినాట్లు వేసి ఆ వరిచేలు నిలబడి ఉన్నాయి. అంటే ఎక్కడ 12 లక్షలు ఎక్కడ 52 లక్షలు. దీని గురించి భట్టి విక్రమార్క గారు చెప్పరు. తెలంగాణ రాష్ట్రం వరిసాగులో నెంబర్ వన్ అయితే నెంబర్ టు తమిళనాడు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏ నాయకులైతే తెలంగాణ ప్రజలకు వ్యవసాయం చెయ్యరాదని చెప్పారో ఏయే వేదికల మీద మాట్లాడారో ఆ రాష్ట్రం ఇప్పుడు కేవలం 20 లక్షల ఎకరాల సాగులో అంటే మూడవ ర్యాంకులో ఉన్నది. మనం ఏ రాష్ట్రం నుంచి విడిపోయామో ఆ రాష్ట్రం కంటే దాదాపు రెండున్నర రెట్లు ఎక్కువ వరినాట్లు మన తెలంగాణ రాష్ట్రంలో పడ్డాయని నేను గర్వంగా మనవిచేస్తున్నాను. ఎందుకంటే మేం వ్యవసాయాన్ని ప్రోత్సహించాం, ఈ రియాలిటీ ఊరికే మాటలతో, ఉపన్యాసాలతో రాదు. చాలా కష్టం చేస్తేనే ఇది సాధ్యమవుతుంది తప్ప అంత ఈజీ కాదు. గత ప్రభుత్వాల హయాంలో నీళ్లు పారినా పారకపోయినా నీటి తీరువా ముక్కు పిండి వసూలు చేశారు. నీటి తీరువాకి సంబంధించి రూ.141 కోట్ల బకాయిలుంటే నేనే రద్దు చేయడం జరిగింది. కానీ మేం సాగునీటిని పారించుకుంటూ నీటి తీరువాని ఎత్తేయడం జరిగింది. There is no Neeti Theeruva in this State. అది గత పాలకులకు మాకు ఉన్న తేడా.

వాస్తవానికి వ్యవసాయానికి ఉచిత విద్యుత్తును డా.వై.యస్.రాజశేఖర్ రెడ్డిగారే ప్రారంభించారు. మేం చేశామని చెప్పము. మేం అలా డబ్బా కొట్టుకోము. ఉచిత విద్యుత్తును వారు ప్రకటించారు. కానీ విద్యుత్తు సరఫరా అందకుండా అది ఉత్త కరెంటు కిందనే పోయేది. గతంలో విద్యుత్తు ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు ఉండదో భగవంతుడికే తెలుసు. ఇప్పుడు అలాంటి పరిస్థితి పూర్తిగా తారుమారైందనేది ప్రజలకు తెలుసు. నేను మాట్లాడే మాటలు ఇక్కడి సభ్యులే కాదు తమరి ద్వారా మాధ్యమాల ద్వారా ప్రజలు కూడా లైవ్ ద్వారా వింటున్నారు. మేం చెప్పేది కరెక్టా కాదా

అనేది వారు నిర్ణయిస్తారు. ఇప్పుడు అంటే మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 24 గంటలు నాణ్యమైన విద్యుత్తును నిరంతరాయంగా సరఫరా చేస్తున్నాము. ఇంకా గర్వంగా చెప్పేదేమంటే ఉమ్మడి రాష్ట్రంలో అత్యధిక విద్యుత్తు వినియోగం (పీక్ లోడ్) అంటే 23 జిల్లాల రాష్ట్రం ఉన్నప్పుడు combined Andhra Pradesh peak record was 13,135 M.Ws. విద్యుత్తు శాఖ మంత్రిగారు ఈరోజే ఉదయం సమీక్ష చేశారు. ఆనాటికంటే కూడా ఇప్పుడు మనం ఇంకొక 500 మెగావాట్లు నాణ్యమైన విద్యుత్తును ఎక్కువ సరఫరా చేస్తున్నాము. గత పాలకుల హయాంలో ఇన్వర్టర్లు, కన్వర్టర్లు, స్టెబిలైజర్లు, జనరేటర్లు ఉండేవి. కానీ ఇప్పుడు అవి వెతుకుదామంటే కూడా కనిపించవు. మేం ఉచిత విద్యుత్తును నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్తును అన్‌లిమిటెడ్‌గా సరఫరా చేస్తున్నాము. అంటే అధికారిక కనెక్షన్‌లు ఉండేవి ఉంటాయి. ఉదాహరణకు వరద కాలువకు సంబంధించిన మిత్రులు భట్టి విక్రమార్క గారు, కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు గారు, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి గారు చొప్పదండి ఎమ్మెల్యే గారు ఉన్నారు. వరద కాలువ మీద వందలు, వేల మోటార్లు రైతులు పెట్టుకుంటారు. గతంలో వరద కాలువలు ఒట్టిబోయి ఉండేవి. ఇప్పుడు దానిని రిజర్వాయర్‌గా మార్చాము.

2.40 మ. ఎప్పుడు కావాలంటే అప్పుడు రైతులు ఇట్ల ఒత్తితే నిండేటట్లుగా 1.5టిఎంసి కెపాసిటి రిజర్వాయర్‌గా మార్చి అద్భుతంగా అక్కడ విద్యుత్తు సరఫరా చేస్తున్నాం. నా దగ్గరకు విద్యుత్తు అధికారులు వచ్చి, సార్ దానిమీద మోటార్లు పెట్టుకున్నారు అన్నారు. అంటే, పెట్టుకోనివ్వవయ్యా పాపం రైతులు ఎకరం, రెండు ఎకరాలు ఉంటే పని చేసుకుంటారు. బ్రతుకుతారు కదా, వారిదేమైనా పాకిస్థానా, ఇంకో దేశమా వారిని డిస్టబ్ చేయకుమని చెప్పాం.

కాకతీయ కాలువ మీద కూడా వేల మోటార్లు పెట్టుకున్నారు, నీళ్లు ముందుకు పోవట్లేదని నాకు చెప్పారు. వాటిని కూడా మీరు డిస్టబ్ చేయకండని చెప్పి, పరిమిత గంటలని చెప్పి, ఆ గంటల్లోనే వాడుకొమ్మని చెప్పాను. వాళ్లు మన రైతాంగమనే చెప్పాను. అంటే, రైతాంగం ఎడల ఇంత లిబరల్‌గా ఉన్నాం. అప్పుడేమో మోటార్లు వరద కాలువలో తోసేసేది. వరద కాలువ రైతులు నా మాటలు వింటున్నారు. ఇవన్నీ నిజాలు కాదా? ప్రజా క్షేత్రంలో వారికి తెలుసు. ఈరోజు మేము వారికి అవి కూడా లిబరల్‌గా పెట్టాం. సూర్యాపేట జిల్లాలోకి కాకతీయ కాలువ వస్తదని ఎవరైనా కల కన్నామా అధ్యక్షా. అక్కడకు నీళ్లు తీసుకుపోవడానికి దానిమీద సుమారు రెండువేల కోట్లు ఖర్చు పెట్టాం. ఆ కాలువ ఈరోజు నిండు గర్భిణిలాగా నాలుగున్నర, ఐదు మాసాలపాటు నిరాటంకంగా పారుతోంది. వీటన్నింటి ఫలితంగా యాసంగిలో తెలంగాణ మొత్తంమీద 58 లక్షల ఎకరాలు సాగు చేయగలుగుతున్నాం. ఆనాడు 12 లక్షలు ఉంటే ఈరోజు 58 లక్షల ఎకరాలు సగర్వంగా సాగు చేస్తున్నాం.

అధ్యక్షా, రేపు ఆర్థిక శాఖామంత్రి గారి బడ్జెట్ ప్రసంగంలో చాలా విషయాలు వస్తాయి. భట్టి విక్రమార్క గారి కోరిక కూడా నెరవేరుతుంది. కొత్త విషయాలు లేవు కదా అంటే గవర్నర్ ప్రసంగంలో కొత్త విషయాలు ఉండవు. బ్రాడ్ ఆవిష్కరణ ఉంటుంది. ఏమి చేసింది రాష్ట్రం, ఏమి చేయబోతోంది అనే అప్రోచ్ ఉంటుంది తప్ప వివరాలు అన్నీ రేపు ఆర్థిక మంత్రి గారి బడ్జెట్ ప్రసంగంలో వస్తాయి. వారు పాలిహౌజ్ గురించి, తమరి గురించి కూడా ప్రస్తావించారు. తమరు వ్యవసాయ మంత్రిగా ఉన్నప్పుడే చెప్పారని చెప్పారు. Yes, it is a fact. తమరు చెప్పారు, తమరు అమలు కూడా చేశారు. ఆ ప్రోగ్రాం చాలా విజయవంతంగా జరిగింది. వాళ్లకు మాకు పోల్చుకుంటే నక్కకు, నాగ లోకానికి ఉన్న తేడా ఉంటుంది. మాకన్న ముందు 58 సంవత్సరాల సమైక్య పాలనలో ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి పాలీహౌజ్‌లు మొత్తం కలిస్తే 128 ఎకరాలు. ఈరోజు రాష్ట్రంలో ఉన్నటువంటి పాలీహౌజ్‌లు 1325 ఎకరాలు. అప్పుడు వారు సబ్సిడీ 50శాతానికే పెట్టారు. ఆ సబ్సిడీ మేము ఇప్పుడు 75 నుండి 100 శాతం వరకు ఇస్తున్నాం. అప్పుడు వారు ఒకటే ఎకరానికి పరిమితి పెట్టారు. తమరు మంత్రిగా ఉన్నప్పుడే ఆ పరిమితిని మూడు ఎకరాలకు పెంచాం. ఈ విధంగా మంచి exotic vegetables పండాలి. స్వచ్ఛమైన పంటలు పండి, రైతులు లాభాలు ఆర్జించాలని చెప్పి 1325 ఎకరాలకు తీసుకొని పోయాం. దీనిని ఇంకా కూడా పెంచే ప్రయత్నం చేస్తామని చెబుతున్నాను. డ్రిప్, స్ప్రింక్లర్స్ గురించి కూడా వారు

ప్రస్తావించారు. 6,72,700 ఎకరాలకు ఇచ్చాం. వారు 50శాతం సబ్సిడీ ఇచ్చారు. మేము 80శాతం సబ్సిడీ ఇతరులకు, 100శాతం ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చాం. తమరు ఉన్నప్పుడే ఆ కార్యక్రమానికి రూపకల్పన చేసి తమరే ఇంప్లిమెంట్ చేశారు, ఆ విషయం తమరికి తెలుసు. ఈవిధంగా వారికి మాకు ఎక్కడా పోలిక ఉండదు. వారి కాలంలో ఉన్నట్లుగానే ఉందని వారు అనుకుంటున్నారు. వారు ఆ భ్రమల నుండి బయటకు రావాలని నేను భగవంతున్ని ప్రార్థిస్తున్నాను. గుణాత్మకమైనటువంటి పెరుగుదల చేశాం. అది ఏ రంగమైనా కావచ్చు, అది ఇరిగేషన్ కావచ్చు, ఇంకొకటి కావచ్చు నేను ముందు ముందు ప్రస్తావిస్తాను. ఈవిధంగా అవి కొనసాగుతున్నాయి. ఆ కార్యక్రమాలను మేము ఆపలేదు. రేపు ఆర్థిక మంత్రి గారి ప్రసంగంలో ఫాం మెకనైజేషన్‌లో మేము ఏమి చేయబోతున్నాం అనేది బహుశా ఈరోజు క్యాబినెట్ అప్రూవ్ చేస్తే రేపు శాసనసభ ముందు పెడతారు. ఈ రకంగా ఇవన్నీ కూడా చేసుకుంటూ పోయాం.

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన గురించి వారు కరెక్ట్‌గా చెప్పారు. కాకపోతే రూ.960కోట్ల భారం మొత్తం మామీదనే ఉందన్నట్లుగా చెప్పారు, అది కరెక్ట్ కాదు. రూ.960కోట్లు మొత్తం క్వాంటం, అందులో రాష్ట్రప్రభుత్వం 50శాతం వాటా ఇవ్వాలి. అది ఇవ్వాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చాం, ఇస్తున్నారు. బహుశా ఈ ఆర్థిక సంవత్సరం చివరి లోపల అవి చేస్తారు. అందులో ఎటువంటి ఇబ్బంది లేదు.

అలాగే వారు రైతు రుణమాఫీ గురించి ప్రస్తావించారు. ఎందుకో, ఏమో అందులో వారు రెండు రకాలుగా అట్టర్‌ఫ్లాఫ్ అవుతున్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ చేస్తామని ప్రకటించింది. మేము లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పాం. వారు రెండు లక్షలు ఇస్తామన్న నినాదం ఒట్టిగానే పోయింది, ప్రజలు వారిని నమ్మలేదు. మేము లక్షనే ఇస్తామని చెప్పినా కూడా ప్రజలు మమ్మల్నే గెలిపించారు. ఎందుకంటే ప్రజలకు మామీద ఉన్న నమ్మకం, విశ్వాసం. అందులో మేము చేస్తామని చెప్పిన పద్ధతిలో, ఒక పద్ధతి పెట్టుకున్నాం. ఆ పద్ధతి ప్రకారం చేస్తున్నాం. రూ.25వేల వరకు ఎంతమందికైతే రుణాలు ఉండెనో, దాదాపు వారు మూడున్నర లక్షల నుండి నాలుగు లక్షల వరకు ఉండవచ్చు. ఆ రైతులకు ఇప్పటికే గత సంవత్సరమే మాఫీ చేశాం. మిగిలిన వారి గురించి రేపు ఆర్థిక మంత్రి గారు బడ్జెట్ ప్రసంగంలో చెబుతారు. రుణమాఫీ చేస్తామని చెప్పాం, వంద శాతం చేస్తాం. భట్టి విక్రమార్క గారు దాని గురించి ఏమి రంది పడవద్దు. సుభిక్షంగా చేస్తాం. కానీ, వారు మాత్రం చేయరు. వారు ఎన్నికల ముందు చాలా రాష్ట్రాల్లో చెప్పారు. పంజాబ్‌లో చెప్పారు, చేయలేదు సున్నా పెట్టారు. చత్తీస్‌ఘడ్‌లో చెప్పారు, చేయలేదు. రాజస్థాన్‌లో చెప్పారు, చేయలేదు. మధ్యప్రదేశ్‌లో కూడా చెప్పారు, అక్కడ కూడా చేయలేదు. ఇది వారి యొక్క పద్ధతి. మేము గతంలో చెప్పిన విధంగా చేశాం. ఈసారి కూడా చెప్పిన విధంగా కచ్చితంగా వందకు వంద శాతం రైతు రుణమాఫీ చేస్తాం.

ఇంకో మాట కూడా నేను చెబుతున్నాను. వారు ఉన్నది లేనట్లుగా ఏదో చెప్పబోయారు. గత సంవత్సరం నేను ఇదే సభలో చెప్పాను. కిస్తీలుగా అంటే వాయిదా పద్ధతి రూపంలో చెల్లించడం ద్వారా రైతుల మీద ఎటువంటి వడ్డీ భారం పడకుండా వడ్డీ భారం వస్తే కూడా ప్రభుత్వమే భరిస్తుందని చెప్పాం, ఆ మాటకు కట్టుబడి ఉన్నామని కూడా నేను మనవి చేస్తున్నాను.

అలాగే పోడు భూముల విషయం వారు ప్రస్తావించారు. ఎవరూ ధర్నా చేయలేదు, నన్ను ఎవరూ అడగలేదు. మా గిరిజన మంత్రి గారు మిగతా గిరిజన శాసనసభ్యులు నా దృష్టికి తీసుకువస్తే, అవును ఇది 60 ఏండ్ల పాత పాపం మన నెత్తిన పడ్డది. ఆర్ఓఎఫ్ఆర్ అని కొన్నింటికి పట్టాలిచ్చి వారు చేతులు దులుపుకున్నారు, మనం అట్ల కాదు దీనిని సమగ్రంగా పరిష్కరించుకుందామని నేనే చెప్పాను. ఇది మామూలుగా పరిష్కారం కాదు. ఇందులో రెండు, మూడు రకాలుగా సమస్యలున్నాయి. ఏజెన్సీ ఏరియాలో ఉన్నటువంటి పోడు భూములున్నాయి. ప్లెయిన్ ఏరియాల్లో ఉన్నటువంటి పోడు భూములున్నాయి. అటవీ శాఖతో డిస్‌ప్యూట్ ఉన్నటువంటి పోడు భూములున్నాయి. కొంతమంది పట్టాదారులతో ఉన్నటువంటి పోడు భూములున్నాయి. ఇదొక పీటముడి లాగా ఉంది. అందుకే నేనే స్వయంగా ఆ ప్రాంతాలకు వస్తానని చెప్పాను. నేను ఒక్కడినే కాదు, దాదాపు

50శాతం క్యాబినెట్, అలాగే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రెవెన్యూ కార్యదర్శితో సహా మొత్తం ప్రభుత్వ యంత్రాంగం అంతా కలసి క్షేత్రస్థాయికి వెళ్లి దానికి ఒక ముగింపు తెద్దామని చెప్పాను. మేము చెప్పామంటే వంద శాతం చేస్తాం. గత సంవత్సరకాలం నుండి కరోనా దెబ్బతో ఈ రాష్ట్రం విలవిలలాడుతున్న విషయం మనందరికీ తెలుసు. మేము పోయి అక్కడ దర్బార్‌లు పెట్టి దానిని ఎక్కువ చేయడం అనేది కరెక్ట్ కాదు. అందువల్ల గిరిజనుల యొక్క పోడు భూముల విషయాన్ని పరిష్కరిస్తాం. ఇది చాలా జటిలమైన సమస్య. మాకు ధైర్యం, నిజాయితీ ఉంది కాబట్టి చెప్పాం. వందకు వంద శాతం దానిని పరిష్కారం చేసి చూపిస్తాం. దానిని రుజువు కూడా చేస్తాం. ఈ దేశంలో కొన్ని రాష్ట్రాలకు కూడా మేము ఆదర్శంగా ఉంటామని మనవి చేస్తున్నాను. ఈ విషయంపై తమరితో కూడా నేను చాలాసార్లు చర్చించాను. తమరి నియోజకవర్గంలో కూడా ఈ ఇష్యూ కొంత ఉంది. నిజమాబాద్ జిల్లాలో కూడా ఉంది. అది ఏజెన్సీ ఏరియా కాకపోయినప్పటికీ, అక్కడ కూడా ఈ సమస్య ఉంది. దానిని కూడా పరిష్కారం చేస్తాం.

అధ్యక్షా, ఇంకో విషయంలో భట్టి విక్రమార్క గారు హర్షిస్తారని నేను అనుకున్నాను. ఎందుకో ఏమో దానిలో కూడా వారికి మనసు రాలేదు. ఈ దేశంలో దళిత, గిరిజనులకు అన్యాయం జరిగిందని అందరికంటే ఎక్కువ నేను ఒప్పుకుంటాను. వారికి రెండు, మూడు రకాల సమస్యలు ఉన్నాయి. అన్నింటికి మించిన సమస్య స్టిగ్మా అధ్యక్షా. అంటరాని తనం అనే దరిద్రాన్ని ఏ పుణ్యాత్ములు తెచ్చారో గానీ, అది మనుషులను చాలా క్షోభకు గురి చేస్తుంది. ఆ విషయంలో నాకు సంపూర్ణమైన అవగాహన ఉంది. వాళ్లకు వెనుకబాటు తనం కూడా కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు. మన రాష్ట్రంలో కూడా అలంపూర్ నుండి కాగజ్‌నగర్ వరకు కావచ్చు. లేదు మన మధిర నుండి మదునూరు వరకు కావచ్చు. ఏ గ్రామానికైనా మనం కళ్లు మూసుకొని ర్యాండంగా వెళ్తూ మనం కారు ఆపి దిగి, మీ ఊర్లో నిరుపేదలు ఎవరంటే దళితులు అని చెబుతారు. ఇది అందరికీ బాధ కలిగించే విషయం. వారిని బాగు చేసే దిశగా పని జరగాలి, జరుగుతున్నది. ఇంకా కూడా ఎక్కువ జరగాలి. దానికి కూడా మేము కొన్ని కొత్త కార్యక్రమాలు తయారు చేశాం, రేపు బడ్జెట్‌లో కూడా వస్తుంది.

అధ్యక్షా, ఏ రాష్ట్రంలో కూడా లేని చట్టాన్ని ఇక్కడ తెచ్చాం. అది కూడా మేము డబ్బా కొట్టుకోము. మాకు అలవాటు లేదు. ఎందుకంటే మేము చేసిందే చెబుతాం. నిజాయితీగా మాట్లాడుతాం. ఎస్సీ సబ్ ప్లాన్ చట్టాన్ని తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే. దాంట్లో భట్టి గారు కూడా పాలు పంచుకున్నారు, ఆ విషయం నాకు తెలుసు. మేము అప్పుడు ఉద్యమంలో ఉన్నాం, బయట జర్నలిస్టు మిత్రులు నాకు చెప్పారు. అయితే ఎన్నికల వరకు లాక్కొచ్చి, ఎన్నికల ముందు తూతూ మంత్రంగా వారు చెప్పారు. అది అసమగ్రంగా ఉన్నవాటిని మేము మెరుగుపర్చడంతోపాటు శాసనసభ్యుల సమావేశం ఏర్పాటు చేసి అందరిని పిలిస్తే దానికి భట్టి గారు కూడా వచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన చట్టాన్ని చాలా మెరుగ్గా చేసి సబ్‌ప్లాన్ నిధులు ఖర్చు కాకపోతే తరువాతి సంవత్సరానికి క్యారీ ఫార్వర్డ్ కావాలని చట్టంలో పెట్టి దానికి చట్ట స్ఫూర్తిని ఇచ్చి ఆ చట్టాన్ని పటిష్టం చేశాం.

2.50 మ. రెండవది ఏ రాష్ట్రంలోనూ, ఆఖరికి కేంద్ర ప్రభుత్వం కూడా ఇటువంటి సమాచారం సభ్యులకు ఇవ్వదు. గౌరవ శాసన సభ్యులకు మొత్తం సబ్‌ప్లాన్ వివరాలు, అణాకాణీ లెక్కతో సహా, పెన్‌డ్రైవ్ రూపంలో మేము ఇస్తున్నాము. గత సంవత్సరం ఆ విధంగా ఇచ్చాము. కాని ఎక్కడ నుండి కూడా ఒక్క కంప్లయింట్ కూడా మాకు రాలేదు. భట్టిగారు పంపిస్తానన్నారు. పంపలేదు. వేరే ఎవరూ కూడా కంప్లయింట్ చేయలేదు. అప్పుడు అంతా బాగా జరుగుతున్నదని మేము అనుకుంటాము. నేను గర్వంగా చెబుతున్నాను. రేపు కూడా బడ్జెట్‌తో పాటు మళ్లీ ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ యొక్క వివరాలు, అణాకాణీ లెక్కలతో సహా గౌరవ సభ్యులందరి పరిశీలనకు ఇస్తాం. అందరూ వాటిని పరిశీలించవచ్చు. అందులో ఏవైనా తప్పులుంటే మాకు చెబితే, తప్పకుండా సవరణలు చేస్తాం. జరిగిన దాన్ని ఇంత ధైర్యంగా, ఇంత ట్రాన్స్‌పరెంట్‌గా సబ్‌ప్లాన్ నిధుల ఖర్చు విషయంలో ఈ దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇన్ని వివరాలు గౌరవ సభ్యులకు ఇవ్వరు. ఆ వివరాలను మేము వారికి అందిస్తున్నాము.

పెట్రోల్, డీజిల్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు అసలు పన్నులే వేయనట్లు, మేము మాత్రమే పాపాల భైరవులం అన్నట్లు వారు అభివర్ణించే ప్రయత్నం చేశారు. అప్పుడు వారు కూడా పన్నులు వసూలు చేశారు. రాష్ట్రప్రభుత్వానికి ఉండే ఆదాయంలో పెట్రోలు, డీజిల్ మీద వసూలు చేసే పన్ను కూడా ఒకటి. అది మాకు మీరు నేర్పిన విద్యే. 40, 45 ఏళ్లు మీరు వసూలు చేశారు, ఇప్పుడు మేము వసూలు చేస్తున్నాం. మీకు, మాకు అందులో తేడా లేదు. మీరు చాలా సార్లు పెంచారు, మేము ఒకే ఒక్క సారి, అది కూడా చాలా స్వల్పంగా పెంచాము. వాళ్ల కాలంలో పెట్రోలు 33 శాతం ఉండేది, మేము ఇప్పుడు దాన్ని 35 శాతానికి పెంచాము. 31 ఉంటే 45 చేయడమో, 30 ఉంటే 60 శాతం చేయడమో అట్లా చేయలేదు. Just only once in the whole tenure of the TRS Government - ఒకే ఒక్కసారి, అది కూడా చాలా స్వల్పంగా పెట్రోల్, డీజిల్ మీద ట్యాక్సుని పెంచాము. ఇబ్బడి ముబ్బడిగా పెంచి, ప్రజలను ఇబ్బందికి మేము గురి చెయ్యలేదు. అయినా ఆ విషయం పూర్తిగా మా చేతిలో ఉండదు. పెట్రోలు, డీజిల్ ధరల పెంపుదల గురించి తమకు తెలుసు, గౌరవ సభ్యులకు కూడా తెలుసు. భట్టిగారికి కూడా తెలుసు. మాకు కూడా కొంత వాటా ఉంటుంది తప్ప, అంతా కేంద్రం చేతుల్లో ఉంటుంది. అది మా సబ్జెక్టు కాదు. మేము రెండు, రెండున్నర శాతం మాత్రమే పెంచాం. అంతకుమించి మేము పెంచలేదు. ఇది అందరికీ తెలుసు. పెట్రోలు అంతకు ముందు 33 శాతం పన్ను ఉండగా, ప్రస్తుతం 35 శాతం ఉంది. డీజిల్ అంతకుముందు 25 శాతం ఉండగా, ఇప్పుడు 27 శాతం ఉంది. ఆ విధంగా మేము స్వల్పంగానే పెంచాము తప్ప, ఎట్ల పడితే అట్లా ఎడాపెడా, బాధ్యతారహితంగా పెంచలేదు. వారు మకరందం, పువ్వు అంటూ చాలా చెప్పారు. వారు చెప్పినట్లుగానే పువ్వుని బతికిస్తూ మేము మకరందం తింటున్నాం తప్ప, పువ్వుని చంపేసే పరిస్థితులు మేము చేయడం లేదు. కాబట్టి ఆ పాపం మాకు లేదు. ఆ విషయంలో కూడా వారికి క్లారిటీ ఇవ్వడం నా బాధ్యత కాబట్టి నేను మనవి చేశాను.

వారు అడ్వకేట్ దంపతుల హత్య గురించి కూడా ప్రస్తావించారు. అది చాలా బాధాకరం, జరగకూడదు. అది మంచిదని ఎవరరంటారు అధ్యక్షా? నేను ఒకటే మాట మనవి చేస్తున్నాను. మన రాష్ట్రంలో పోలీసు శాఖ ఇప్పటివరకు చాలా నిష్పక్షికంగా వ్యవహరించింది తప్ప, పాక్షికంగా వ్యవహరించలేదు. మాకు ఆ కల్చర్ లేదు. మన రాష్ట్రంలోనే లేదు. అదే విధానాన్ని మేము కొనసాగిస్తున్నాము. ఎన్నికల సందర్భంలో కూడా మేము పోలీసులతో మాట్లాడలేదు. మా అధికారం ఎక్కడా దుర్వినియోగం చేయలేదు. గత శాసనసభ ఎన్నికలు జరిగినప్పుడు 20, 25 రోజుల పాటు నేను ఏ పోలీసు అధికారికి ఫోన్ చేయలేదు. ఏ జిల్లా కలెక్టర్‌కి కూడా సింగిల్ ఫోన్ చేయలేదు. ఒక నిబద్ధతతో ఉండాలి. ప్రజా క్షేత్రంలో ప్రజల దీవెనలతో గెలవాలి కాని, ఏదో మాయచేసి గెలవకూడదని స్పష్టతతో ఉన్నాం కాబట్టి మేము ఆ పని చెయ్యలేదు. ఈ అడ్వకేట్ దంపతుల హత్య దురదృష్టకరం. నేను కూడా ఖండించాను. పోలీసులకు చాలా కచ్చితంగా, స్పష్టంగా చెప్పాం. ఇందులో ఎవరున్నా సరే వారందరినీ అరెస్టు చెయ్యమని చెప్పాం. ఇప్పటికే ఆరు మందిని అరెస్టు చేశారు. కుంట శ్రీనివాస్, చిరంజీవి, అక్కప్ప కుమార్, శ్రీనివాస్, వడారి లచ్చయ్య, వెండి వసంతరావు అనే పేరుగల నిందితులను అరెస్టు చేశారు. అందులో మా పార్టీకి ప్రమేయమే లేదు. అయితే ఇందులో మా పార్టీకి చెందిన మండల అధ్యక్షుడు ఉన్నాడు. అయితే వెంటనే అతడిని మా పార్టీ నుండి తీసివేశాం. అది మా గొప్పతనం. అందరూ ఇప్పుడు జైల్లో ఉన్నారు. మా పార్టీ వాళ్లు ఉన్న విషయం మేము దాచిపెట్టడం లేదు. పార్టీ నుండి మేము తొలగించడమే కాకుండా, ఈ రోజు వాళ్లు జైల్లో ఉన్నారు. తప్పకుండా ఆ కేసును పోలీసు శాఖ ఎటువంటి రాజీ లేకుండా, ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా, నిష్పాక్షికంగా పరిశీలిస్తుంది. నిందుతులు ఎవరైతే వారికి కఠిన శిక్ష విధించే విధంగా అన్ని చర్యలు తీసుకుంటాం తప్ప, ఇందులో వెనుకకు పోయే పరిస్థితి ఉండదని గౌరవ సభ్యులకు, భట్టివిక్రమార్కగారికి తెలియజేస్తున్నాను. ఇందులో ఎవరికీ ఎటువంటి ఆందోళన అవసరం లేదు.

ఇతర కొన్ని విషయాలు భట్టిగారు ప్రస్తావించలేదు. వాస్తవాలు వారికి ఇబ్బందిగా ఉంటాయి కాబట్టి

ప్రస్తావించలేదు. విద్యుత్తు విషయంలో మేము చాలా గొప్ప స్థాయిలో అభివృద్ధి చేశాము. అసలు ఊహించని విధంగా, పరిస్థితిని మొత్తం తలక్రిందులు చేశాము. విద్యుత్తు వారి పాలనలో తలసరి వినియోగం 1,110 యూనిట్లు. ఈ రోజు అది 2,071 యూనిట్లు. ఎక్కడి నుండి ఎక్కడికి పోయింది? అంతకుముందు అనుభవించిన కష్టాలకు, నేడు ఈ పెరుగుదలకు నక్కకు, నాగలోకానికి ఉన్నంత తేడా. సోలార్ పవర్ విషయంలో టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చేనాటికి కేవలం 71 మెగావాట్ల ఉత్పత్తి జరిగేది. ఈరోజు సోలార్ పవర్ ఉత్పత్తి మన రాష్ట్రంలో 4,840 మెగావాట్లు. ఇది వారికి కనిపించదు. ఇది అభివృద్ధి కాదు. స్థాపిత విద్యుత్తు సామర్థ్యం రాష్ట్రం వచ్చేనాటికి ఇది 7770 మెగావాట్లుగా ఉంటే, అది నేడు 16,240 మెగావాట్లకు పెరిగింది. అంటే రెట్టింపు కంటే కూడా ఎక్కువ. అదే విధంగా ట్రాన్స్‌మిషన్ కెపాసిటీ ఆరోజు 13,900 మెగావాట్లు ఉంటే, ఈరోజు అది 37,000 మెగావాట్లకు చేరింది. ఇది కూడా మేము అంగీకరించం, ఇది కూడా అభివృద్ధి కాదు అంటారు. 24 గంటల హై క్వాలిటీ పవర్ ఇస్తున్నాం. మోటర్ కాలదు, ట్యూబ్ కాలదు, బల్బు కాలదు, టి.వి. కాలదు, ట్రాన్స్‌ఫార్మర్లు కూడా చాలా తక్కువగా ఫెయిలయితాయి. అటువంటి నాణ్యమైన విద్యుత్తుని ఇవ్వడానికి కారణం 13,900 నుండి 37 వేల మెగావాట్లకు సామర్థ్యాన్ని పెంచుకోవడమే. ఇవి నేను చెబుతున్న లెక్కలు కావు. C.E.A., అంటే Central Electricity Authority అని ఒక ఆడిట్ సంస్థ ఉంటుంది. వారి దగ్గర అన్ని రాష్ట్రాల లెక్కలు ఉంటాయి. ఇది ఆ CEA వాళ్లు చెప్పిన లెక్క, కేంద్ర విద్యుత్తు శాఖ మంత్రి పార్లమెంటుకు ఇచ్చిన నివేదికలో ఈ వివరాలు ఉన్నాయి. ఇది మా స్టోరీ కాదు.

ఇక మంచినీళ్లసంగతి. ఈరోజు తెలంగాణలో మంచినీటి సమస్య లేదు. బిందెల ప్రదర్శనలు ఎక్కడా కనిపించవు. ఈ విషయం నేను లాస్ట్ సెషన్‌లో చెప్పాను, ఇప్పుడు కూడా చెబుతున్నాను. కాంగ్రెస్ పాలనలో 5670 గ్రామాలలో నీటి సరఫరా ఉండేది. అది కూడా ఉప్పు నీళ్లు. బోర్ల నీళ్లు ఇచ్చేవాళ్లు. ఈరోజు వందశాతం ప్రతి ఇంటికి శుద్ధి చేసిన, సురక్షిత జలాలు అందిస్తున్నాము. హైదరాబాద్ జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో ఉండే ధనవంతులు ఏ నీళ్లు తాగుతారో ఆదిలాబాద్ గోండు గూడెంలో, ఖమ్మం ఆదివాసి గూడెంలో, నిజామాబాద్ లంబాడీ తండాలో ప్రజలు కూడా అదే నీళ్లు తాగుతున్నారు. సోకాల్డ్ వాటర్ బాటిల్స్ కొనుక్కుని నీళ్లు తాగుతారు. వాటికంటే కూడా ఉత్తమమైన నీళ్లు మనం అందించే మిషన్ భగీరథ వాటర్ బాటిల్ మీద అందులో ఉన్న మినరల్స్ గురించి రాసి ఉంటుంది. ఆ విధంగా శుద్ధి చేసి, ప్రతిరోజూ టెస్టింగ్ చేసిన నీళ్లను ప్రజలకు పంపిణీ చేస్తున్నాము. ప్రతి రోజూ దాదాపు 70 చోట్ల ఈ టెస్టింగులు జరుగుతాయి. సురక్షితమైన, శుద్ధి చేయబడిన నీటిని ప్రతి ఇంటికి అందిస్తున్నాము.

3.00 మ.

మంచినీళ్ల కోసం వారు పదేళ్లలో రూ.4,198కోట్లు ఖర్చు చేశారు. మేము చెప్పిన స్టోరి కాదు, ఆడిట్ రిపోర్ట్. ఈ లెక్కలన్నీ శాసనసభలో ఉంటాయి. తమరు శాసనసభ కార్యదర్శిని ఆదేశిస్తే, వారు ఆ వివరాలను తీసి మీకు అందజేస్తారు. పది సంవత్సరాల్లో వారు పెట్టిన ఖర్చు, రూ.4,198కోట్లు అయితే, ఆరున్నర సంవత్సరాల్లో మేము రూ.32,500కోట్లు ఖర్చు చేశాము. వట్టిగా మాటలు, ఉపన్యాసాలు చెప్తే కాదు. మేము క్రమశిక్షణగా, అద్భుతంగా అమలు చేశాము. కాబట్టి, ఈరోజు మంచినీటి సమస్య తీరిపోయింది. అప్పుడు ఉన్న ఒహెచ్ఆర్స్‌కి సంబంధించి వారు 58 సంవత్సరాలకు కలిపి 17,769 ట్యాంకులు కడితే, మేము కేవలం ఐదు సంవత్సరాలలో 19,233 ట్యాంకులు కట్టాము. వెరసి ప్రస్తుతం రాష్ట్రంలో పాతవి కొత్తవి కలిపి మొత్తం ట్యాంకులు 37,002 ట్యాంకులు ఉన్నాయి. ఈ ట్యాంకులన్నింటి ద్వారా సురక్షితంగా నీటి సరఫరా జరుగుతున్నది. శాసనసభ్యులు శ్రీ గువ్వల బాలరాజు గారి నియోజకవర్గమైన అచ్చంపేటలో గుట్టల మీద 600 మీటర్ల పైన ఉన్న జనావాసాలకు కూడా నీళ్లు అందిస్తున్నాము. రాథోడ్ బాపూరావు గారి నియోజకవర్గమైన ఆదిలాబాద్ జిల్లాలో గుట్టల మీద ఉన్న రత్నాపూర్ గోండు తండాల్లో రోడ్లు కూడా లేని ప్రాంతంలో కూడా నీళ్లు ఇస్తున్నాం. అయితే, అక్కడక్కడా కొన్ని సమస్యలు చిన్నాచితకా ఉండవచ్చు. ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీమతి స్మితా సబర్వాల్ గారే ఆర్‌డబ్ల్యుఎస్ కార్యదర్శిగా వాటిని ఎప్పటికప్పుడు అధ్యయనం

చేస్తూ, పరిశీలిస్తూ ఉంటారు. గౌరవ సభ్యులెవరైనా సమస్యలను కార్యదర్శిగారి దృష్టికి తీసుకువచ్చినట్లైతే, వాటిని తప్పకుండా పరిష్కరిస్తాము.

గ్రామీణ ప్రాంతాల్లో గతంలో ఉన్న ఆర్‌డబ్ల్యుఎస్ సిబ్బందిని వంద శాతం బహిర్గత సిబ్బందిగా కన్వర్ట్ చేసి, నిర్వహణ కూడా వారి చేతుల్లోనే పెడతాము. పది సంవత్సరాల వరకు వారే పనులను నిర్వహిస్తారని కాంట్రాక్టర్లకు మేము నిబంధన పెట్టాము. ఆర్‌డబ్ల్యుఎస్ సిబ్బంది ద్వారానే పనులు చేయిస్తారు. పాత ఆర్‌డబ్ల్యుఎస్ సిబ్బందే ఆ పనులన్నీ చూస్తున్నారు. మున్సిపాలిటీలకు వచ్చే వరకు చిన్న తేడా ఉంటుంది. మిషన్ భగీరథ నీళ్లే మున్సిపాలిటీలకు బల్క్ సప్లై చేస్తున్నాము. పట్టణానికి తీసుకెళ్లి అక్కడ వదిలిపెడితే ఆ పనులన్నీ మున్సిపల్ శాఖ సిబ్బందే చూస్తున్నారు. దానికి కొంత డబ్బులను కూడా కేటాయించాము. బహుశా ఈ బడ్జెట్‌లో కూడా కొంత మొత్తాన్ని ప్రతిపాదించారు. అక్కడ కూడా ఇంచుమించు కనెక్షన్ల పనులన్నీ అయిపోయాయి. ఇంకా ఏమైనా అరకొర పనులు మున్సిపల్ ప్రాంతాల్లో పనులు మిగిలి ఉంటే ఆ పనులను కూడా వంద శాతం పూర్తి చేసి ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీటి కనెక్షన్లు ఇస్తారు. భారతదేశం మొత్తం మీద తెలంగాణ రాష్ట్రం ఒక్కటే వంద శాతం మిషన్ భగీరథ నీళ్లు అందజేస్తుందని కేంద్ర జల శక్తి మిషన్ పార్లమెంటులో నివేదిక ఇచ్చింది. ఇది శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారికి కనపడదు.

ఇరిగేషన్‌కి సంబంధించి గవర్నరు గారి ప్రసంగంలో చెప్పారు. కాకతీయ రాజుల కాలంలో సుమారు 75వేల చెరువులు ఉండేవి. సమైక్య పాలకుల నిర్లక్ష్యం వలన, ఇక్కడ ఉన్న నాయకుల మౌనం వలన, అనేక కారణాల వలన చివరికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటికి 46వేల చెరువులు మాత్రమే మిగిలాయి. మీ కాలంలో చెరువులను తాంబాళాలుగా తయారు చేశారు. చెరువుల యొక్క నీటి సామర్థ్యం పోయింది. ఒక్కొక్క సంవత్సరం మంచిగా వర్షాలు పడితే 7 నుండి 8వేల చెరువులు దీపావళి టపాకాయల లాగా పేలిపోయేవి. ఈ సంవత్సరం, గత సంవత్సరం రాష్ట్రంలో అద్భుతమైన వర్షాలు కురిశాయి. కానీ, చెరువులు తెగలేదు. దానికి కారణమే మిషన్ కాకతీయ. చెరువులను అంత పటిష్టంగా చేశాము. గౌరవ శాసనసభ్యులందరూ తమ తమ నియోజకవర్గాల్లో బాగా శ్రద్ధ వహించి పక్కాగా పనులు చేసినందువలన 99 శాతం పనులు పూర్తి అయ్యాయి. మిగిలిన ఒక్క శాతం పనులను కూడా పూర్తి చేస్తాం.

కాంగ్రెస్ హయాంలో బోర్ వేయాలంటే చాలా ఇబ్బందులు ఉండేవి. అప్పుడు బోర్లు వేసే వారు ఇప్పుడు బోర్లు వేసే మిషన్లు అమ్ముకున్నారు. వారు ఇప్పుడు మాయం అయ్యారు. అప్పుడు కొబ్బరికాయ, రాగితీగ, తంగేడు పుల్ల, తాళం చేతుల గుత్తి, జిఆర్‌ఎస్ మీటరు వేసే వాళ్లమని ఒక్కొక్కరూ బోర్ చూపించడానికి వస్తుండేవారు. ఎవరో కాదు అధ్యక్షా, నా వ్యవసాయ పొలంలోనే నీళ్లను వెతుక్కుంటూ, నేనే 37 బోర్లను వేశాను. అందులో 5 నుండి 6 బోర్లలో మాత్రమే నీళ్లు వచ్చాయి. ఇదంతా తెలంగాణ ప్రజలు అనుభవించిన బాధ. చెరువులను నిర్లక్ష్యం చేయడం వలన, నీటి పారుదల ప్రాజెక్టులు రాకపోవడం వలన 7 నుండి 9 వందల ఫీట్ల వరకు తవ్వినా నీళ్లు దొరకని పరిస్థితి కాంగ్రెస్ హయాంలో ఉండేది.

ఈరోజు యావత్ తెలంగాణ ప్రాంతంలో బ్రహ్మాండంగా భూగర్భజలాలు పెరిగాయి. ఇది కూడా కేంద్ర జల శక్తి శాఖ వారే వారి నివేదికను పార్లమెంటుకు ఇచ్చారు. భూగర్భ జలాలను అత్యధికంగా పెంచిన రాష్ట్రం భారతదేశం మొత్తం మీద తెలంగాణ రాష్ట్రం ఒక్కటే అని వారి నివేదికలో ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోని ఏ ఏ జిల్లాలో భూగర్భ జలాల సామర్థ్యం పెరిగిందనే విషయాన్ని చెప్తూ, మన రాష్ట్రం సాధించిన ప్రగతిని గురించి నేర్చుకోమని మిగిలిన 28 రాష్ట్రాల ముఖ్యమంత్రులకు నీతి ఆయోగ్ వారు లేఖలు రాయడంతోబాటు, పూర్తి నివేదికను పార్లమెంటులో సమర్పించారు. నేను చెప్పేదంతా ప్రజలు వింటున్నారు. నేను తప్పు మాట్లాడితే మాకు ఘోరంగా శిక్ష విధిస్తారు.

కాంగ్రెస్ హయాంలో తొమ్మిది వందల ఫీట్ల లోతుకు వెళ్తే, ఇప్పుడు ఆ బాధ పోయింది. ఈ విషయం అందరికీ తెలుసు. నేను మొన్నీమధ్య కొన్ని జిల్లాలకు వెళ్లి వచ్చాను. శ్రీనివాస్ గౌడ్ గారి తండ్రిగారు స్వర్గస్తులైన సందర్భంలో వారి నియోజకవర్గానికి రోడ్డు మార్గం ద్వారా వెళ్లాను. ఒకట్రెండు

రోడ్డు ప్రాంతాలకు మార్గం ద్వారా, కొన్ని ప్రాంతాలకు హెలికాప్టర్ ద్వారా వెళ్లాను. దాదాపు 90 శాతం చెరువులు ఇప్పటికీ నిండు కుండలుగా ఉన్నాయి. కొన్ని చోట్ల చెరువులు అలుగులు పారుతున్నాయి. మిషన్ కాకతీయ పథకం విజయవంతమైన పథకం. ఎండా కాలంలో కూడా భూగర్భ జలాలు పెరిగి ఉన్నాయి. ఎక్కడైతే భూగర్భ జలాలు లేవని చెప్తున్నారో, అక్కడి ఇరిగేషన్ అధికారులను నేనే మందలించి, ఏమయ్యా రిజర్వాయర్లలో నీళ్లు పెట్టుకుని పూజ చేస్తారా అని చెప్పి నీళ్లను కాల్వలలోనికి వదిలించాము. దుబ్బాక, సిద్ధిపేట, నేను ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గం, సునీత గారి నియోజకవర్గం ఆలేరు, మిడ్ మానేరు తోటపల్లి రిజర్వాయరు ఇంకా అనేక ప్రాంతాలలో అనేక ప్రాజెక్టుల కింద ఈ జిల్లా ఆ జిల్లా అని అనకుండా చేశాము.

సూర్యాపేట నియోజకవర్గంలోని చెరువులు ఇప్పటికీ అలుగులు పారే పరిస్థితులు ఉన్నాయని మంత్రి జగదీష్ రెడ్డి గారు చెప్పారు. ఈ ఊరు, ఆ ఊరు అనకుండా, అవకాశం ఉన్న ప్రతి చోట, ఒక్క వర్షాకాలంలోనే కాకుండా ఇప్పుడు కూడా కాల్వలలోని నీళ్లు వదిలి చెరువులు నింపే ప్రయత్నం చేస్తున్నాము. ప్రజలు సంబరాలు చేసుకుంటూ అనేక పేపర్లలో ఫోటోలు వస్తున్నాయి. ఇది నిజం. ఈ విషయం కూడా శాసనసభ్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి దృష్టికి రాలేదు. సాగునీటికి సంబంధించి వారి హయాంలో ఉన్న వనరు పోయింది. లేనివి రాకపోయినా పరవాలేదు. ఆర్‌డిఎస్ ఎక్కడికి పోయిందండీ? మీ పీరియడ్‌లో దానిని మీరు ముంచేశారు. మీ సాక్షిగానే అది పోయింది. దానికి మేము ఈరోజు తుమ్మిళ్ల రిజర్వాయర్ అని పేరు పెట్టి, పూర్తి స్థాయిలో పునరుద్ధరిస్తున్నాము. పనులు పూర్తి కావడానికి దగ్గర పడ్డాయి. అధ్యక్షా, చాలా చాలా పనులు చేశాము. అవన్నీ చెప్పాలంటే ఇప్పుడు చాలా సమయం పడుతుంది. నేను సభా సమయాన్ని ఎక్కువగా తీసుకోను.

3.10 మ. ప్రాణహిత-చేవెళ్ల గురించి గతంలోనే మేము ఉపన్యాసాలలో, ఈ సభలో కూడా దీనిని ముని మనవళ్లు కూడా చూడరని చెప్పాము. నీళ్లు రావని చెప్పాము. అందుకే మేము ప్రాజెక్టులను రీ-డిజైనింగ్ చేశాము. ఆనాడు 16లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తామని ప్రాణహిత చేవెళ్ల పేరు మీద పెట్టిన ప్రాజెక్టు అందులో పెట్టిన రిజర్వాయర్ల సామర్థ్యం 14టిఎంసిలు. గతంలో కూడా నేను ఈ విషయాన్ని చెప్పాను. ఎక్కాలు సొరెడు నీళ్లేమో పిడికెలు నీళ్లు. అది వచ్చేది కాదు పోయేది కాదు ప్రాక్టికల్‌గా కాదు. దాని స్థానంలో రీ-డిజైనింగ్‌ల భాగంగా ప్రభుత్వం నిర్మిస్తున్న రిజర్వాయర్ల సామర్థ్యం 227.77 టిఎంసిలు. That is the difference. We have redesigned to increase the Reservoirs' capacity from 14 TMC to 220 TMC. That is our goal. అన్నీ మీ కళ్ల ముందు ఉన్నాయి. రిజర్వాయర్లు అగ్గిపెట్టెలు కావు, దాచిపెట్టేవి కావు. అన్నీ ప్రజల కళ్ల ముందు ఉన్నాయి. రంగనాయక సాగర్, ఆనంద్ సాగర్, మల్లన్నసాగర్, బస్వాపూర్ రిజర్వాయర్ కావచ్చు, గోదావరి మీద కట్టిన బ్యారేజీలు కావచ్చు, లక్ష్మి, పార్వతి, సరస్వతీల బ్యారేజీలు, కొండపోచమ్మ సాగర్ కావచ్చు గతంలో మీరు అర్థాంతరంగా వదిలివేసిన యల్లంపల్లి ప్రాజెక్టు పూర్తి చేసిన విధానం కావచ్చు, మిడ్‌మానేరు ప్రాజెక్టు వంటి ప్రాజెక్టులన్నీ రీ-డిజైనింగ్ చేయడం జరిగింది. కానీ, భట్టి విక్రమార్క గారు ఇప్పటికి కూడా మేము రీ-డిజైనింగ్ చేయవద్దని అంటున్నారు. ఈ రీ-డిజైనింగ్ లేకపోతే అదే పాత డిజైన్‌లోనే ఉండేవారము. అదే 900 ఫీట్లలో బోరు ఉండేది, అదే కథ ఉంటుండేది. మాట్లాడితే మహబూబ్‌నగర్ నాయకులు కల్వకుర్తి ప్రాజెక్టు 90 శాతం మేమే పూర్తి చేశామని అంటున్నారు. ఈ సభలో నేను కూడా ముఖ్యమంత్రులు, మంత్రులు చెబుతుంటే విన్నాను. కల్వకుర్తి ద్వారా ఐదు లక్షల అరవై వేలు టి.ఎమ్.సిల సాగు నీళ్లు ఇస్తాము. దానిలో నీళ్లు పెట్టిన జొన్నలగడ్డ, గుడిపల్లి ఘాట్‌లు, ఎల్లూరు మూడే రిజర్వాయర్లు నీళ్లు కట్టినవి. ఆ మొత్తం సామర్థ్యం కలిపితే 3.47 టి.ఎమ్.సిలు. ఆ కాలువ సామర్థ్యం కూడా సరిగా లేదు. ఇప్పుడు మళ్లీ మంత్రి నిరంజన్ రెడ్డిగారు, మంత్రి శ్రీనివాస్‌గౌడ్ గారు ఆ జిల్లా ఎమ్ఎల్ఏలంతా ఇప్పుడు మా బతుకు ఎట్లా అని తన్నుకులాడుతున్నారు. పాలమూరు లిఫ్ట్ ఇరిగేషన్‌ను మేము పెట్టాము. దాని నీటి నిలువ సామర్థ్యం 91.52 టిఎంసి. అది నార్లాపూర్ రిజర్వాయర్, ఏదుల,

కరివెనా, వట్టేం, ఉద్దండాపూర్ రిజర్వాయర్, లక్ష్మిందేవపల్లి కావచ్చు. రీ-డిజైనింగ్ అంటే ఇది. నీళ్లు నిజంగా వచ్చి పంటలు పండాలి. గతంలో పేపర్ల మీద ఉండేవి, నేడు ప్రాక్టికల్‌గా ఫీల్డ్ మీద జరుగుతున్నాయి. నేను చదివిన పేర్ల రిజర్వాయర్లు అన్నీ ఆ ప్రాంతంలో కడుతున్నారు. నార్లాపూర్ అంటే కొల్లాపూర్‌లో ఉంటుంది. ఏదుల అంటే వనపర్తి ప్రాంతంలో ఉంటుంది. వట్టెం, కరివెనా, నాగర్‌కర్నూల్ దేవరకద్ర నియోజకవర్గాలలో ఉంటుంది. ఉద్దండాపూర్ లక్ష్మారెడ్డిగారి నియోజకవర్గమైన జడ్చర్లలో ఉంటుంది. ఇవన్నీ ప్రజల కళ్ల ముందు ఉన్నాయి. మేము చెప్పిన సామర్థ్యం ప్రకారం అక్కడ కడుతున్నామా లేదా అనే సాక్ష్యం అక్కడ ఉన్నది. అంచనాల కమిటీలో మీరు కూడా సభ్యులుగా ఉంటే అక్కడికి వెళ్లి చూడవచ్చు. మేము ఈ విధంగా చేసుకుంటూ వెళ్లాము. కాంక్రిట్‌గా ఈ రాష్ట్ర భవిష్యత్తును రైతాంగం యొక్క సంక్షేమాన్ని పటిష్టంగా చేయాల్సిన పద్ధతిలో తీసుకుని పోయాము తప్ప ఏదో ఎన్నికల కోసమే మరేదాని కోసమో చేయడం లేదు.

పెన్షన్ల గురించి రఘునందన్‌రావుగారు ప్రస్తావించినప్పుడు చెప్పాను. గతంలో రూ.200లు ఇస్తే, టిఆర్‌ఎస్ ప్రభుత్వం రూ.2,000లు ఇవ్వడం జరుగుతున్నది. ఇది వాస్తవం. ప్రజలకు తెలుసు. గతంలో 29లక్షల మందికి లబ్ధి చేకూరిస్తే ఈ ప్రభుత్వం 39 లక్షల మందికి ఇవ్వడం జరుగుతున్నది. వాళ్ల ప్రేమకు మా ప్రేమకు వ్యత్యాసం ఇది. ఆనాడు వాళ్లు ఖర్చు చేసింది రూ. రూ.860కోట్లు. నేడు ఈ ప్రభుత్వం రూ.8,710కోట్లు. That is what we are doing. ఇది కూడా తప్పేనా? ఇది పేదల సంక్షేమం కాదా? వాళ్ల పరిపాలనలో పల్లెలు ఏ విధంగా ఉన్నాయో మనందరికి తెలుసు. బోరుబావుల్లో పిల్లలు పడడం, దానిని టి.విల్లో చూపించడం, గంటలు తరబడి షోలు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీ వెళ్లడం ఎక్కడ చూసినా పాడుబడ్డ బావులు, కూలిపోయిన ఇండ్లతో మురికి కూపాలులాగా ఉండేవి. ఇదే శాసనసభలో తమరి అధ్వర్యంలో పటిష్టమైన పంచాయతీరాజ్ చట్టాన్ని తెచ్చి కరోనా బాధ ఉన్నా ఒక్క నెల కూడా క్రమం తప్పకుండా గ్రామాలకు ప్రతి నెల రూ.308కోట్లు, మున్సిపాలిటీలకు ప్రతినెల రూ.148కోట్లు తు.చ తప్పకుండా రిలీజ్ చేస్తున్నాము. కరోనా వచ్చిన బాధలో మనం కూడా శిక్ష విధించుకుని గౌరవ శాసనసభ్యులకు, మంత్రిమండలికి తమరితో సహా, ఉద్యోగులకు కూడా సుమారు రెండు నెలలు సగం జీతాలు ఇచ్చాము కానీ వీటిని మాత్రం ఆపలేదు. That is our commitment. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి అని పెట్టిన కార్యక్రమాల వల్ల అనేక గ్రామాలు అద్భుతంగా కనబడుతున్నాయి. మొత్తం అయిపోయిందని నేను అనడం లేదు. నర్సరీ అంటే ఏమిటో తెలియదు. ప్రతి గ్రామంలో నేడు నర్సరీ ఉన్నది. In and each every village there is a Nursery. In every town there are Nurseries. పచ్చదనంతో పల్లెలు కళకళలాడుతున్నాయి. గతంలో చెత్తను విసర్జించడానికి మాటలు చెప్పారు కానీ అప్పుడు పనులు చేయలేదు. ఈ రాష్ట్రంలో ఆనాడు టిఆర్‌ఎస్ ప్రభుత్వం రాకముందు గ్రామాలలో ఉత్పత్తి అయ్యే చెత్తను విసర్జించడానికి గ్రామపంచాయతీలు కలిగిన ట్రాక్టర్ల సంఖ్య కేవలం 84 మాత్రమే. నేడు తెలంగాణలోని ప్రతి గ్రామ పంచాయతీలో ఈ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ గ్రామ సీమలలో ప్రతిరోజు చెత్తను విసర్జిస్తూ చెట్లకు నీళ్లు పోస్తున్న ట్రాలీ, టాంకర్‌తో సహా ఉన్న ట్రాక్టర్లు 12769. Yes, this is our commitment. దీని మీద కూడా సభలో చర్చ జరిపితే భట్టి విక్రమార్కగారు సందేహాలు వెలిబుచ్చారు. ఆ రోజు నేను చెప్పాను. వారు డిమాండ్ చేయడం మంచిదయ్యింది. గ్రామ పంచాయతీకి రూ.5లక్షలు ఆదాయం తక్కువ గ్రామం ఏదైనా ఉంటే వారికి ఇబ్బంది అవుతుంది కాబట్టి రూ.5లక్షల రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని చెప్పాము. ఇస్తున్నాము.

మనుషులు చనిపోతే మన దేశంలో ఉన్న సాంప్రదాయం ప్రకారం Respectable disposable. శవాన్ని ఊరికే అలా పడేయము. అంతిమయాత్రకు గౌరవప్రదంగా సాగనంపుతాము. భూమిలేని పేదలకు ఎక్కడ కాలబెట్టుకోవాలో తెలియదు. దానికి 58ఏళ్ల సమైక్య రాష్ట్ర పాలనలో దారి దిక్కు చూపించలేదు. కొన్ని కులసంఘాలు మాత్రం మా బొందలగడ్డ, స్మశానవాటిక అని వాళ్లే కట్టుకున్నారు తప్ప ప్రభుత్వ ప్రయత్నం మాత్రం చేయలేదు, స్థానిక సంస్థలు ప్రోత్సహించలేదు. నేడు ప్రతి గ్రామాలలో,

పట్టణాలలో వైకుంఠధామాలు నిర్మిస్తున్నాము. 90శాతం పూర్తి అయ్యాయి. మిగిలిన 10శాతం పనులను చీఫ్ సెక్రటరీ ప్రతి రోజూ మానిటరింగ్ చేస్తున్నారు. అతి త్వరలోనే పనులు పూర్తవుతుంది. ఈ కార్యక్రమాలు గతంలో లేవు. ఇప్పుడు జరుగుతున్నాయి. నేను చెప్పేవన్నీ కూడా ప్రజలు వింటున్నారు. గ్రామాలకు గతంలో నిధులు ఇచ్చేవారు కాదు. ఆరు నెలలకు, ఏడు నెలలకు ఒకసారి సెంట్రల్ ఫైనాన్స్ కమీషన్ ఇస్తే అవి అరకొరగా ఇచ్చేవారు. నేడు సెంట్రల్ ఫైనాన్స్ కమీషన్ ఎంత అయితే ఇస్తున్నదో అంతకు సమానంగా డబ్బులు జోడించి లెక్కించి క్రమం తప్పకుండా ఏ ఒక్క నెల కూడా ఆపకుండా గ్రామాలకు నిధులు ఇస్తున్నాము. ఇందాక నేను చెప్పాను గ్రామాలకు రూ. 308 కోట్లు, పట్టణాలకు రూ.148కోట్లు చొప్పున ఇస్తున్నాము. మీరు మీ జన్మలో ఇవ్వలేదు కానీ మేము ఇస్తున్నాము. ఇది ఫ్యాక్ట్.

కుల వృత్తులన్నీ కూలిపోయాయి. అందరూ ఆగమైపోయారు. హైదరాబాదులో కల్లు దుకాణాలు కూడా వాళ్లు మూసివేయించారు. గీత కార్మికుల నోట్లో మట్టిగొట్టారు. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మళ్లీ పునరుద్ధరించడం జరిగింది. కుల వృత్తులన్నీ నిలబెట్టడం జరిగింది. నేను మాట్లాడుతుంటే కొంత మంది కాంగ్రెస్ సభ్యులు గొర్రె పిల్లలు, చేపపిల్లలు అని నన్ను ఎగతాళి చేశారు. I am proud to announce it. ఇండియాలో అత్యధిక గొర్రెల పాపులేషన్ ఎక్కడ ఉంది అంటే తెలంగాణ రాష్ట్రంలో అని చెప్పి పార్లమెంటులో కేంద్రమంత్రిగారు చెప్పారు. ఇది నేను చెప్పే స్టోరీ కాదు ఇవన్నీ కూడా ఈ మధ్య పేపర్లల్లో వస్తున్నాయి. పార్లమెంటు బడ్జెట్ సమావేశాలలో నివేదికలు ఇస్తున్నారు. మేము దానిలో నుంచే తీసుకుని చెబుతున్నాము. 77లక్షల పైచిలుకు గొర్రెలను పంపిణీ చేయడం జరిగింది. దానికి ఒక కోటి పైచిలుకు మళ్లీ పునరుత్పత్తి అయ్యాయి. పెరిగి నేడు మూడు కోట్ల వరకు గొర్రెలు తెలంగాణలో ఉన్నాయి. యాదవ కుల వృత్తిని ఆ విధంగా ప్రోత్సహించాము. రేపు ఆర్థిక శాఖ మంత్రిగారు ఆ విషయం చెబుతారు. తర్వాత కూడా ఆ ప్రోగ్రామ్ ఉన్నది మేము ముగించలేదు. ప్రతీ యాదవ కుటుంబానికి గొర్రెలు ఇవ్వబోతున్నాము. బడ్జెట్లో ఆ విషయాలు కూడా సభ ముందుకు వస్తాయి.

గతంలో చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు. సిరిసిల్లలో గోడల మీద రాశారు. ఈ రోజూ మొత్తం మేము బంద్ చేయడం జరిగింది. గతంలో రూ.10,000 ఉపాధి కూడా దొరికేది కాదు. నేడు కనీసం రూ.16,000 నుంచి రూ.20,000వరకు ఉపాధి కల్పించే విధంగా పవర్‌లూమ్స్ పెట్టి చర్యలు తీసుకున్నాము.

3.20 మ. ఇంకో విషయం కూడా చెప్పాలి. హరితహారం కార్యక్రమం గురించి కూడా అబాసు చేసి మాట్లాడారు. ఇది నేను చెప్పే స్టోరీ కాదు, కేంద్ర ప్రభుత్వం యొక్క మంత్రి గారు పార్లమెంటుకు ఇచ్చిన నివేదికలో తెలంగాణ రాష్ట్రంలో 3.46 శాతం అడవులు పెరిగాయని చెప్పడం జరిగింది. హరితహారం కార్యక్రమం ఇవ్వాళ torch bearer to the whole country. మీ కాలంలో చెట్లను నరికారు తప్ప నాటలేదు. మీరు నరుక్కుంటూ పోయారు, మేము నాటుకుంటూ పోతున్నాం. మీకు, మాకు డిఫరెన్స్ అది. అడవులు ఎవరి సాక్షిగా పోయాయి అధ్యక్షా? తెలంగాణలో 66 లక్షల ఎకరాల అటవీ భూములు ఉంటే, ఒక్కటి లేకుండా పోయాయి? వారు మంథని ప్రాంతంలో, ఆదిలాబాద్‌లో ముల్తాని వంటి ప్రొఫెషన్ స్మగ్లర్లను పెంచి పోషించారు. ఈ రాష్ట్రంలో ఎవరి సాక్షిగా అడవులు నాశనమైనాయి? మళ్లీ ఈరోజు ప్రత్యేకమైన ఫండ్ తీసుకొని forest rejuvenation అనేకొత్తకార్యక్రమాన్ని తీసుకువచ్చి, వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసుకుంటూ, వాటిని పునరుజ్జీవం చేసి హరిత తెలంగాణగా మార్చడానికి ప్రయత్నాలు చేస్తున్నాం. ఈ విధంగా అనేక విషయాలున్నాయి.

అధ్యక్షా, ఇంకొక విషయం చెప్పాలి. Dharani Portal is a revolution. రెవెన్యూ మరియు భూరికార్డులకు సంబంధించి it's a great revolution. ఇప్పటికే 16, 17 రాష్ట్రాల వారు వచ్చి ఎంక్వైరీ చేస్తున్నారు. భారత ప్రభుత్వ బృందం వచ్చి ఎంక్వైరీ చేసింది. ప్రపంచమంతా చెబుతూ ఉన్నది. ఎక్కడైతే ల్యాండ్ రికార్డులు క్లీన్‌గా ఉన్నాయో, డిజిటలైజ్ అయినాయో అక్కడ 3 నుంచి 4 శాతం జీడీపి

పెరుగుతోంది. క్రైమ్ రేటు, లిటిగేషన్ తగ్గుతోంది. బ్రహ్మాండంగా వ్యవసాయం జరుగుతోంది. ధరణికి శ్రీకారం చుట్టి, మూడేళ్లు కఠోర శ్రమ చేసి తీసుకునిరావడం జరిగింది.

ఇంకో మాట గౌరవ సభ్యులకు చెప్పాలి. తెలంగాణ ల్యాండ్‌మార్క్స్ 2 కోట్ల 77 లక్షల ఎకరాలు. ఇందులో 1 కోటి 50 లక్షల చిల్లర ధరణి వెబ్‌సైట్‌లో పొందుపరచడం జరిగింది. డిజిటలైజ్ అయింది. ఇందులో ఎవరి భూమి ఎవరికి ఎవరు రాసి ఇస్తారో తెలియదు. ఆర్డీఓ దగ్గర గాని, జాయింట్ కలెక్టర్ దగ్గర గాని, కలెక్టరేట్స్‌లో గాని రికార్డ్‌లు లేవు. వీఆర్‌ఓ రాసింది రాత, ఎంఆర్‌ఓ గీసింది గీత. నా వ్యవసాయ క్షేత్రం దగ్గర మూడు ఎకరాలున్న ఒక ముదిరాజ్ సోదరుడు ఉన్నాడు. అతను పేదవాడు. మోటార్ కాలిపోయిందంటే, ట్రాక్టర్‌తో దున్నుకుంటానని అంటే అప్పుడప్పుడు నేనే అతనికి సాయం చేశాను. ఒకరోజు బోరుమని ఏడ్చుకుంటూ వచ్చాడు. ఏమైందయ్యా అంటే, సార్! నా భూమిని వేరే వారికి రాసి ఇచ్చారంటే, అరె! అలా ఎలా రాసి ఇస్తారు, నువ్వు అమ్మినవేమో అని అంటే, లేదు సార్ నేను అమ్మలేదని చెప్పాడు. మీ అన్నదమ్ములలో ఎవరైన అమ్మినారేమో అంటే, నాకు అన్నదమ్ములు లేరని చెప్పాడు. పెద్ద గందరగోళం చేసి నేను భూఆక్రమణ సమస్యను పరిష్కరించడం జరిగింది. అప్పుడు నేను ఉద్యమ నాయకుడిగా ఉన్నాను. ఆ సమయంలో ఎంఆర్‌ఓ, ఆర్డీఓలతో మాట్లాడి నాలుగైదు రోజులు ప్రయాస పడితే, అతని భూమి అతనికి రాసి ఇచ్చారు. ఆనాడు ఇష్టం వచ్చినట్లు ఒకరి భూమిని వేరొకరికి రాసి ఇచ్చేది. అంతే ఏమి చేసేది లేదు. వెళితే కోర్టుకు వెళ్లు అనే విధంగా గందరగోళ పరిస్థితి ఉండేది.

ఈరోజు నేను చెప్పిన తెలంగాణ ల్యాండ్‌మార్క్‌ల నుంచి సుమారు ఒక కోటి అరవై లక్షలు వ్యవసాయ భూమి ఉంటే, అందులో ఒక కోటి యాభై మూడు లక్షల ఎకరాల వరకు ధరణి వెబ్‌సైట్‌లో వచ్చేసింది. అప్పుడు రిజిస్ట్రేషన్ అంటే పెద్ద ప్రయాస. డబ్బులు ఇవ్వకుంటే పని జరుగదు. రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఎక్కడికో దూరం వెళ్లాలంటే ప్రజలకు భారంగా ఉండేది. ఈరోజు వారి మండల కేంద్రంలో కేవలం 15 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్‌తోపాటు మ్యుటేషన్ కూడా అయిపోతుంది. ఆన్ ది స్పాట్ ధరణి వెబ్‌సైట్‌లోకి వచ్చేస్తుంది. అప్పటికప్పుడే పాస్‌బుక్ కూడా జనరేట్ చేసి ఇస్తారు. ఆల్‌రెడీ పాస్‌బుక్ హోల్డర్ ఉంటే ఆ పాస్‌బుక్‌లో ఎంట్రి వేసి ఇస్తారు. ఒకవేళ భూమి లేని అతను కొత్తగా భూమి కొనుక్కుంటే, పది రోజులలో కొరియర్ ద్వారా టెంపరరీ పాస్‌బుక్ వచ్చేస్తుంది. ఇప్పటి వరకు విజయవంతంగా అన్ని మండలాలకు కలిపి 3 లక్షల 30 వేల పైచిలుకు రిజిస్ట్రేషన్స్ ఈ విధంగా జరిగాయి. వారి హయంలో రిజిస్ట్రేషన్ అవుతుంది కాని మ్యుటేషన్ కాకుండా ఉండేది. వారి దయను బట్టి సంవత్సరానికో, రెండు సంవత్సరాలకో లేక ఐదు సంవత్సరాలకో పని అయ్యేది. తిరగాలి, చెప్పులు అరగాలి. ఈరోజు అటువంటి పరిస్థితి లేదు. వారి కాలంలో, మా కాలంలో కూడా ఉన్న ఒక లక్ష ఎనిమిది వేల మ్యుటేషన్‌లు పెండింగ్‌లో ఉన్న వాటిని క్లియర్ చేయడం జరిగింది. ధరణి వెబ్‌సైట్‌లో అందరికీ అవకాశం ఇవ్వడం జరిగింది. కొంతమంది ఎంఆర్‌ఓలు అతి తెలివికి పోయి మీకు ఏమైన సమస్య వస్తే మా దగ్గర ఏమి లేదు, మీరు సిసిఎల్ఏ దగ్గరకి పోవాలని అభాసుపాలు చేసే విధంగా బయట బోర్డులు పెడుతున్నారు. ఈరోజు నేను మనవి చేస్తున్నాను. భూరికార్డులకు సంబంధించి ఎంఆర్‌ఓ కార్యాలయంలో ఏమీ జరగకూడదనేదే మా ప్రభుత్వ పాలసీ.

ఒక కోటి యాభై మూడు లక్షల ఎకరాల వివరాలు ధరణి వెబ్‌సైట్‌లో పొందుపరచబడ్డాయి, దానిని ఎవరూ మార్చలేరు. అమెరికాలో ఉన్నా, ఆస్ట్రేలియాలో ఉన్నా నీకు చదువు వచ్చినా, రాకపోయినా, పేదవాడివా, ధనికుడివా అనే తేడా లేదు. ఆ భూమిని Nobody can tamper it. ఎవ్వరూ ట్యాంపర్ చేయలేరు. భూ వివరాలు భద్రంగా ఉంటాయి. ఎవరో భూమిని ఎవరికి పడితే వారికి రాసి ఇచ్చే దుస్థితి ఈరోజు లేదు. That is the revolution brought by Dharani Portal. ఒకటి, రెండు ఆప్షన్స్ ఏవో ఉన్నాయని కొంతమంది మిత్రులు చెబుతున్నారు. ఒక పెద్ద విప్లవాత్మకమైన మార్పు సంభవించినప్పుడు కొన్ని సమస్యలు ఉంటాయి. రాబోయే రెండు మూడు నెలల్లో వాటిని కూడా పరిష్కరించడం జరుగుతుంది. ఎందుకంటే ఈ రాష్ట్రంలో 66 లక్షల 35 వేల ఎకరాలు అటవీ భూములున్నాయి. ప్రభుత్వ భూములు, పబ్లిక్ అసెట్స్ అంటే కాలువలు, రోడ్లు, రైల్వేలైన్లు ఇవన్నీ కలిపితే

ఒక 35, 36 లక్షలు ఉన్నాయి. మిగిలిన భూమి అంతా మన ఆవాస ప్రాంతాల క్రింద ఉంది. దేవాలయ భూములు, వక్ఫ్ భూముల రూపంలో ఉంది. ఇది ట్రాన్స్‌పరెంట్ లెక్క, రెవెన్యూ పద్దు వచ్చినప్పుడు దాంట్లో వివరాలు ఇవ్వమని అధికారులకు చెబుతాం. సభలో గౌరవ సభ్యులకు కూడా ఇస్తాం. ఇక లెక్కలు లేవు, తేలిపోతున్నాయి. ఎవరికి బాధగా ఉందంటే, పేదల నోరు కొట్టే వారికి, కేవలం భూ పైరవీల మీద బతికే వారికి, లంచాలు మెక్కే వారికి ధరణి అశనిపాతంగా మారింది. ప్రజలు, రైతులకు మాత్రం వరంగా మారింది. ఈరోజు సర్వే రిపోర్టులు కూడా తెప్పిస్తున్నాం. The people are extremely happy. ఇలా జరుగుతుందని మా జీవితంలో గాని, మా కలలో కూడా అనుకోలేదండీ, కేవలం 15 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసుకుని వెళ్లిపోతున్నాం, ఆన్ ది స్పాట్ ధరణి వెబ్‌సైట్‌లోకి వస్తుందని చెబుతున్నారు.

వెరిఫికేషన్ కూడా చాలా సులభంగా ఉంటుంది. మూడు రకాల భూ మార్పిడి జరుగుతుంది. ఒకటి సేల్ అండ్ పర్చేజ్. వారు వచ్చి బయోమెట్రిక్ చేస్తేనే సైట్ ఓపెన్ అవుతుంది, లేకపోతే ఓపెన్ కాదు. జిల్లా కలెక్టర్ కూడా ఓపెన్ చేయలేరు. ఒక పద్ధతి ప్రకారం జరుగుతుంది. ఇప్పుడు ట్యాంపరింగ్‌కి అవకాశం లేదు. రెండవది succession. మనం ఫౌతి అంటాం. దాంట్లో కూడా స్లాట్ బుక్ చేసుకోవడానికి వెళ్లి దాని ఫార్మాలిటీ పూర్తి చేస్తే, అట్లా మారుతుంది. మూడవది గిఫ్ట్ డీడ్ ద్వారా మారుతుంది. ఎవరికైన గిఫ్ట్ ఇస్తే, అది గిఫ్ట్ డీడ్ ద్వారా మారుతుంది. వేరే ఏ రకంగా కూడా మారదు. లేదా లిటిగేషన్ కోర్టులో పెండింగ్‌లో గనుక ఉంటే కోర్టు తీర్పు వస్తే మారుతుంది. అప్పటికీ కూడా కొన్ని సమస్యలు ఉంటాయి. గత 58 సంవత్సరాలలో జరిగిన దాష్టీకాలు, పైరవీలు ఇలా రకరకాల కథలు జరిగాయి. కాబట్టి రాష్ట్రం మొత్తం కలిపి ఒక నాలుగైదు లక్షల మంది రైతులకు కొన్ని సమస్యలు ఉండవచ్చు. వాళ్లని అప్లై చేసుకోమని చెబుతున్నాం.

మన రాష్ట్రంలో జిల్లాల పరిధి తగ్గింది కాబట్టి పరిపాలన సంస్కరణలు జరిగాయి. Within the reach జిల్లా కలెక్టర్ ఉన్నారు కాబట్టి మీకు ఏ సమస్య ఉన్నా కలెక్టరేట్ వరకు పోవలసిన అవసరం లేదు. మీసేవ కేంద్రంలో జిల్లా కలెక్టర్‌కి అప్లై చేయండి. తప్పకుండా దానిని తీసుకుని పరిశీలిస్తారు. ఇప్పటికిప్పుడు అత్యవసరంగా సర్వే ఉంటే, చేయించి తేలుస్తాం. రేపు ఆర్థికమంత్రిగారు బడ్జెట్‌లో ప్రకటిస్తారు. నేను సమగ్ర సర్వే చేస్తానని చెప్పాను. The entire Telangana Landmarks will be surveyed. యావత్తు తెలంగాణ భూములు డిజిటల్ సర్వే కోసం బడ్జెట్‌లో నిధులు సమకూర్చమని చెప్పాం. రేపు అది సభ ముందుకు వస్తుంది. కేటాయించి, ఈ సంవత్సరమే దానిని మొదలుపెట్టి మొత్తం సర్వే చేసి, అక్షాంశాలు, రేఖాంశాలతో కూడిన భూముల హద్దులు నిర్ణయించి ప్రజలకు ఇవ్వడం జరుగుతుంది. దాన్ని ప్రపంచంలో ఎవరూ కూడా ట్యాంపర్ చేయలేరు. రైతులు, నిరుపేదలు నిశ్చింతగా ఉండే పరిస్థితి ఉంటుంది.

ఇతర దేశాలలో ఉండే సిటిజన్‌లకు కూడా హక్కులు కలిగే చట్టాలు మన దేశంలో ఉన్నాయి. వాటిని కూడా క్లియర్ చేయడం జరిగింది. అప్లై చేసుకున్న వారికి కూడా అవకాశం వచ్చింది. ఈ రకంగా ధరణిలో కూడా ఒక అద్భుతమైన రెవల్యూషన్ తీసుకొని రావడం జరిగింది. దేశంలో ఎక్కడా లేని విధంగా సాయం చేస్తున్నాం. రైతుబంధు సాయం ఈ దేశంలో ఎక్కడా లేదు. ఒక్క ఒడిశా ప్రభుత్వమే రైతుబంధు సాయం చేస్తోంది. చిన్న రైతు, పెద్ద రైతు అనే తేడా లేకుండా ఒక గుంట భూమి ఉన్న రైతుకి కూడా ఏదైన కారణం చేత చనిపోయినా, ఖర్చుతో కూడుకున్నదైనా దానిని ప్రభుత్వమే భరించి, దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు బీమా ఇవ్వడం జరుగుతోంది.

3.30 మ. ప్రతి అయిదు వేల ఎకరాలకు ఒక AEOను నియమించాము. 2,601 రైతు వేదికలు అల్‌రెడీ నిర్మించి రైతులకు ఇచ్చాము. ఇది నిజం. అన్ని గ్రామాలలో రైతు వేదికలు ఉన్నాయి. ఇంతకు ముందు రైతులకు పేరే తప్ప, రైతు రాజ్యం అనే డైలాగులు తప్ప, వాస్తవాలు జరగలేదు. రైతులకు కూర్చుని మాట్లాడటానికి ఒక వేదికలు దొరకలేదు. ఇప్పుడు ఈ రైతు వేదికలు దాదాపు 567 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి కట్టించాము. అన్నీ రైతులు వాడుకుంటారు. వాటికి ఫర్నిచర్ కూడా సమకూరుస్తున్నాము. మైక్‌సెట్ కూడా కొనిస్తున్నాం, రైతులు ఒక చోట కూర్చోవడానికి, మాట్లాడడానికి అభిప్రాయాలు పంచుకోవడానికి ఈ రైతు వేదికలు ఉపయోగపడతాయి.

అదేవిధంగా కల్లాల నిర్మాణం దేశంలో ఎక్కడా జరగడం లేదు. ఒక లక్షమంది రైతులకు కల్లాలు కడుతున్నాం. NREGA, పంచాయతీరాజ్ నిధులు ఉపయోగించి వారి వారి భూముల దగ్గరనే వాటిని నిర్మిస్తున్నాం.

అదేవిధంగా కళ్యాణలక్ష్మి లాంటి పథకం దేశంలో ఎక్కడా లేదు. ఇచ్చినా చాలా అరకొరగా ఇస్తారు. మనం ఇస్తున్నట్లుగా అంత మొత్తం ఇచ్చేవారు లేరు. బీడి కార్మికులు చాలా మంది ఉన్నారు. దేశం వ్యాప్తంగా లక్షలాది మంది ఉన్నారు. ఏ ఒక్క రాష్ట్రంలో కూడా బీడి కార్మికులకు పెన్షన్ ఇవ్వడం లేదు. బీడి కార్మికులకు కడుపు నిండా ఇతరులతో సమానంగా రూ.2,016/- పెన్షన్ ఇచ్చే ఒకే ఒక రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం. బోధకాలు వ్యాధిగ్రస్తులకు కూడా పెన్షన్ ఇచ్చే ఒకే ఒక రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం. ఒంటరి మహిళలకు పెన్షన్ ఇచ్చే ఒకే ఒక రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం. ట్రాఫిక్ కానిస్టేబుల్స్‌కు రిస్కు అలవెన్స్ ఇచ్చేటటువంటి ఒకే ఒక రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం మరే ఇతర రాష్ట్రాల్లో ఈ విధంగా ఇవ్వడం లేదు. ఆటోరిక్షాలకు, వ్యవసాయ ట్రాక్టర్లకు ట్యాక్స్ పూర్తిగా రద్దు చేసినది భారతదేశంలో మన తెలంగాణ రాష్ట్రం మాత్రమే.

అదేవిధంగా పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ బిల్డింగ్ అద్భుతంగా మోడ్రన్ టెక్నాలజీతో దేశానికే తలమానికంగా నిర్మాణమవుతోంది. వీలైనంత త్వరగా inauguration కూడా జరుగుతుంది. ఆనాడు రైతు ఆత్మహత్యలు, నేడు బతుకు మీద భరోసా. ఆనాడు వ్యవసాయం దండగ అనే డైలాగులు, నేడు తెలంగాణలో వ్యవసాయం పండగ. Yes, it is a fact. ఆరోజు కాగితాల మీద ఫైళ్లలో ప్రాజెక్టులు, ఈరోజు ప్రాక్టికల్‌గా గ్రౌండ్‌లో ప్రాజెక్టులు. ఆ రోజు విద్యుత్ కోతలు, పరిశ్రమలకు పవర్‌హాలిడేలు, పరిశ్రమల మూసివేతలు, ఇప్పుడు విరజిమ్మే వెలుగుల తెలంగాణ. ఆనాడు తాగునీటి కోసం తన్నులాట, నేడు ప్రతి ఇంట్లో నల్లా నీరు. ఆరోజు పేదలకు విద్య చాలా కష్టం, ఈరోజు ప్రపంచ, అంతర్జాతీయ స్థాయి విద్యా రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా అందుతోంది. ఆనాడు స్కూల్ పిల్లలకు ఇచ్చింది దొడ్డు బియ్యం, ఈరోజు ఇచ్చేది సన్నబియ్యం. ఆర్టీసీ సంస్థను నష్టాల నుంచి కాపాడుతున్నాం. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుతున్నాం.

ఆరోజుల్లో జిల్లా కేంద్రానికి పోవాలంటే పెద్ద యాతన, ఈరోజు పరిపాలన సంస్కరణల పుణ్యం వల్ల కొత్త జిల్లాలు ఏర్పాటై పరిపాలన వికేంద్రీకరణ జరగడం వల్ల ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారు. ఆరోజు మూతపడ్డ పరిశ్రమలు, ఈరోజు పరిగెత్తుకొస్తున్న పరిశ్రమలు. ఆరోజుల్లో కర్ఫ్యూలు ఉండేవి. ఈరోజు కర్ఫ్యూలు లేవు. అద్భుతమైన శాంతి భద్రతలు. అన్ని పార్టీల వారు పిఆర్‌సి గురించి మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులపై వారికి ఎంత ప్రేమ ఉండేదో మాకెంత ప్రేమ ఉన్నదో మేము గత పిఆర్‌సితోనే రుజువుచేశాము. అవును, కరోన కష్టం వచ్చింది కాబట్టి, తెలంగాణ రాష్ట్రం మీద దాదాపు లక్షకోట్ల రూపాయల భారం పడింది. ప్రత్యక్షంగానే రూ. 52వేల కోట్ల పై చిలుకు ఆదాయాన్ని కోల్పోయాం. మరొక రూ.50,60 వేల కోట్లు పరోక్షంగా నష్టం ఉంది. కాబట్టి కొంచెం అతలాకుతలం అయ్యాము. ఒక తెలంగాణ రాష్ట్రం మాత్రమే కాదు, యావత్తు ప్రపంచం మొత్తం నష్టాన్ని ఎదొర్కుంటుంది. కాబట్టి కొన్ని విషయాల్లో తర్జనభర్జన పడుతున్నాం. యంఎల్‌సి ఎన్నికలు ముగిశాయి కాబట్టి, ఇదే సభలో రాబోయే రెండు మూడు రోజుల్లో అద్భుతమైన, గౌరవప్రదంగా ఉండే పిఆర్‌సిని నేనే ప్రకటిస్తాను.

(ట్రెజరీ బెంచీల నుంచి హర్షధ్వానాలు)

ఆనాడు ప్రభుత్వ ఉద్యోగులకు తక్కువ వేతనాలు ఉండేవి. ఉద్యమ సమయంలో మేము చెప్పాము. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కచ్చితంగా తెలంగాణ బ్రహ్మాండమైన ధనిక రాష్ట్రం అవుతుంది, మా ప్రభుత్వ ఉద్యోగులు కాలర్ ఎత్తుకుని భారతదేశంలో మేము అధిక మొత్తంలో శాలరీ పొందుతాం అని చెప్పుకునే విధంగా వేతనాలు ఇస్తామని చెప్పాం, దానిని ఆల్‌రెడీ అమలు చేస్తున్నాం, నేను ప్రకటించిన తరువాత కూడా లోకానికి తెలుస్తుంది. ఈ విధంగా గ్రామాలను గొప్పగా చేయడం గానీ పట్టణాలను గొప్పగా చేయడం గాని, మౌలిక వసతులైన సాగునీరు, త్రాగునీరు, కరెంటు, రోడ్లు చక్కగా మేము వేయిస్తూ పోతున్నాం. వ్యవసాయ రంగంలో గానీ, ఇతరత్రా రంగాలలో కూడా మా commitmentను కొనసాగిస్తాం.

సభ్యులు భట్టి విక్రమార్కగారు ధాన్యం కొనుగోలు కేంద్రాల గురించి వారు ప్రస్తావించారు. Yes, మాకు ఆ సోయి ఉంది. భారత దేశంలో మేము నెం.1, మీరు ఏదో నామమాత్రం కొనిపెట్టారు కానీ, కరోనా సమయంలో రైతు పండించిన ప్రతి గింజను ప్రజలు సామూహికంగా గుమికూడవద్దని, పచ్చజొన్నలు, ఎర్రజొన్నలు, తెల్లజొన్నలతో సహా కందులు, మొక్కజొన్నలు, ప్రతి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసింది. No state does it in India. ఈ దేశంలో కరోనా ఉన్నా ఏ ఒక్క రాష్ట్రంలో కూడా కొనలేదు. మనం ఏ రాష్ట్రం నుంచి విడిపోయామో ఆ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా కొనలేదు. కానీ సుమారు 50 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వమే ఇచ్చి ప్రతి ధాన్యం గింజను మేము కొన్నాం. Yes, the credit goes to TRS Government. ఇప్పుడు రాబోయే రోజుల్లో అనిశ్చితి కొనసాగుతోంది. That matter is sub judice. నేను అందుకే పొద్దున ఎక్కువగా మాట్లాడలేదు. అది వద్దని కూడా నేను చెప్పాను, Yes, react కావాల్సిన సమయంలో నేను react అయ్యాను. ప్రధాన మంత్రిగారికి నేను స్వయంగా చెప్పాను, వారు ఒక బలమైన విశ్వాసంతో ఉన్నారు. నేను మాట్లాడినప్పుడు చెప్పారు, మేము పెట్టే చట్టాలు ultimateగా అవి రైతులకు లాభం చేస్తాయి, అర్థం చేసుకోక కొంత గొడవ జరుగుతుందని వారు ఒక బలమైన అభిప్రాయంతో ఉన్నారు. రైతులేమో దీక్షలు చేస్తున్నారు, సుప్రీంకోర్టు చట్టాలమీద 'స్టే' విధించింది. ఒక విచిత్రమైన అనిశ్చితి ఉంది. రేపు రాబోయే రోజుల్లో ఏం జరుగుతుందో మనకు తెలియదు. మరొక విషయం ఏమంటే country's ultimate Government is Government of India, పార్లమెంట్ చట్టాన్ని చేస్తే ఏ రాష్ట్రమైన మనం అమలు చేసి తీరాల్సిందే, ఇష్టం ఉన్నా లేకున్నా. కాంగ్రెస్, భాజపాలు రెండు ప్రభుత్వాలు రాష్ట్రాల హక్కులను కబళించాయి. అందులో డౌటే లేదు. పెట్టినప్పుడే చాలా తెలివిగా పెట్టారు. Union list, State list, Concurrent List అని పెట్టారు. వ్యవసాయం Concurrent List లో ఉంది. Concurrent List లో ఉన్నవాటిని కబళించడం కాంగ్రెస్ పార్టీ మొదలు పెట్టింది. వారి ప్రభుత్వ హయాంలో రాష్ట్రాల హక్కులను చాలా కబళించారు. ఎందుకంటే చట్టం చేస్తే రాష్ట్రాలకు prevalence ఉండదు. Concurrent List లో ఉంటే ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం కొంత వెసులుబాటు తీసుకుని రాజ్యాంగానికి లోబడి చట్టాలను చేసుకోవచ్చు, కానీ Concurrent List లో ఉన్నటువంటి అంశాలలో కేంద్రం గనుక చట్టం తెస్తే రాష్ట్రాలు అమలు చేయాలి తప్ప, మరో గత్యంతరం లేదు. అది మన రాజ్యాంగం చెబుతున్నది. ఎవరైనా సరే రాజ్యాంగానికి లోబడి ఉండాలి.

ఏదైనప్పటికి ఈ చట్టాల ఫలితం ఏం జరగబోతున్నది, సుప్రీం కోర్టు ఎలాంటి తీర్పు ఇస్తుంది, చివరిగా కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది తేలవలసిన ఉన్నది. Presently it is sub judice. ఇంతకు మించి మనం మాట్లాడలేము. మన అభిప్రాయం మనం చెప్పాము. కేంద్ర ప్రభుత్వం ఒక వైఖరితో ఉంది. అంతిమంగా ఏం జరుగుతుందో మనం వేచి చూడాలి. ఒకటి మాత్రం నిజం. అదేమిటంటే, ధాన్యం రాబోతుంది. మేము దాని మీద అలర్ట్‌గా ఉన్నాం. విస్మరించి లేము. ఈ మధ్య మార్కెటింగ్ శాఖాధికారులతో, వ్యవసాయ శాఖామంత్రితో మాట్లాడినప్పుడు మేము చెప్పాము. 140 లేదా 150 వ్యవసాయ మార్కెట్లు ఉంటే వాటిని దాదాపు 180 నుంచి 190 వరకు తీసుకెళ్లాము. నిన్న కూడా మా శాసన సభ్యులు కొంతమంది అడుగుతున్నారు, మార్కెట్లు ఉంచండి, మాకు కొన్ని సబ్‌యార్డులు కావాలని అడుగుతున్నారు. నేను ఒకటే మాట ఈ సభ ద్వారా మనవి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం చట్టాల ద్వారా ఒకవేళ మార్కెట్లు తీసేసినా తెలంగాణ రాష్ట్రంలో మార్కెట్లను కొనసాగిస్తాం. Yes, ఏదోఒక వేదిక ఉండాలి రైతులు ఎక్కడికెళ్లి చెప్పుకోవాలి? ఎందుకంటే ఒక వ్యవస్థ నిర్మాణమై ఉన్నది. అక్కడ మార్కెట్లకు తీసుకెళితే కొంటారు. అక్కడ మిల్లర్లు వస్తారు, వ్యాపారులు వస్తారు, ఎఫ్‌సిఐ, సిసిఐ వాళ్లందరు వస్తారు, ఆ మార్కెట్ కమిటీ వేదికగా అమ్మకాలు, కొనుగోలు జరుగుతాయి. గత సంవత్సరం ఏం చేశామో తమరికి తెలుసు, మన దగ్గర కూడా పరిస్థితులు చాలా భిన్నంగా ఉన్నాయి. గద్వాల జిల్లాలో పండే ప్యాడి మరే ఇతరమైనవి కూడా రాయచూర్‌కి వెళ్లిపోతాయి. మన దగ్గరికి రాదు. అలాగే తమరి నియోజకవర్గం నిజామాబాద్

జిల్లాలో పండే పంటలు 90 శాతం కర్ణాటక వాళ్లు తీసుకెళ్లిపోతున్నారు. అక్కడ మేలు రకమైన సన్న వడ్లు పండిస్తారు కాబట్టి, దాదాపు 700 నుంచి 800 లారీల వరకు వారు తీసుకుపోతున్నారు. ఇలా రకరకాలుగా ఉంటుంది. రైతుకి ఎక్కడ గిట్టుబాటు ధర ఉంటే అక్కడ అమ్ముతారు. మన మిర్యాలగూడ హుజూర్‌నగర్, కోదాడ ప్రాంతాల్లో నాగార్జున సాగర్ ఆయకట్టు కింద మార్కెట్లకు ధాన్యాన్ని తీసుకునిరారు. మిల్లర్లకు రైతులకు ఒప్పందం ఉంటుంది, వారు పంట తీసుకుని హార్వెస్ట్ చేసి, కోతబోసి ట్రాక్టర్లలో తీసుకెళుతారు.

3.40 మ. మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్ రావు గారిని అడిగాను. వారు 70 ఎకరాలలో నాట్లు వేస్తారు. భాస్కర్ రావు గారు మీరెలా ధాన్యం అమ్ముతారని అడిగితే ఎండబెట్టడం, తాలు తీయడం, పొల్లు తీయడానికి మాకు టైము పడుతుంది, ప్రాసెస్ అవుతుందని ధాన్యం రాగానే మళ్లీ సెకండ్ క్రాప్ తీసుకోవాలి కాబట్టి ధాన్యం రాగానే సన్న వడ్లను తీసుకెళ్లి రూ.1400కు అమ్ముతాం సార్ అన్నారు. అది తక్కువ ధర కదా అంటే మేము మొత్తం ఎండబెట్టి, పదకొండు శాతం తేమ వచ్చే వరకు పరిశ్రమిస్తే లాభం చివరికి అక్కడికే వస్తుంది, కాబట్టి ధాన్యం రాగానే అమ్మితే అదే లాభసాటి మాత్రమే కాకుండా మా పని తొందరగా అయిపోతుందన్నారు. రకరకాల రూపాలలో ధాన్యం అమ్మకాలు, కొనుగోళ్లు ఉంటాయి. వ్యవసాయశాఖ మంత్రి గారు, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ గారు ఎప్పటికప్పుడు నిరంతరం ఎఫ్‌సిఐతో చర్చలు జరుపుతున్నారు. ఈ సంవత్సరం కూడా 80 లక్షల టన్నుల ధాన్యం తీసుకుంటామని ఎఫ్‌సిఐ హామీ ఇచ్చింది. ఎఫ్‌సిఐ ధాన్యం సేకరణ చేస్తామన్నారు. ఏదైతే రూ.1888 మినిమమ్ సపోర్ట్ ప్రైస్ ఉందో దాన్ని ఇస్తామన్నారు. యస్ తప్పకుండా, సివిల్ సప్లైస్ కార్పోరేషన్‌కి అవసరమైనతే రూ.30 వేల కోట్లు/ రూ.40 వేల కోట్లకు ప్రభుత్వం తరపున గ్యారంటీ ఇస్తాం. చాలా మంది పైరవీకార్లకు బాధగా ఉంది. రైతులకు సంవత్సరానికి రైతుబంధు స్కీము క్రింద రూ.15 వేల కోట్లు ఇస్తున్నాం. ఫైనాన్స్ డిపార్టుమెంటు ఇక్కడ వేస్తే టంగుమని అక్కడ రైతు సెల్‌ఫోన్ మోగుతుంది, మెస్సేజ్ వస్తుంది. మధ్యలో పైరవీకారులు లేరు, బ్రోకర్లు లేరు. దరఖాస్తు లేదు, దస్తూర్ లేదు. ఒకసారి గవర్నమెంటులో ఎన్‌లిస్ట్ అయ్యారంటే నేరుగా వాళ్ల ఖాతాలో డబ్బులు పడిపోతాయి. టకా టకా వెళ్లిపోతాయి. ధాన్యం కొనుగోలు పద్ధతి కూడా అలా చేశాం. భట్టి విక్రమార్క గారు చెప్పలేదు, వారి జమానాలో చేయలేదు కానీ మేము చేశాం. ఈరోజు ధాన్యం కొంటే ఎల్లుండి వారికి చెక్ రూపంలో పేమెంట్ పోతుంది. మూడో రోజు రైతుకు చెక్ వెళ్లిపోతుంది. ఇప్పుడు కూడా ఎంఎస్‌పి ప్రకారంగా ధాన్యాన్ని కొనుగోలు చేసి డబ్బులు ఇస్తాం. యస్, రైతుకు గిట్టుబాటు ధర లభింపజేస్తాం. We have a commitment for our farmers, మాకు ఆ చిత్తశుద్ధి ఉంది. ఇబ్బడి ముబ్బడిగా పంట పండుతోంది, విస్తీర్ణం చాలా పెరిగింది. క్వాంటమ్ ఆఫ్ దిగుబడి పెరిగింది. ఈ అంశం చివరి దశలో ఎందుకు చెబుతున్నానంటే క్లారిటీ రావాలి, ప్రజలకు తెలియాలనే ఉద్దేశ్యంతో చెబుతున్నాను. రైతులకు తెలియాలి, మనం ఎడ్యుకేట్ కావాలి. ప్రభుత్వం బిజినెస్‌దారు కాదు, ప్రభుత్వం వ్యాపారి కాదు. ఇప్పటికే మేము రూ.7.5 వేల కోట్లు పెట్టాం. పద్దుల సందర్భంలో ఈ విషయం చెప్పమని మంత్రిగారిని రిక్వెస్టు చేస్తాను. ధాన్యం కొన్నాం, రైతులకు డబ్బు ఇచ్చాం. తర్వాత కొంత నష్టం వస్తుంది. ఎందుకంటే ఎఫ్‌సిఐ వారికి ఇస్తాం, ఎఫ్‌సిఐ వాళ్లు తిరిగి మన సివిల్ సప్లైస్ కార్పోరేషన్‌కి డబ్బులు ఇవ్వడానికి కనీసం నాలుగు మాసాల టైము పడుతుంది. ఎంత మొత్తానికైతే బ్యాంకు గ్యారంటీ, బ్యాంకు లోను తీసి ఇస్తామో దానికి ఈ నాలుగు నెలల కాలానికి ఇంట్రెస్ట్ మేము కట్టాలి. దాని వల్ల ప్రతి సంవత్సరం రూ.1500 కోట్ల నుంచి రూ.2000 వేల కోట్ల వరకు ప్రభుత్వం మీద భారం పడుతోంది. మక్కలు కొన్నాం. మనకు పోటీగా బీహార్, ఛత్తీస్‌ఘడ్ మక్కలు వస్తున్నాయి. వాళ్లు రూ.1100 నుంచి రూ.1200 లకు అమ్ముకొని పోతున్నారు. మన మక్కలు కొనుగోలు చేసే పరిస్థితి లేదు. మార్క్‌ఫెడ్ ద్వారా కొన్నాం. కొన్నది ఎక్కువ ధర, మార్కెట్లో అమ్మితే వచ్చేది తక్కువ ధర. దీంట్లో కూడా నష్టం వచ్చింది. ఈ రకంగా ఏడెనిమిది వేల కోట్లు గత మూడు, నాలుగేళ్లలో ప్రభుత్వానికి నష్టం వచ్చింది. అయినా భరించి మన రైతుల కోసం ధాన్యాన్ని కొనిపించాం.

ఈ పంటకు కూడా అదే పద్ధతిన కొనిపిస్తాం, డబ్బులు ఇస్తాం, కనీస మద్దతు ధర తప్పకుండా ఇప్పిస్తాం. ఎఫ్‌సిఐతో నిరంతరం చర్చలు జరుపుతున్నాం. అయితే ఇక్కడ రెండు మార్పులు చేసుకోవాలి.

నేను కూడా వరి నాట్లు వేశాను. నాది, నా కొడుకుది కలిపి 70, 80 ఎకరాలు నాట్లు వేశాం. రైతు ఎలా ఉండాలంటే, మంచి నిఖార్సైన పంట పండించి, తాలు, పొల్లు లేకుండా, ఎండబోసి ఇచ్చే ధాన్యానికి మద్దతు ధర అడగాలి. అతను నిజమైన రైతు. ఇక్కడ మనలో చాలా మంది రైతు బిడ్డలమే. మేము పచ్చి వడ్లు తీసుకొస్తాం, ఎంఎస్‌పికి కొనండంటే కొనరు. రైతు సోదరులకు నేను మనవి చేస్తున్నాను. అది మనకు కూడా ధర్మం కాదు. ధాన్యాన్ని ఎండబెట్టి, ఆరబెట్టి, ఆ తేమ శాతం ఎంత ఉండాలో అంత చేసి, ఆ పొల్లు, తాలు తీసేసి మంచి నిఖార్సైన ధాన్యాన్ని తీసుకొని పోవాలి, బాజాప్తు ఎంఎస్‌పి రూ.1888 పొందాలి. ఇది రైతులకు గౌరవప్రదంగా ఉంటుంది. గౌరవ శాసనసభ్యులందరికీ కూడా మనవి చేస్తున్నాను. తమ తమ ప్రాంతాలలో దయచేసి రైతులకు చెప్పండి. ధాన్యాన్ని ఎండబెట్టకుండా తెస్తాం, అయినా కొనాలంటే కొనరు. కొనకూడదు కూడా, రైతులకు అది ధర్మం కాదు. ఎందుకంటే తరుగు ఎవరు భరిస్తారు? పచ్చి వడ్లు తెస్తాం కొనండి, ఎండిన వాటి ధర ఇవ్వండంటే ఇస్తారా? అది జరిగేపనేనా? Is it practical? అది non-practical. కాబట్టి మంచి వడ్లు నాణ్యమైన పద్ధతిలో తేమ శాతం సరిచూసుకొని తెస్తే వంద శాతం ఎంఎస్‌పి రూ.1888 ఇస్తారు. నిన్న మొన్న కూడా మేము చర్చలు జరిపాము. ఏవిధంగా కొందాం, ఏవిధంగా ఇద్దామని చర్చించాం. పొద్దున కూడా మనవి చేశాను.

ప్రధానమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ముగిసిపోవచ్చు. ఏమేమి సూచనలు వచ్చాయో తెలుస్తుంది. దురదృష్టం ఏమంటే పక్కనున్న మహారాష్ట్రలో కరోనా భయంకరంగా పెరుగుతోంది. రాబోయే రోజులు ఎలా ఉంటాయో మనకు తెలుస్తుంది. అది ఆల్‌మోస్ట్ సమసిపోయింది, దాన్ని మరచిపోయే టైములో మళ్లీ పెరుగుతోంది. విదేశాలలో ఏమి జరుగుతోందో ఎంక్వైరీ చేశాం. అక్కడ సెకండ్ వేవ్ వచ్చి తగ్గిపోయింది. మన దేశంలో సెకండ్ వేవ్ రాలేదు, ఇప్పుడిప్పుడే మళ్లీ అందుకుంటోంది. కంట్రోల్ చేయడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం. వైద్య శాఖ తీవ్రంగా ప్రయత్నం చేస్తోంది. చీఫ్ సెక్రటరీ గారు అలర్ట్‌గా ఉన్నారు. అక్కడక్కడ స్కూల్స్‌లో వస్తోందంటే భయపడుతున్నాం. హాస్టల్స్‌లో వస్తోందంటే భయం కలుగుతోంది. విద్యార్థులందరూ చిన్నారులు, ఒకచోట ఉంటారు. వాటిని కొనసాగించాలా, లేక ఏమి చేయాలో రాబోయే రెండు, మూడు రోజుల్లో తెలుస్తుంది. వీలైతే నేను అసెంబ్లీలో స్టేటుమెంటు ఇస్తాను. పిల్లలను చెడగొట్టుకోలేము. ఏదో ఒక విధానం అవలంబించాల్సిన పరిస్థితి వస్తుంది. ఈ సమయంలో ధాన్యం/పంటలు వస్తాయి. బహుశా ఇంకొకపదిహేను, ఇరవై రోజుల్లో ఎర్లీగా వచ్చే క్రాప్ మొదలై రెండు నెలల పాటు ధాన్యం వస్తూనే ఉంటుంది. రెండు రకాలుగా కొందామని అనుకుంటున్నాం. నియంత్రిత విధానంలో వ్యవసాయ శాఖ ద్వారా కూపన్లు ఇప్పించి కొన్ని మార్కెట్లకు తెమ్మని చెబుదాం. అక్కడ ఎఫ్‌సిఐ కొనుగోలు కేంద్రాలుంటాయి. అక్కడ కొంటాం. అదే విధంగా కరోనా బాధలుండే ప్రాంతాలలో, కొన్ని మారుమూల ప్రాంతాలలో కానీ, గ్రామాలలో ఎంతమేరకు కొనుగోలు కేంద్రాలు పెట్టించగలమో పాక్షికంగా అది కూడా ఆలోచన చేస్తాం. మొత్తం మీద వెరసి రైతులు ఎవ్వరూ దిగులుపడవలసిన అవసరం లేదు. ధాన్యాన్ని మొత్తం మద్దతు ధరకి బాజాప్తుగా కొనిపిస్తాం. రాబోయే రోజుల్లో మార్కెట్ కమిటీలు నిలయాలు కావాలి, వేదికలు కావాలి.

చాలా చేశాము కానీ అందుకోలేకపోతున్నాం. టిఆర్ఎస్ గవర్నమెంటు వచ్చేనాటికి గోడౌన్స్ సామర్థ్యం రాష్ట్రంలో నాలుగు లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే ఉండేది. దాన్ని 24 లక్షల మెట్రిక్ టన్నులకు తీసుకెళ్లాం. మళ్లీ ఇప్పుడు రెవ్యూ చేస్తే అర్జంటుగా 40 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్స్ కట్టాలని చెబుతున్నారు. ఎందుకంటే పంట దిగుబడి బాగా పెరిగింది. అప్పుడు రెండు లక్షల మెట్రిక్ టన్నులు సంవత్సరం పొడవునా వస్తే ఇప్పుడు నాలుగు లక్షల పైచిలుకు మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తోంది. రాష్ట్రంలో వ్యవసాయోత్పత్తులు డబుల్ అయ్యాయి. అది రెగ్యులేటై, కొనబడి, గోడౌన్లలో పెట్టబడి, అక్కడి నుంచి పోవలసిన చోటికి పోతేనే డబ్బులు వస్తాయి, లేకపోతే రావు. మాటలు చెప్పడం

వేరు, వాస్తవం వేరు. నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్న దాన్ని 24 లక్షల మెట్రిక్ టన్నులు చేశాం. అది కూడా ఇప్పుడు సరిపోవడం లేదు. ఇంకా 40 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్లు కట్టమన్నారు. జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చాము. వాళ్లు స్థలాలు ఐడెంటిఫై చేస్తున్నారు. షార్ట్ పీరియడ్‌లో ఆ 40 లక్షల మెట్రిక్ టన్నుల గోదాములకు శ్రీకారం చుట్టుతాము. రాబోయే రోజుల్లో పంట దిగుబడి ఇంకా ఎక్కువ అవుతుంది, ఎందుకంటే ప్రాజెక్టులన్నీ పూర్తి కావస్తున్నాయి. ఇటీవల నేను ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తే, ప్రతి సంవత్సరం 15 లక్షల ఎకరాల నుంచి 20 లక్షల ఎకరాల మధ్య ఆయకట్టు యాడ్ అవుతూ పోతుందని చెప్పారు. ఏ విధంగా ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి అవుతుందో ఆ విధంగా ఆయకట్టు పెరుగుతూ పోతుంది. డిస్ట్రిబ్యూటర్స్, సబ్‌మైనర్స్, ఫీల్డ్ ఛానల్స్ కంప్లీట్ చేసుకుంటూ విస్తరించుకుంటూ పోతాం. పోతుంటే ఇంకా ఆయకట్టు పెరుగుతుందనే మాట చెబుతున్నారు. నిన్న కూడా మాట్లాడాను. పాలమూరు ఎత్తిపోతల పథకం త్వరలో కంప్లీట్ కాబోతోంది. వచ్చే వర్షాకాలం టైములో any time switch on చేసుకునే దిశగా పనులు వేగంగా జరుగుతున్నాయి. ప్రాజెక్టులు ఎట్లెట్ల పూర్తవుతుంటే అట్లా వ్యవసాయోత్పత్తులు పెరుగుతాయి, అదంతా అమ్ముడుపోవాలి కాబట్టి, మొత్తం మనమే తినలేం కాబట్టి ఆవిధంగా ప్లాన్ చేస్తున్నాం. ఈ సందర్భంగా రైతు సోదరులకు చెప్పేదేమంటే తాలు, పొల్లు తెచ్చి అమ్మడం మనకు ధర్మం కాదు. పంటను ఎండబెట్టి సరైన తేమ శాతంతో తేవాలి. అంతర్జాతీయంగా, జాతీయంగా, ఏ రాష్ట్రంలోనైనా జరిగే పనే. ఆ పద్ధతిలో తేవాలి. గౌరవ సభ్యులకు కూడా మనవి చేస్తున్నాను. మార్కెట్లలో ఎంత కొనుగోలు చేద్దాం, ఏ గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు పెడదామో ఆలోచించండి. వ్యవసాయ శాఖామంత్రి గారు, సివిల్ సప్లైస్ శాఖా మంత్రిగారు ఇద్దరూ కూర్చొని రాబోయే వారం లోపల ఒక నిర్ణయానికి వస్తారు. దానిని అనుసరించి ఆ కొనుగోళ్లు, అమ్మకాలు సక్రమంగా జరిగేటట్లు, రైతులకు నష్టం రాకుండా ఉండేలా గౌరవ శాసనసభ్యులందరూ ఎక్కడి వాళ్లు అక్కడ యాక్టివ్‌గా ఉండి అది నిర్వహిస్తే, భగవంతుని దయ వల్ల కరోనా కంప్లీట్‌గా పోతే వచ్చే వర్షా కాలంలో టోటల్‌గా మార్కెట్లో అమ్ముకునే పరిస్థితిని తీసుకొని రావచ్చు. ఏవిధంగా ముందుకు పోవాలో ఆలోచన చేద్దాం. మాకు దేవుడు ఇచ్చిన శక్తిని బట్టి, మాకుండే పరిజ్ఞానాన్ని బట్టి, మాకు తెలియని విషయాలు తెలుసుకుంటూ అన్ని రంగాలలో ముందుకు పోతున్నాం.

58 ఏళ్ల సమైక్య రాష్ట్రంలో హైదరాబాదు నగరంలో బస్తీలను వాటి ఖర్మకే వదలేశారు. బస్తీ దవాఖానా ఉండేది కాదు. అదేదో మనకు తెలియదు. మేము ఢిల్లీ రాష్ట్రప్రభుత్వం నుంచి నేర్చుకున్నాం. అక్కడ వాళ్లు మొహల్లా క్లినిక్స్ పెట్టారు. బ్రహ్మాండంగా ఫలితాలు వస్తున్నాయి. వైద్యం మురికివాడల ప్రజలకు చేరువైంది. ఢిల్లీకి హెల్త్ డిపార్టుమెంటు అధికారులను పంపించి, అధ్యయనం చేసి దాన్ని ఇంకా ఇంప్రూవ్ చేసి బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశాం. బస్తీ దవాఖానా అంటే ఈజీగా అర్థమవుతుంది కాబట్టి ఆ పేరుపెట్టి ఇప్పటి వరకు 250 బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేశాం. ఈ విషయం హైదరాబాదు నగర శాసనసభ్యులందరికీ తెలుసు. అవి చాలా విజయవంతంగా నడుస్తున్నాయి. బస్తీలలో ఉండే పేదలకు వైద్యం అందుతోంది. మొత్తం మాకే తెలుసు, మేము సర్వజ్ఞులం అనే భావన మాకు లేదు. మాకు తెలియని విషయాలుంటే నేర్చుకొని, వాటిని ఇంకా ఇంప్రూవ్ చేసి ఇక్కడి ప్రజలకు సంబంధించి అమలు చేస్తున్నాం.

"కేసీఆర్ కిట్" మా సృష్టి కాదు. డబ్బా కొట్టుకునే అలవాటు మాకు లేదని నేను ఇంతకు ముందే చెప్పాను. జయలలిత గారు తమిళనాడు సిఎంగా ఉన్నప్పుడు అమ్మ కిట్ పేరుతో అక్కడ ప్రారంభించారు. నేను అధికారులను అక్కడికి పంపించి, నేర్చుకొని, దాన్ని ఇంకా ఇంప్రూవ్ చేసి, వాళ్లు రూ.3వేలు ఇస్తే, దాన్ని ఇక్కడ రూ.12వేలు, రూ.13 వేలకు పెంచి మంచి నాణ్యమైన వస్తువులను కెసిఆర్ కిట్ పేరుతో ఇక్కడ ఇస్తున్నాం. మంచి ఫలితాలు వస్తున్నాయి. మాకు తెలియని విషయాలుంటే, వేరే చోట్ల అద్భుతమైన విషయాలుంటే అవి కూడా తీసుకొని వాటిని ఇంకా ఇంప్రూవ్ చేసి ఇస్తున్నామే తప్ప వేరే చేయడం లేదు.

ప్రతి దానికి మేము కేంద్రంతో ఘర్షణ పడం. ఎందుకంటే we are a constitutional government. Government of India is also a constitutional

government. ఆ constitutional relationship maintain కావాలి. రాష్ట్రపరిధిలో పనులు రాష్ట్రంలో జరగాలి, జాతీయ స్థాయిలో పనులు కేంద్రప్రభుత్వ ఆధీనంలో జరగాలి, వాళ్ల పరిధిలో ఉన్న పనులు వాళ్లు చేయాలి, మేము చేసే పనులు మేము చేయాలి. ప్రతి దానికి పే! పెట్టుకొని బస్తీ మే సవాల్ అంటే జరగదు.

3.50 ము. అవసరమైన చోట ఘర్షణ పడతాం, మా హక్కుల కోసం పోరాడతాం, రాష్ట్రానికి రావలసిన వాటి గురించి కొట్లాడతాం, అదే సందర్భంలో స్నేహపూర్వక వాతావరణాన్ని కొనసాగిస్తూ రాజ్యాంగబద్ధమైన రిలేషన్‌ను కొనసాగిస్తూ ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకొని పోతామే తప్ప భేషజాలు పెట్టుకొని మా వ్యక్తిగత అభిప్రాయాలు పెట్టి ఎట్టి పరిస్థితులలో ప్రజల యొక్క ప్రయోజనాల మీద రాజీ పడకుండా ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకొని పోవడానికి గౌరవ శాసనసభ్యులు సహకరించాలని కోరుతూ తమరు నాకు ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ విరమిస్తున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

JANAB SYED AHMED جناب سید احمد پاشاہ قادری (PASHA QUADRI) : دو ہی باتیں پوچھنا چاہتا ہوں کہ دو مہینہ کے بعد مانسون آنے والا ہے۔ حکومت' بالخصوص سی ایم صاحب سے میری درخواست ہے کہ پچھلے سال جو بارش کی وجہ سے تباہی مچی ہے اب کی بار ویسے حالات پیدا نہ ہوں اِسی لیئے حیدرآباد شہر میں خصوصاً ڈیولپمنٹ کے کام رُکے ہوئے ہیں' الیکشن کوڈ کے نام پر بلدیہ کے کام بھی موقوف ہیں جتنے نالوں، تالابوں وغیرہ کے کام ہیں اُن سب کو فوری شروع کروائیں' تو میں سمجھتا ہوں کہ اَب کی بارش میں کوئی زیادہ تباہی نہیں مچے گی۔ نمبر 2 سکریٹریٹ کی دونوں مساجد کی تعمیر کا آغاز کرسکتے ہیں' اس لئے کسی دن کا تعین فوری کریں تو بہتر ہوگا۔ نمبر 3 آخری بات یہ ہے کہ لائٹ کے بلز لاک ڈاؤن میں بہت بڑھ گئے تھے' اور آپ اِس سے پہلے ایوان میں وعدہ کیئے تھے اُس پر کچھ کنسیڈر کریں گے، لیکن اب تک کچھ نہیں ہوا، نتیجہ یہ ہوا کہ روزانہ 700 سے 800 گھروں کے لائٹس کٹ ہو رہے ہیں۔ مہربانی کرکے اِس سلسلہ میں کوئی فیصلہ لیجیئے، بعض علاقوں میں رَنِنگ بلز دیئے گئے ہیں۔ لاک ڈاؤن کے بلز کو روک کر حسبِ معمول بلز ادا کررہے ہیں' اُس کو بھی ادا کرنے کے لئے تیار ہے۔ محلوں میں کاؤنٹرس قائم کرکے اگر الیکٹرک سٹی والے وصولیات کرتے ہیں تو روزانہ خاطر خواہ بلز وصول ہوں گے۔ اِس سلسلہ میں اگر حکومت کی طرف سے کوئی فیصلہ لیا جائے تو بہتر ہوگا۔ شکریہ

JANAB K. جناب کے چندر شیکھر راؤ (CHANDRASHEKAR RAO): اسپیکر صاحب!......

قادری صاحب نے 3 باتوں کو ترجیحی اَساس پر اُٹھایا ہے، ایک بات کا تو فیصلہ ہوگیا قادری صاحب' سکریٹریٹ کے مساجد جہاں تھے وہیں بنا رہے ہیں، اِس کا جلد سے جلد کام شروع ہوجائے گا۔ اِس میں کوئی فکر کرنے کی ضرورت نہیں ہے۔ دوسرا الیکٹرک سٹی بلز کا آپ نے ذکر کیا' یہاں منسٹر صاحب بیٹھے ہوئے ہیں' میں نے اُن کو نوٹ کرنے کے لئے کہا، جلد سے جلد اُس کا جائزہ لیں گے کہ اُس میں کیا کچھ کیا جاسکتا ہے رعایا کے لئے' بالکل ہم ایسا ہی کرنے کی کوشش کریں گے۔ تیسری بات آپ نے حیدرآباد کے سیلاب کے تعلق سے کہی' یہ کس کی وجہ سے ہورہا ہے آپ جانتے ہیں' پورے قبضہ کیئے گئے' رین واٹر، اِسٹرام واٹر ڈرین سے' اُس کو سُدھارنے کی بلدیہ کوشش کررہی ہے، پورے قدم اُٹھائیں گے۔ بجٹ میں اس کے لئے کچھ پونجی بھی رکھی ہوئی ہے' مثبت قدم اٹھاتے ہوئے آئندہ اِس قسم کی تباہی کے اِرتکاب کا موقع نہیں دیا جائے گا، اس کے لئے ضروری اقدامات کیئے جائیں گے۔ ان تمام باتوں پر ہم غور کریں گے۔

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు నేనేం మాట్లాడలేదని అంటారు కానీ సుదీర్ఘంగా చాలా సమయం తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో కేవలం నాలుగు కేజీల బియ్యం ఇస్తే టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఆరు కేజీల బియ్యం ఇస్తున్నామని చెప్పారు. నేను మీద్వారా వారికి ఒక విషయాన్ని గుర్తుచేయదల్చుకున్నాను. మా హయాంలో "అమ్మ హస్తం" పేరు మీద నాలుగు కేజీల బియ్యంతోబాటు తొమ్మిది రకాల వస్తువులను కూడా ఇచ్చేవాళ్లం. అప్పుడు శ్రీధర్‌బాబు గారే పౌరసరఫరాల శాఖ మంత్రిగా ఉన్నారు. ఇప్పుడు ఈ ప్రభుత్వం ఆ తొమ్మిది రకాల సరుకులను ఇవ్వకుండా కేవలం ఆరు కేజీల బియ్యం మాత్రమే ఇస్తున్నది. కాబట్టి ఆరు కేజీల బియ్యంతోబాటు తొమ్మిది రకాల సరుకులను కూడా కలిపి ఇవ్వమని చెబుతున్నాను.

అట్లాగే వ్యవసాయ చట్టాల గురించి ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ మ్యాటర్ సబ్ జుడిస్, కాబట్టి ఎంత వరకు మాట్లాడాలో అంతవరకే మాట్లాడమని ప్రధానమంత్రి గారు చెప్పారని చెబుతున్నారు. నేను వారికి మీద్వారా విజ్ఞప్తి చేసేదేమంటే ఈ మ్యాటర్‌కు సంబంధించి పంజాబ్, ఛత్తీస్‌ఘడ్, కేరళ రాష్ట్రశాసనసభలలో ఈ చట్టం మేరకు కొన్ని తీర్మానాలు చేశాయి, అవి కావాలంటే చీఫ్ సెక్రటరీ గారు తెప్పిస్తారు లేదంటే నన్ను తెప్పించమంటే నేను కూడా తెప్పించి ఇస్తాను. కాబట్టి అవి తీసుకొచ్చి పరిశీలన చేసి అవి ఎలా ఉన్నాయనేది చూసి దాని వలన మన రాష్ట్ర రైతాంగానికి మేలు జరుగుతుందంటే ఆ రకంగా చేద్దామని నేను కోరుతున్నాను.

మేం చెప్పిన ప్రతి అంశం కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చి తద్వారా ప్రజలకు మేలు జరగాలని చెబుతున్నాం తప్ప వేరే ఉద్దేశం లేదు. ముఖ్యమంత్రి గారు డ్రిప్ ఇరిగేషన్ గురించి పాలీహౌస్‌ల గురించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇన్ని ఇచ్చారు, టీఆర్ఎస్ హయాంలో ఇన్ని ఇచ్చామని చెబుతున్నారు కానీ నేను చెప్పేది దాని గురించి కాదు. 2018 నుంచి సబ్సిడీలు ఇవ్వడం ఆగిపోయాయి, వాటి గురించి పరిశీలన చేయాలని కోరుతున్నాను. టెక్నాలజీ అనేది ఎప్పటికప్పుడు అప్‌గ్రేడ్ అవుతుంది. ఉదాహరణకు ఇప్పుడు బ్యాటరీ బస్సులొచ్చాయి. 1947 నుంచి కాంగ్రెస్ పార్టీ పరిపాలన చేసింది అప్పుడు ఒక్క బ్యాటరీ బస్సు లేదు ఇప్పుడు వంద బస్సులున్నాయంటే దానిని ఎలా కంపారిజన్ చేస్తాము? ఆనాడు ఉన్న టెక్నాలజీ అది ఈనాడు ఉన్న టెక్నాలజీ ఇది. ఇప్పుడు వస్తున్నటువంటి టెక్నాలజీకి అనుగుణంగా మనం ముందుకు పోతుంటాము.

అట్లాగే నిరుద్యోగ భృతికి సంబంధించి కూడా నెలకు రూ.3,116లు ఇస్తామని చెప్పారు. వృద్ధాప్య పెన్షన్‌ను 57 సంవత్సరాలు పూర్తైన వారందరికీ ఇస్తామని ఎన్నికల ముందు చెప్పారు కానీ ఇవ్వలేదు. కాబట్టి వాటి గురించి కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు చెబితే బాగుంటుందని నేను భావిస్తున్నాను.

అట్లాగే మరొక అంశానికి సంబంధించి ఇందాక నేను చెప్పడం మర్చిపోయాను. కృష్ణా నదిపైన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పేరు మీద సంగమేశ్వర దగ్గర కడుతున్నటువంటి ప్రాజెక్టు వలన కొంత మా మధిర నియోజకవర్గం ఎక్కువగా లెఫ్ట్ కెనాల్ మీదనే ఆధారపడి ఉంటుంది. ఖమ్మం, నల్గొండ ప్రధానంగా జోన్-I, జోన్-IIకు సంబంధించి ఆ లెఫ్ట్ కెనాల్ మీదనే ఆధారపడి ఉంటుంది. అలాగే ఇప్పుడు మనం చేపట్టిన పాలమూరు - రంగారెడ్డి లేదంటే డిండి గానీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ గానీ శ్రీశైలం ప్రాజెక్టు మీద ఆధారపడి ఉన్నందున సంగమేశ్వర దగ్గర వాళ్లు రాయలసీమ లిఫ్ట్ కడితే ఎలా అనే అపోహలు, ఆందోళన కూడా ప్రజలలో ఉన్నది. వాళ్లు ముందుకు పోతున్నారని చెబుతున్నారు. దానిమీద రాష్ట్ర ప్రభుత్వం దృష్టిసారించి ఆపే కార్యక్రమం చెయకపోతే NSPకి నీళ్లు ఇబ్బంది అవుతుంది. పొరుగు రాష్ట్రం వారు రోజుకి 11 టిఎంసిలు తీసుకొని పోవడానికి ప్లాన్ చేస్తున్నారని చెబుతున్నారు.

(బెల్)

అధ్యక్షా, నేను ఇరిగేషన్ గురించి....................

మిస్టర్ స్పీకర్:- భట్టి గారూ, పూర్తి చేయండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: అధ్యక్షా, దాని మీద కూడా ఆలోచన చేయాలని మీద్వారా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- రాజగోపాల్‌రెడ్డి గారూ, మీరు కూర్చోండి. I am allowing. Please sit down.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు గత ప్రభుత్వాలు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి కూడా మంచిని మంచి అనాలి, చెడును చెడు అనాలి. మన రాష్ట్రం ఏర్పడే నాటికి మన రాష్ట్ర విద్యుత్తు సామర్థ్యం 7వేలా 778 మెగావాట్లు. ఇప్పుడు 16వేలా 245 మెగావాట్లకు చేరుకున్నాం, రాష్ట్రం ఏర్పడిన తరువాత చాలా అద్భుతాలు సాధించామని వారు చెప్పారు, చాలా సంతోషం. కానీ దీంట్లో గత ప్రభుత్వాలు రాష్ట్ర విభజనకంటే ముందు మొదలు పెట్టిన ప్రాజెక్టుల ప్రొడక్షన్ కూడా యాడ్ అయిందనే సంగతి ఈ ప్రభుత్వం మర్చిపోకూడదు. ఉదాహరణకు ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మొదలు పెట్టిన విద్యుత్తు ప్రాజెక్టులు యాదాద్రి, భద్రాద్రి. యాదాద్రిలో ఇంతవరకు ప్రొడక్షనే రాలేదు. భద్రాద్రిలో కేవలం రెండు యూనిట్ల ప్రొడక్షనే వచ్చింది.

(బెల్)

దాని మీద కూడా ఒకసారి ఆలోచన చేయాలి.

(అధికారపక్ష మంత్రుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- భట్టి గారూ, క్లారిఫికేషన్ మాత్రమే అడగండి.

అధ్యక్షా, నేను క్లారిఫికేషనే అడుగుతున్నాను. నేను చెప్పేది వాస్తవమే కదా? ముఖ్యమంత్రి గారు చెప్పిన విషయాల గురించే చెబుతున్నాను తప్ప కొత్తదేం చెప్పడం లేదు.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా ....

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, ఆర్థిక శాఖ మంత్రి గారు మరీ ఇంత దూకుడుగా వ్యవహరిస్తే ఎలాగండీ?

4.00 సా. ఆర్థిక మంత్రి గారు ఇంత దూకుడుగా మీదకు వస్తే ఎట్లా సార్?

మిస్టర్ స్పీకర్:- మీరు దానిని డీటేల్డ్ స్పీచ్‌గా లాగితే ఎలా?

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- ముఖ్యమంత్రి గారు ఆర్ఓఎఫ్ఆర్ గురించి మాట్లాడుతూ, దానిని తొందరగానే పరిష్కరిస్తామని చెప్పారు. దానిని నేను స్వాగతిస్తున్నాను. ఎంత తొందరగా పరిష్కరిస్తే అంత మంచిది. ఎందుకంటే, ఈమధ్య గ్రామాల్లోకి వెళ్లినప్పుడు అక్కడున్నటువంటి గిరిజనులు చాలా ఆందోళన చెందుతున్నారు. అట్లాగే, అడ్వకేట్ దంపతుల మర్డర్ కేసుపై రకరకాల అపోహలు ఉన్నాయి. కాబట్టి, వీలైతే దీనిని సిబిఐ ఎంక్వైరీకి ఇస్తే మంచిదనేది మా డిమాండ్.

శ్రీ కె. చంద్రశేఖర రావు:- అధ్యక్షా, భట్టి విక్రమార్క గారు కొన్ని విషయాలు ప్రస్తావించారు. మేము వందకు వంద శాతం పేదల పక్షపాతంగా ఉంటాం. ఇది ప్రూవ్ అయిన ఫ్యాక్ట్. దీనిలో అనుమానం అవసరం లేదు. కొన్ని దరఖాస్తులు పింఛన్ల కోసం పెండింగ్‌లో ఉన్నాయి. రేషన్ కార్డులు కావాలని కొన్ని దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. అతి కొద్ది సమయంలోనే కచ్చితంగా దానిని అమలు చేస్తాం. ఎవరికైతే అర్హత ఉందో వారికి ఇస్తాం. అధ్యక్షా, మేము పొట్టలు నింపినోళ్లం గాని, పొట్టలు కొట్టినోళ్లం కాదు. ఆ కన్సర్న్ మాకు ఉంది. 57 సంవత్సరాలు నిండిన వారికి పింఛన్ ఇస్తామని చెప్పాం, వంద శాతం ఇస్తాం. ఎప్పటినుండి ఇస్తాం, ఏమి ఇస్తామనేది అనౌన్స్ చేస్తాం. We have never gone back on our commitments. నిరుద్యోగ భృతి గురించి ఇంతకుముందే నేను కుండ బద్దలు కొట్టినట్లు చెప్పాను. సుమారు లక్ష కోట్లకు పైచిలుకు నష్టం వచ్చింది. మేము చేయగలిగితే చేస్తామని చెప్తాం, చేయకపోతే ఎందుకు చేయలేదో కారణాలు ప్రజలకు చెబుతాం. మేము దానిమీద ఆలోచన చేస్తున్నాం. మొదలు నిరుద్యోగి అంటే ఎవరు అనేది తేలాలి. దీనిని అనేక రాష్ట్రాలు అనేక రకాలుగా ఇచ్చి వెనుకకు పోయారు. పోయినసారి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు గారు కూడా ఇంప్లిమెంట్ చేసే ప్రయత్నం చేశారు.

విదివిధానాలు రూపకల్పన చేసే పనిలో ఉన్నప్పుడే ఈ కరోనా వచ్చింది. అంతా కకావికలం అయిపోయింది. మన ఉద్యోగులకు కూడా జీతాలు ఇచ్చే పరిస్థితిలో లేకుండా పోయాం. ఉన్న జీతాలే ఇవ్వకపోతే, నిరుద్యోగ భృతి ఎక్కడి నుంచి ఇస్తాం అధ్యక్షా? ఇవ్వలేకపోయాం. There is a strong reason. దీనిగురించి కూడా ఏమి చేయాలనేది ప్రభుత్వం తప్పకుండా ఆలోచించి అమలు చేస్తాం.

అదేవిధంగా Installed Power Capacity గురించి చెప్పాలంటే, మళ్లీ నేను గంట చెప్పాల్సి ఉంటుంది. 4000MW from NTPC, that is totally new. ఇంతకుముందు ఈ రాష్ట్రంలో Ultra Mega Power Plant (UMPP) అనేది లేదు. The first UMPP is coming up in Nalgonda District, i.e., Yadadri Power Station. దానికి కొనసాగింపుగా, వాళ్లు చేసినవి కొన్ని ఉన్నాయి. మేము కాదని ఎట్లా అంటాం. మేము డబ్బా కొట్టుకునే కేసు కాదు. వాళ్ల హయాంలో ఉన్న ప్రాజెక్టులు కొన్ని ఉన్నాయి. అందులో మేము పూర్తి చేసినవి కూడా కొన్ని ఉన్నాయి. ఇప్పుడు భూపాలపల్లిది మాది అని వారు అంటారు. మేము ఉద్యమం చేయడం ద్వారా వచ్చిందని మేము అంటాం. అంటే, ఈవిధంగా రకరకాలుగా ఉంది. కాంగ్రెస్ పార్టీ వేసిన పునాదులు లేకుండానే ఈ దేశం ఇంత దూరం వచ్చిందా అధ్యక్షా? అట్లా అంటామా మేము? మేము అంత మూర్ఖులమా? స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారు కృషి చేసినారు. ప్రణాళికలు తెచ్చి, దేశానికి పునాదులు వేసినారు. దానిని ఎవరు కాదంటారండి. కాదంటే, చరిత్ర కాకుండా పోతదా? ఇప్పుడు నెహ్రూ గారి పేరు తుడిచేస్తామంటే పోతుందా? అది మూర్ఖత్వం అవుతుంది. కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ చేసే కృషి కాంగ్రెస్ పార్టీ చేసింది, మేము కాదని అనడం లేదు. మొత్తం మీద మేము కొట్టిపడేయడంలేదు. అంతకన్న మెరుగ్గా చేస్తున్నామని మేము చెబుతున్నాం. అది కూడా వారు ఒప్పుకోనందుకే ఈ పంచాయతీ. మాకంటే మీరు బెటర్‌గా పని చేస్తున్నారని వారు ఒక్క మాట అంటే ఏమవుతుంది? అధ్యక్షా, భట్టి విక్రమార్క గారి ప్రేమకు మేము నోచుకోవడం లేదని నేను పదే, పదే అనడానికి కారణం ఉంది. ఫలాన పని మెరుగ్గా చేశారని ఒక్కమాటన్నా రావద్దా అండి. అది కాదండి, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రెండు వందల రూపాయల పింఛన్ ఇస్తే, మేము రెండువేల రూపాయలు ఇచ్చాం. దానికి శభాష్ అని చెప్పే సంస్కారం వారికి లేదు.

అధ్యక్షా, అడ్వకేట్స్ దంపతుల మర్డర్ విషయం వారు ప్రస్తావించారు. అడ్వకేట్స్ దంపతుల మర్డర్ విషయాన్ని హైకోర్టు స్వయంగా మానిటర్ చేస్తుంది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి – seized of the matter. ఈరోజు నేను గర్వంగా చెబుతున్నాను. In India Telangana Police are the best Police. మెయింటనెన్స్ ఆఫ్ లా అండ్ ఆర్డర్ విషయాలు గానీ, ఇతరత్రా ఏ విషయాలైనా కావచ్చు. అనేక లక్షల, కోట్లమంది పాల్గొన్న ఉత్సవాల నిర్వహణ కావచ్చు, క్రైమ్ డిటెక్షన్ కావచ్చు. అద్భుతంగా జరుగుతోంది. మళ్లీ నేను అంటే విమర్శ క్రిందకు వస్తుంది. ఈ కాలంలో పోలీస్ దగ్గర మంచి వాహనాలు ఉన్నాయి. పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు దాదాపు 20వేల వాహనాలు కొనిచ్చాం. I took the initiative. చాలా బాగా పని చేస్తున్నారు. అనవసరంగా మంచిగా పనిచేసే మన పోలీసులను మనం కించపరచుకొనే పద్ధతి మంచిది కాదు. ఎట్టి పరిస్థితుల్లో We are not going to handover this case to CBI. మనకు సామర్థ్యం లేకపోతే, మనకు అనుమానాలు ఉంటే, చూడాలి. I am making it once again clear. The High Court is seized of the matter. నెంబర్ 2. మనకు సమర్థవంతమైన పోలీస్ శాఖ ఉంది. I assure the august House, ఈ విషయంలో మేము నిష్పాక్షికంగా వ్యవహరిస్తాం. దోషులు ఎవరైనా సరే కఠినంగా శిక్షించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తాం. మాకు కంటితుడుపు కార్యక్రమాలు చేయడం, ఎడాపెడా చేయడం రాదు. వారేదో పంజాబ్‌లో చేశారు, రాజస్థాన్‌లో చేశారు అని చెప్పారు. అవన్నీ వట్టివే

అధ్యక్షా. భట్టి విక్రమార్క గారికి తెలియక కాదు. వారు సీనియర్ లెజిస్లేటర్. Once the Government of India makes the laws, no Assembly has any right to override the Parliament. మన పరిధిలో లేదు. ఆ చట్టాలు అంత చెడ్డవి అయితే, ప్రజలు వాళ్లకు శిక్ష విధిస్తారు. అది వేరే సంగతి. That is beyond our capacity. పార్లమెంట్‌ను ఓవర్ రైడ్ చేసే చట్టాలను చేసే అధికారం ఈ దేశంలో ఏ శాసనసభకు కూడా లేదు. వారు సోకాల్డ్ పంజాబ్, రాజస్థాన్‌లో చేశారనేది, అంతా వట్టిదే, అంతా ఐవాష్. ఏదో రాజకీయంగా చేసిందే తప్ప, అది నిలబడేది కాదు. అప్పటికప్పుడే దానిమీద చర్చ కూడా జరిగింది. వార్తా పత్రికల్లో ఆర్టికల్స్ కూడా వచ్చాయి. నేను కూడా మాట్లాడాను. ఏమి చేశారయ్యా, దీంట్లో ఏముందని అంటే, ఇందులో ఏమీ లేదు అన్నారు. అంత వట్టిదే. కాబట్టి, అదేదో మాకు తెలువదు. మేము ఇగ్నోరెంట్ అని వారు అనుకోవద్దు. మాకు తెలుసు, we know each and everything, we are studying. కాబట్టి, sub judice ఉన్న మాట వాస్తవం. The Supreme Court has given a stay. ఇప్పుడు ఆ చట్టాలు ప్రస్తుతం అమలులో లేవు. What is going to happen, కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ఏమి ఉండబోతుంది, కోర్టు ఏమి నిర్ణయం తీసుకుంటుంది. We have to see. కావాలనుకుంటే అప్పుడు మనం మాట్లాడుదాం, మన పాత్ర ఏమిటో మనం నిర్వహిద్దాం. ఏమి చేయాలో చేద్దాం. మన శక్తి మేరకు మన రైతుల్ని కాపాడుకునే ప్రయత్నం చేద్దాం. ఇందాక నేను కుండ బద్దలు కొట్టినట్లు చెప్పాను. కేంద్ర ప్రభుత్వం మార్కెట్ కమిటీలు తీసివేసినా ఈ రాష్ట్రంలో మనం కొనసాగిద్దాం. ఎందుకంటే ఆ అధికారం మనకు ఉంది. రైతులకు ఒక వేదిక కావాలి కాబట్టి, ఒక డయాస్ కావాలి కాబట్టి, అదొక సెటిల్డ్ ఇన్‌స్టిట్యూషన్ కాబట్టి, దానిని చెప్పిన విధంగా కొనసాగిస్తామని తెలియజేస్తూ విరమిస్తున్నాను.

MR.SPEAKER:- The question is:

"That an Address be presented to the Governor as follows:-

"That the Members of Telangana Legislative Assembly assembled at this Seventh Session are deeply grateful to the Governor for the Address which she has been pleased to deliver to the Members of Second Telangana Legislative Assembly on 15.3.2021".

(PAUSE)

The Motion was carried and the Address was presented to the Hon'ble Governor.

MR.SPEAKER:- The House is adjourned to meet again at 11.30 A.M. on 18th March, 2021.

(The House then adjourned at 4.10 P.M. to meet again at 11.30 A.M. on Thursday, the 18th March, 2021)

"PUBLISHED UNDER RULE 347 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE TELANGANA LEGISLATIVE ASSEMBLY AND PRINTED AT ASSEMBLY PRESS, PUBLIC GARDENS, HYDERABAD."